ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్

fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-2-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 15 పేజీలు: 10+4 వెల: 8.00


మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు రూ.15 వేల కోట్లు

'డార్క్‌ప్రిన్స్' రెహ్మాన్‌కే బంగ్లా పగ్గాలు

5

## హైవేపై రన్‌వే



శనివారం అసోంలో దిబ్రూగఢ్- మోరాన్ జాతీయ రహదారిపై యుద్ధవిమానాల విన్యాసాలు

5



## ఈశాన్యాన్ని విభజించడానికి కాంగ్రెస్ కుట్ర

అధికారం లేక మరింత విషం చిమ్ముతోందన్న ప్రధాని మోడీ

అసోంలో కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రారంభించిన ప్రధాని మోడీ

**గువాహాటి,ఫిబ్రవరి 14:** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు.

>>2



## కాంగ్రెస్‌కు ప్రజల ఆమోదముద్ర పడింది

-రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్టీ జాతీయ నాయకత్వం నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. పార్టీ జాతీయ నాయకులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన నేతలు రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి అభినందనలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుస్థిర పరిపాలన, సామాజిక సాధికారత కోసం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్న తెలంగాణ

>>2

సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్

# విచారణకు ఓకే



ఫార్ములా కార్ రేసు కేసులో కీలక పరిణామం

కెటిఆర్ ప్రాసిక్యూషన్‌కు ఇప్పటికే గవర్నర్ అనుమతి

ఛార్జిషీటు దాఖలుకు ఎసిబి రెడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. 15 నెలలుగా సాగుతున్న ఈ కేసు విచారణలో ఎ2 ముద్దాయిగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ నుంచి రాష్ట్రానికి సమాచారం అందింది. ఇదే కేసులో గత ఏడాది నవంబర్ నెలలో మొదటి ముద్దాయిగా వున్న మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదేశించడం తెలిసిందే. నాలుగు నెలల తరువాత అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతించడంతో ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు ఎసిబి సన్నద్ధమవుతోంది.

రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో ఎసిబి విచారణ తుదిదశకు చేరింది. 2024 డిసెంబర్ 19వ తేదీన ఎసిబి అధికారులు ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్‌ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డితో పాటు ఈ కార్ రేస్ నిర్వాహక సంస్థ ఎఫ్‌ఈఓ. ఆ సంస్థ సీఈఓలపై అవినీతి నిరోధ క చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి నగరంలోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్ లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 54.88 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ

>>2

నాయకుల సమష్టి కృషికి

# పట్నం జేగంట



మునిసిపల్ ఫలితాలపై మంత్రులను అభినందించిన సిఎం రేవంత్

హాంగ్ స్థానాలపై నజర్.. ఏకపక్షం కోసం మంత్రులకు బాధ్యతలు

సిఎంను కలిసిన వడ్డేపల్లి మునిసిపాలిటీ ఫార్వర్డ్‌బ్లాక్ కౌన్సిలర్లు

ప్రతి ఎన్నికలో ఇదే స్ఫూర్తితో ముందుకు..

మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శం చేద్దాం: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** తెలంగాణ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన సంద ర్భంగా మంత్రులందరినీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందించారు. అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలు సాధించామని సీఎం పేర్కొన్నారు. మున్సి పల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవం త్‌రెడ్డి శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివా సంలో మంత్రులు, పలువురు సీనియర్ నేతలు, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో సమావేశమయ్యారు. సమావేశానికి రాలేకపోయిన ఇద్దరు మంత్రులు వర్చువల్ ద్వారా పాల్గొన్నారు. ఆశించిన ఫలితాలు రావడంతో సంతృప్తిని వ్యక్తం చేసిన హాంగ్ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయంలో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని సూచిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై పూర్తి విశ్లేషణ చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను ప్రజా ప్రభుత్వం రెండేళ్లల్లో చేసి చూపించిందని పేర్కొన్నారు. రెం డేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజా పాలనపై నమ్మకాన్ని కలిగించాయనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని

>>2

కొత్తగూడెం మేయర్ పదవి

## చెరో రెండున్నరేళ్లు


మొదట సిపిఐకి, తర్వాత కాంగ్రెస్‌కు అప్పగింత

డిప్యూటీ మేయర్ కూడా చెరో రెండున్నరేళ్లు

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై కాంగ్రెస్,సిపిఐ మధ్య చర్చలు సఫలీకృతం అయ్యాయి. చెరి రెండున్నర సంవత్సరాలు

>>2

# సత్తా చాటిన రెబెల్స్



ప్రధాన పార్టీల విజయావకాశాలు తారుమారు

పలుచోట్ల నష్టపోయిన కాంగ్రెస్ పార్టీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో పలు చోట్ల రెబెల్స్ సత్తా చాటారు. తమకు వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సీటు కావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ప్రధాన పార్టీలు ససేమిరా అనడంతో వారు తమ బాధ్యతలను వదులుకుని స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలా పోటీ చేసిన అభ్యర్థులుగా బరిలోకి దిగారు. కొన్నిచోట్ల బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. జగిత్యాలలో మొత్తం 9 మంది కాంగ్రెస్ రెబెల్స్ విజయం పతాకం ఎగురవేశారు. వారందరు ఎవరా అని ఆరా తీయగా మంత్రి జీవన్‌రెడ్డి అనుచరులే కావడం గమనార్హం. అక్కడ బీజేపీ రెబెల్స్ మరో ముగ్గురు విజయఢంకా మోగించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 6 మంది, కోదాడలో ముగ్గురు, హుజూరాబాద్‌లో ఇద్దరు, కామారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ రెబెల్స్ సత్తా చాటారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 10వ వార్డులో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి పోటీ చేశారు. కానీ ఓట్లు చీలి కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఎజాస్,బీఆర్ఎస్ అభ్యర్థిపై కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. దాంతో బీఆర్ఎస్ నేతలు తలపట్టుకుంటున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ రెబెల్ కారణంగా అక్కడ ఆ పార్టీ ఓటమికి గురయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రయ్యకు 938 ఓట్లు రెబెల్ అభ్యర్థి దాసరి సాగర్‌కు 1,535 వచ్చాయి. దాంతో అక్కడ 1,703 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ విజేతగా నిలిచారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో 114 వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల కారణంగా రెండు చోట్ల ఓడిపోయింది. ఒకటో వార్డులో కేవలం 9 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కాంతయ్యపై బీజేపీ అభ్యర్థి సిద్ధార్థ గెలిచాడు. 14వ వార్డులో ఇద్దరు కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు 290 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి అడ్డగూరి రమేశ్‌కు 111 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థికి 411 ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థులు వేర్వేరుగా పోటీ చేయడంతో ఓటర్లు సైతం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. జనగామ మున్సిపాలిటీలో 2 స్థానాలు, మహబూబాబాద్ మున్సిపాలిటీలో 5 చోట్ల రెబెల్స్ కారణంగా కాంగ్రెస్ నష్టపోయింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీలోని 16వ వార్డులో రెబెల్ అభ్యర్థి కారణంగా కాంగ్రెస్ ఒక వార్డును కోల్పోయింది. అక్కడ మున్సిపాలిటీలోని

>>2

## ఎప్ సెట్-2026 నోటిఫికేషన్ జారీ

19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, 9 నుంచి 11వరకు ఇంజనీరింగ్ పరీక్షలు: ఎప్ సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం జారీ చేసినట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 10వేలతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అనగా.. మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.500కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు

>>2



మేయర్ కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్

# దిగజారుడు

ఎంఐఎంతో ఆరెండు పార్టీలకు అక్రమ సంబంధం: కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బిఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న పార్టీ ఎంఐఎం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అక్రమ సంబంధానికి అనుసంధాన కర్త ఎంఐఎం అన్నారు. మోడీ ఆశీస్సులు, పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్‌లో బిజెపి మెజారిటీ స్థానాలు గెలుచుకుందని అన్నారు. అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కరీంనగర్ లో బిజెపి గెలిచిందని, ఇండిపెండెంట్లు సైతం బిజెపిలో చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటిందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బిఆర్ఎస్ కలిస్తే 26 సీట్లకే పరిమితమయ్యాయి అన్నారు. బిజెపికి మేయర్ పదవి రానీయ్యకూడదని ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయి అన్నారు. కరీంనగర్ వేదికగా ఈ మూడు పార్టీల బండారం బయటపడబోతుందని, ఈ మూడు పార్టీల దిగజారుడు రాజకీయాలను జనం అసహ్యించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతలు బహిరంగంగా ఒక్కటై మాట్లాడుకుంటున్నారని అన్నారు. సిఎం ఫోన్ చేసి కోరారని బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతిద్దామని స్థానిక ఎమ్మెల్యే తన పార్టీ కార్పొరేటర్లకు చెబుతున్నారు అన్నారు. తమకే మేయర్ పదవి కావాలని ఎంఐఎం కోరుతోంది. అయితే తాను అడుతున్నానని, మీకున్న సంఖ్య ఎంత? మీరు ఎట్లా మేయర్ అవుతారు?బిజెపి కార్పొరేటర్లన సైతం ప్రలోభపెట్టాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రలోభాలను బిజెపి కార్పొరేటర్లు ఛీత్కరిస్తున్నారని అన్నారు. కరీంనగర్‌లో కలిసి ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతలు తీసుకున్న నిర్ణయం, ఆ పార్టీల రాష్ట్ర నాయకత్వాల నిర్ణయమా? స్థానిక నేతల అభిప్రాయమా? స్పష్టం చేయాలని డిమాండ్‌చేశారు.మేయర్ పదవి బిజెపికి దక్కకుండా చేయాలనుకుంటున్నారన్నారు.

>>2






శనివారం అసోంలో దిబ్రూగఢ్‌- మోరాన్‌ జాతీయ రహదారిపై విమానం నుంచి దిగుతున్న ప్రధాని మోడీ

# కాంగ్రెస్‌ కుట్ర

>> దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్‌ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్‌ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్‌ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్‌ ముస్లిం లీగ్‌ మావోయిస్టు కాంగ్రెస్‌గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్‌ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో శనివారం జరిగిన ర్యాలీలో ఈ మేర కు మోడీవ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని, భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అన్నారు. కాంగ్రెస్‌ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్‌ హయాంలో కాంగ్రెస్‌ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్‌ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్‌ వందే భారత్‌ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్‌ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదనిప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్‌ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2జి స్కామ్‌ కూడా వచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్‌ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అధికారంలో లేకపోవడం వల్ల కాంగ్రెస్‌ మరింత విషపూరితంగా మారింది. కింది స్థాయి నుంచి అగ్ర నాయకుల వరకు అందరూ విషం చిమ్ముతున్నారు. అసోంను మళ్లీ అశాంతి, గందరగోళంలోకి నెట్టాలని హస్తం పార్టీ ప్రయత్నిస్తోంది. రాష్ట్రాన్ని చొరబాటుదారులకు అప్పగించాలని కోరుకుంటోంది. కాంగ్రెస్‌ నాయకులందరూ చొరబాటుదారులను కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. అసోం నిజమైన గుర్తింపును తుడిచిపెట్టాలని కోరుకుంటున్నారని మోడీ ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. 2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్‌ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే పీఎంరాహత్‌ పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుందని అన్నారు గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ.5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగేకొద్దీ ఉపాధిఅవకాశాలు పెరుగుతాయని మోడీ గుర్తుచేసారు.

## రూ.3030 కోట్లతో నిర్మించిన కుమార భాస్కర వర్మ సేతు బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని మోడీ

**గౌహతి, ఫిబ్రవరి 14:** అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన కుమార భాస్కర వర్మ సేతు బ్రిడ్జ్‌ను ప్రధాని మోదీ ఇవాళ ప్రారంభించారు. సుమారు 3030 కోట్ల ఖర్చుతో ఆ వారధిని నిర్మించారు. గౌహతి, నార్త్‌ గౌహతి మధ్య ఈ బ్రిడ్జ్‌ నిర్మాణంతో ప్రయాణ సమయం తగ్గనున్నది. ఈశాన రాష్ట్రాల్లో నిర్మించిన తొలి పీఎస్సీ (ప్రెస్ట్రెస్డ్‌ కాంక్రీట్‌) బ్రిడ్జ్‌గా దీన్ని పిలుస్తున్నారు. బ్రిడ్జ్‌ను ఆవిష్కరించిన తర్వాత ప్రధాని మోదీ దానిపై కాసేపు వాకింగ్‌ చేశారు. అస్సాం గవర్నర్‌ లక్ష్మణ్‌ ప్రసాద్‌ ఆచార్య, సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూకంపాలను తట్టుకునే రీతిలో ఐసోలేషన్‌ టెక్నాలజీ, ఫ్రిక్షన్‌ పెండ్యూలమ్‌ బియరింగ్స్‌తో బ్రిడ్జ్‌ను నిర్మించారు. గౌహతి, నార్త్‌ గౌహతి మధ్య ప్రయాణ సమయం ఏడు నిమిషాలకు చేరనున్నది. హై పర్ఫార్మెన్స్‌ స్టే కేబుల్స్‌ను నిర్మాణం కోసం వాడారు. బ్రిడ్జ్‌ హెల్త్‌ మానిటరింగ్‌ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. డ్యామేజ్‌ డిటెక్షన్‌ కోసం అనేక మానిటరింగ్‌ విధానాలను కూడా పొందుపరిచారు.

## సత్తా చాటిన రెబెల్స్‌

>> కాంగ్రెస్‌ అభ్యర్థికి 250 ఓట్లు దక్కగా రెబెల్‌కు 222 ఓట్లు లభించాయి. ఫలితంగా బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గజ్జల మహేశ్‌ కేవలం 13 ఓట్ల తేడాతో గెలిచారు. 17వ వార్డులో కాంగ్రెస్‌ తరఫున ఇద్దరు తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో నిలిచారు. దాసరి స్వరూపకు 174 ఓట్లు, దాసరి గంగా జమునకు 80 ఓట్లు లభించాయి. కాంగ్రెస్‌ అభ్యర్థిని షబానా షర్వీన్‌కు 232 ఓట్లు వచ్చాయి. ఫలితంగా ఆమెపై ఇండిపెండెంట్‌ అభ్యర్థిని ఫర్హానాజ్‌ 23 ఓట్లతో సత్తా చాటింది. ఇల్లెందు మున్సిపాలిటీలో 24 వార్డులో దాదాపు 19 స్థానాలు కాంగ్రెస్‌ బరిలో నిలిచింది. 3 వార్డుల్లో బీఆర్‌ఎస్‌, రెండు చోట్ల ఇద్దరు స్వతంత్రులు సత్తా చాటారు. అయితే ఇక్కడ స్వతంత్రుల్లో ఒకరు కాంగ్రెస్‌ రెబెల్‌. మొత్తం మీద ఇక్కడ అధికార పార్టీకి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌ లో చేరటం, అభ్యర్థుల ఎంపికలలోటుపాట్ల కారణంగా బీఆర్‌ఎస్‌భారీమూల్యం చెల్లించుకుంది. మొత్తంమీద రెబల్స్‌ ఎఫెక్ట్‌ అన్ని ప్రధాన పార్టీల మీద కనిపించింది. అధికార పార్టీనే కాకుండా అటు విపక్షమైన బీఆర్‌ఎస్‌, బీజేపీలకు అసంతృప్తుల సెగ గట్టిగానే తగిలింది. పార్టీ జెండాలు మోసిన తమకు టికెట్‌ ఇవ్వకుంటే గెలుపోటములను ఎలా ప్రభావితం చేస్తామో రెబల్స్‌ పార్టీల అధిష్ఠానాలకు రుచి చూపించారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌, డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్‌, ఫిబ్రవరి 14:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ మహా దేవుడిని ప్రార్థించారు. మహా శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులతో నిర్వహిస్తున్న భక్తులందరికీ శివయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని సీఎం ఆకాంక్షి ంచారు.
అలాగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్రమైన రోజున రాష్ట్రంలోని ప్రతి ఇల్లు భక్తి భావంతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా ఉండాలని ఉపముఖ్య మంత్రి మహాదేవుని ప్రార్థించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ మహాదేవుడిని ప్రత్యేకంగా కోరారు.

## మున్సిపల్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.80% ఓట్లు

### బిఆర్‌ఎస్‌కు 28.75శాతం, బిజెపికి 15.67శాతం ఓట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్‌, ఫిబ్రవరి14:** ఈనెల 11న జరిగిన మున్సిపల్‌ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో స్టేట్‌ ఎలక్షన్‌ కమిషన్‌ ప్రకటించింది. ఈమేరకు కాంగ్రెస్‌కు (15,05,006 ఓట్లు) 39.80 శాతం ఓట్లు రాగా, బీఆర్‌ఎస్‌కు (10,87,347 ఓట్లు)28.75 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీకి(5,92,823 ఓట్లు) 15.67 శాతం ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులకు (3,14,096 ఓట్లు) 8.30 శాతం ఓట్లు వచ్చాయి. ఎంఐఎంకు(1,24,236 ఓట్లు) పార్టీకి 3.28 శాతం ఓట్లు వచ్చాయి. ఆలిండియా ఫార్వర్డ్‌ బ్లాక్‌ పార్టీకి(57,129 ఓట్లు) 1.51 శాతం ఓట్లు వచ్చాయి. సీపీఐకి(49,450 ఓట్లు) 1.30 శాతం ఓట్లు వచ్చాయి. సీపీఎంకు(22,048 ఓట్లు) 0.58శాతం ఓట్లు వచ్చాయి. జనసేన పార్టీకి(13,504 ఓట్లు) 0.35 శాతం ఓట్లు వచ్చాయి. బిఎస్‌పికి (7,715 ఓట్లు) 0.20శాతం ఓట్లు వచ్చాయి.

## వారం - వర్జ్యం

15-02-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
త్రయోదశి సా.5.01
ఉత్తరాషాఢ రా.7.44
వర్జ్యం : రా.11.54-1.34
దు.సా.4.36-6.11
శుభసమయం : ఉ.5.30-6.30,సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** మీ పలుకుబడి అన్ని విధాలుగా ఉపయోగించి ఉద్యోగపరమైన ఒత్తిళ్ళను తట్టుకుంటారు. చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** అధిక శ్రమవలన ఆరోగ్యపరంగా కొద్దిపాటి ఒడిదుడుకులు ఉంటాయి. అన్ని విషయాలలో పురోగతి వుంటుంది.

**మిథునం:** లాభాలు మాత్రం చేతికందవు. సమయం పడుతుంది. సర్దుబాటు చేసే కొద్ది మరికొన్ని పుట్టుకొస్తాయి.

**కర్కాటకం:** ఉద్యోగపరంగా మీస్థాయి తగ్గనున్నదని శత్రువర్గం ప్రచారం అధికం అవుతుంది. ఆర్థికపరమైన ఒత్తిళ్ళు.

**సింహం:** సంతాన పురోగతిపై పునః పరిశీలన చేసి కొన్ని కొత్త నిర్ణయాలు అమలు చేస్తారు. వాహనయోగం.

**కన్య :** కుటుంబ గౌరవానికి హాని ఉండదు. ఎంతో కృషిచేసినా నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**తుల :** ఉద్యోగములో కొందరు స్వార్థపరులు మీపై చేసే దుష్ప్రచారము వలన మానసిక ప్రశాంతతను కోల్పోతారు.

**వృశ్చికం:** వాహనముల మరమ్మతులకు గాను అధిక ధనవ్యయము సంభవము. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** కోర్టు సంబంధమైన వ్యవహారములలో మధ్యవర్తుల సహాయ సహకారములను పొందుతారు.

**మకరం:** వ్యక్తిగత విషయములలో సంయమనము పాటించండి. ఇంటి యందు శుభకార్యాలు జరుగుతాయి.

**కుంభం:** ఒక అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వ్యాపారాలకు సంబంధించిన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** మీ ఆస్తుల సంపూర్ణ వివరాలు మీ సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్తపడతారు. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్‌

# నాయకుల సమష్టి కృషికి పట్నం జేగంట

>> వెల్లడించారు.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ఏవైనా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా దిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాగా, ఫలితాల్లో 37 మున్సిపాలిటీల్లో హంగ్‌ వచ్చింది. వీటిలో సాధ్యమైనన్ని మున్సిపాలిటీలలో అధికారం నిలబెట్టుకోవాలని కాంగ్రెస్‌ భావిస్తోంది. స్వతంత్రుల మద్దతుతో సుమారు 20 వరకు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌ జెండా ఎగురవేసే అవకాశాలున్నాయని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఆ దిశగా తీసుకోవాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అలాగే మేయర్‌, ఛైర్మన్‌ ఎంపిక కార్యచరణపై కూడా ఆయన నేతలకు ఆదేశాలు జారీచేశారు. ఎక్స్‌అఫీషియో ఓటర్ల నమోదుపై ప్రజాప్రతినిధులకు సీఎం సూచనలు చేశారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొత్తగూడెం మున్సిపల్‌ కార్పొరేషన్‌ పీఠంపై కాంగ్రెస్‌,సిపిఐ మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో సిపిఐ సీనియర్‌ నేత పల్లా వెంకటర్‌రెడ్డి సమావేశం అయ్యారు. కొత్తగూడెంలో సిపిఐ,కాంగ్రెస్‌ పార్టీల మధ్య పొత్తు కుదరకపోవడంతో ఫ్రెండ్లీ పోటీ జరిగింది. దీంతో కాంగ్రెస్‌కు 22, సిపిఐకి 22 డివిజన్లు వచ్చాయి. బిఆర్‌ఎస్‌కు 8 డివిజన్లు వచ్చాయి. కాంగ్రెస్‌ మద్దతుతో సిపిఎం ఒక డివిజన్‌ను గెలుచుకుంది. ఒక డివిజన్‌ను బిజెపి గెలుచుకుంది. 6 డివిజన్లలో ఇండిపెండెంట్లు గెటిచారు. కాగా, మేయర్‌ పదవి దక్కాలంటే 31 మంది కార్పొరేటర్ల మద్దతు కావాల్సి ఉంటుంది. సిపిఐకి 22 మంది కార్పొరేటర్లు ఉండగా, సిపిఐకి బిఆర్‌ఎస్‌(8)మద్దతు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు కెటిఆర్‌ తెలిపారు. ఇండిపెండెంట్లు, సిపిఎం మద్దతుతో సిపిఐ మేయర్‌ పీఠం దక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ, కాంగ్రెస్‌తో స్నేహం తెగిపోకుండా ఉండేందుకు సిపిఐ పెద్దలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సిఎం రేవంత్‌రెడ్డితో సిసిఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ క్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్‌ మేయర్‌ పీఠం సిపిఐకి ఇచ్చేందుకు సిఎం రేవంత్‌ అంగీకరించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌ మేయర్‌ ఎన్నికలపై బాధ్యతలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సిఎం అప్పగించారు. ఇదే క్రమంలో నిజామాబాద్‌ కార్పొరేషన్‌ మేయర్‌ పీఠం ఎంఐఎం సహకారంతో కాంగ్రెస్‌ దక్కించుకోనుంది. కరీంనగర్‌ కార్పొరేషన్‌ బాధ్యత మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్‌కు, నిజామాబాద్‌ కార్పొరేషన్‌ బాధ్యత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,టిపిసిసి చీఫ్‌ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అప్పగించారు. జగిత్యాల పంచాయతీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌కు అప్పగించారు. కాగా, హంగ్‌లో ఉన్న పలు మున్సిపాలిటీలను కాంగ్రెస్‌ దక్కించుకునేందుకు మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన ఆల్‌ ఇండియా ఫార్వర్డ్‌ బ్లాక్‌ కౌన్సిలర్లు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు సిఎంతో చర్చించారు.తాము పార్టీ మారడం లేదని కేవలం తమ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి సహకారం కోరడానికే సిఎంను కలిసినట్లు మీడియాతో చెప్పారు. కాగా, వడ్డేపల్లి మున్సిపాలిటీలోని 10 వార్డులలో 8 వార్డులను ఫార్వర్డ్‌ బ్లాక్‌ గెలుచుకుంది. అయితే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్వర్డ్‌ బ్లాక్‌ మద్దతుతో అభ్యర్థులను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్‌ బ్లాక్‌ కైవసం చేసుకుంది.

## మేయర్‌ పదవి చెరో రెండున్నరేళ్లు

>> మేయర్‌ పదవిని తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు,. ఈ విషయంపై శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో సిపిఐ సీనియర్‌ నేత పల్లా వెంకటర్‌రెడ్డి సమావేశం అయ్యారు. మున్సిపల్‌ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెంలో సిపిఐ,కాంగ్రెస్‌ పార్టీల మధ్య పొత్తు కుదరకపోవడంతో ఫ్రెండ్లీ పోటీ జరిగింది. దీంతో కాంగ్రెస్‌కు 22, సిపిఐకి 22 డివిజన్లు వచ్చాయి. బిఆర్‌ఎస్‌కు 8 డివిజన్లు వచ్చాయి. కాంగ్రెస్‌ మద్దతుతో సిపిఎం ఒక డివిజన్‌ను గెలుచుకుంది. ఒక డివిజన్‌ను బిజెపి గెలుచుకుంది. 6 డివిజన్లలో ఇండిపెండెంట్లు గెటిచారు. కాగా, మేయర్‌ పదవి దక్కాలంటే 60 స్థానాలలో 31 మంది కార్పొరేటర్ల మద్దతు కావాల్సి ఉంటుంది. సిపిఐకి 22 మంది కార్పొరేటర్లు ఉండగా, సిపిఐకి బిఆర్‌ఎస్‌(8)మద్దతు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు కెటిఆర్‌ తెలిపారు. ఇండిపెండెంట్లు, సిపిఎం మద్దతుతో సిపిఐ మేయర్‌ పీఠం దక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ, కాంగ్రెస్‌తో స్నేహం తెగిపోకుండా ఉండేందుకు సిపిఐ పెద్దలు ఆలోచన మార్చుకున్నారు. ఈ క్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో సిసిఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్‌ మేయర్‌ పీఠం సమస్యను పరిష్కరించే బాధ్యతను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సిఎం అప్పగించారు. తర్వాత టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌, మంత్రి పొంగులేటి, పల్లా వెంకట్‌రెడ్డి చర్చలు జరిపారు. సిపిఐతో కాంగ్రెస్‌ కొనసాగేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కొత్తగూడెం మేయర్‌ డిప్యూటీ మేయర్‌ చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున తీసుకోవాలని కాంగ్రెస్‌,సిసిఐ నిర్ణయం తీసుకున్నాయి. మేయర్‌ పదవిని సిపిఐ మొదటి రెండున్నర సంవత్సరాలు, డిప్యూటీ మేయర్‌ పదవిని కాంగ్రెస్‌కు రెండున్నర సంవత్సరాలు. తర్వాత రెండున్నర సంవత్సరాలు కాంగ్రెస్‌కు మేయర్‌ పదవిని, సిపిఐకి డిప్యూటీ మేయర్‌ పదవిని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రాత్రి పొద్దుపోయాక మహేశ్‌కుమార్‌గౌడ్‌, పల్లా వెంకటరెడ్డి మీడియాకు తెలిపారు. ఈనెల 16న కొత్తగూడెం మేయర్‌ ఎన్నికలను మంత్రి పొంగులేటి పర్యవేక్షించనున్నారు.



శనివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ రెడ్డి, పిసిసిసి చీఫ్‌ మహేష్‌ కుమార్‌తో భేటీ అయిన సిపిఐ నేతలు

## అరవింద్‌ కుమార్‌ విచారణకు ఓకే

>> బదిలీ అంతా అడ్డగోలుగా జరిగిందని ఎసిబి తేల్చింది. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడం నేరమని ఎసిబి అభియోగాలు మోపడం విదితమే. కేవలం మౌఖిక ఆదేశాల ప్రకారం ఆర్‌బిఐ నిబంధనలను పాటించకుండా నగదును బదిలీ చేశారని, దీనివల్ల ఎనిమిది కోట్ల రూపాయలను నష్ట పరిహారంగా సర్కారు చెల్లించాల్సి వచ్చిందని ఎసిబి పేర్కొంది. సర్కారీ విభాగాల్లో పది కోట్ల రూపాయలకన్నా ఎక్కువగా నగదు ఏదైనా సంస్థకు చెల్లించాల్సి వచ్చినపుడు మంత్రులతో కూడిన కమిటీ అనుమతి వుండాల్సి వుండగా ఈ విషయాన్ని కెటిఆర్‌ పట్టించుకోకుండా సొంతంగా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఎసిబి విచారణలో తేలింది. ఇదే కేసులో హెచ్‌ఎండిఏ నాటి బాస్‌గా వున్న సీనియర్‌ ఐఎఎస్‌ అధికారి అర్వింద్‌ కుమార్‌, విశ్రాంత ఈఫ్‌ ఇంజనీర్‌ బిఎల్‌ఎన్‌ రెడ్డి రూల్‌ బు క్‌ను అమలు చేయకుండా కెటిఆర్‌ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ అభియోగాలపైనే విచారణ చేబట్టిన ఎసిబి ఇందుకు సంబంధించిన ఆధారాలను హెచ్‌ఎండిఎ సహా ఇతర సర్కారీ విభాగాల నుంచి సేకరించి పక్కాగా నివేదికను రూపొందించింది. కాగా ఈ కేసులో కెటిఆర్‌ను రెండుసార్లు, అర్వింద్‌ కుమార్‌ను మూడు సార్లు, బిఎల్‌ఎన్‌ రెడ్డి మూడుసార్లు ఎసిబి విచారించింది. ఈ కేసులో ఫిర్యాదిదా రుగా వున్న సీనియర్‌ ఐఎఎస్‌ అధికారి మున్సిపల్‌ శాఖ ప్రిన్సిపల్‌ దానకిషోర్‌ వాంగ్మూలాన్ని కూడా ఎసిబి అధికారులు నమోదు చేశారు. ఇదంతా మనీలాండరింగ్‌, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఎసిబి విచారణలో తేలింది. ఫార్ములా ఈ కార్‌ రేసులో అక్రమాలు జరిగాయని. ఈ గోల్‌మాల్‌లో 54.88 కోట్ల రూపాయల చెల్లింపులు జరగగా మరో 45 కోట్ల రూపాయల చెల్లింపులు జరగాల్సి వుందని ఎసిబి గుర్తించి దీనిపై సమ గ్ర నివేదికను సర్కారుకు అందజేసింది. ఈ కేసులో ఎఫ్‌ఐఆర్‌లో వున్న ఐదుగురిని ప్రాసిక్యూషన్‌ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎసిబి గత సెప్టెం బర్‌ నెలలో సర్కారును కోరింది. దీనిపై సర్కారు వెంటనే స్పందించి మొదటగా కెటిఆర్‌ను ప్రాసిక్యూట్‌ చేసేందుకు గవర్నర్‌ నుంచి అనుమతి కోర గా గత ఏడాది నవంబర్‌ నెలలో దీనికి గవర్నర్‌ జిష్ణుదేవ్‌ వర్మ అనుమతించారు. కెటిఆర్‌తో పాటు సీనియర్‌ ఐఎఎస్‌ అధికారి అరవింద్‌ కుమార్‌ ప్రాసిక్యూట్‌ చేసేందుకు కేంద్రానికి (డిఓపిటినఇ) సర్కారు లేఖ రాయగా దీనికి అక్కడి నుంచి అనుమతులు లభించాయి. దీంతో ఈ కేసులో కీలకం గా వున్న ఇద్దరిని కోర్టులో విచారించేందుకు ఎసిబికి అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో ఫార్ములా ఈ కార్‌ రేసుకు సంబంధించి ఎసిబి ఛార్జిషీట్‌ దాఖలు చేసేందుకు రెడీ అవుతోంది. మరోవైపు ఇదే కేసులో ఈడీ కూడా విచారిస్తుండడం తెలిసిందే. ఈడీ కూడా ఫార్ములా ఈ కార్‌ రేసులో అక్రమాలు జరిగాయని నిర్ధారించడం విదితమే. మిగతా ముగ్గరి ప్రాసిక్యూషన్‌కు సర్కారు అనుమతి కోసం లేఖ రాయనున్న ఎసిబి ఇదిలావుండగా ఈ కేసులో ఎ1గా వున్న కెటిఆర్‌, ఎ2గా వున్న సీనియర్‌ ఐఎఎస్‌ అధికారి అరవింద్‌ కుమార్‌ల ప్రాసిక్యూషన్‌కు ఎసిబికి అనుమతి లభించడంతో మిగతా ముగ్గురు నిందితులను కూడా ప్రాసిక్యూట్‌ చేసేందుకు అనుమతించాలని ఎసిబి మరోమారు సర్కారుకు లేఖ రాసేందుకు సిద్ధ మవుతోంది. మిగతా ముగ్గురు నిందితుల్లో హెచ్‌ఎండి ఎ విశ్రాంత చీఫ్‌ ఇంజనీర్‌ బిఎల్‌ఎన్‌ రెడ్డిలతో పాటు ఫార్ములా ఈ కార్‌ రేస్‌ నిర్వాహక సంస్థ ఎఫ్‌ఈఓ. ఆ సంస్థ సీఈ వున్నారు. వీరి విచారణకు గత ఏడాది సెప్టెంబరులోనే ఎసిబి సర్కారుకు లేఖ రాసింది. దీనిపై మరోసారి లేఖ రా యాలని ఎసిబి నిర్ణయించింది.

## ప్రజల ఆమోదముద్ర పడింది

>> ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతుకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తాయని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలు కాంగ్రెస్‌ ప్రభుత్వం పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని కాంగ్రెస్‌ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత, రాష్ట్ర ప్రజల పురోభివృద్ధికి కాంగ్రెస్‌ ప్రభుత్వం పనిచేస్తుందని ఖర్గే ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు. సామాజికన్యాయం, ఆత్మగౌరవం, సమ్మిళిత వృద్ధి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు స్థానిక ఎన్నికల్లో స్పష్టమైన ఆమోదముద్ర వేశారని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్‌ అగ్రనేత రాహుల్‌ తెలిపారు. స్థానిక ఎన్నికల్లో విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు రాహుల్‌ హృదయపూర్వక అభినందనలుతెలియజేశారు. లోక్‌సభ సభ్యురాలు, ఏఐసీసీ జాతీయప్రధాన కార్యదర్శి ప్రియాంక సిఎం రేవంత్‌ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని ఎక్స్‌ వేదికగా పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధ్యం చేయడంలో కృషి చేసిన ప్రతి కాంగ్రెస్‌ కార్యకర్త, నాయకుల నిబద్ధతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం అభివృద్ధి దిశగా సుసంపన్నమైన తెలంగాణను నిర్మించాలన్న కాంగ్రెస్‌ సంకల్పానికి ఈ విజయం మరింత బలాన్ని చేకూరుస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఈ ఘన విజయం కాంగ్రెస్‌ నమూనా పరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని కాంగ్రెస్‌ జనరల్‌ సెక్రటరీ (ఆర్గనైజేషన్స్‌) కేసీ వేణుగోపాల్‌ అభివర్ణించారు. రేవంత్‌ రెడ్డి నేతృత్వంలోని బలమైన నాయకత్వం, పార్టీతో సమన్వయంతో ఈ ఘన విజయం సాధ్యమైందని ఎంపీ, లోక్‌సభలో కాంగ్రెస్‌ విప్‌ మానిక్కం టాగోర్‌ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ పార్టీపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచారని ఈ ఎన్నికలు రుజువు చేస్తున్నాయని కాంగ్రెస్‌ పార్లమెంటరీ పార్టీ కోశాధికారి విజయ్‌ వసంత్‌ తెలిపారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా రాజ్యసభ సభ్యుడు అభిషేక్‌ సింఘ్వి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డితో పాటు మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. ఇటీవలి ఉపఎన్నికలతో పాటు మున్సిపల్‌ ఎన్నికల్లోనూ ప్రజలు తిరుగులేని విజయాన్ని చేకూర్చారని పేర్కొన్నారు.

## నోటిఫికేషన్‌ జారీ

>> పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్‌ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్‌ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్‌ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్‌ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్‌ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్‌ పరీక్షలను మే 4, 5 తేదీల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్‌ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్‌ పూర్తి సిలబస్‌ నుంచి ఎప్‌ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ మేరకు విద్యార్థులు పొందే మార్కులు సిస్టమ్‌లో అప్‌డేట్‌ అవుతాయి. గతంలో రూ. 10వేల అపరాధ రుసుంతో పరీక్ష ఫీజును స్వీకరించే విధానం ఉండగా.. దానిని గత రెండు, మూడేళ్లుగా అమలు చేయడం లేదు. ఈ ఏడాది ఈ విధానం కూడా అమలు చేసి.. రూ. 10వేల అపరాధ రుసుంతో పరీక్షకు వారం రోజుల ముందు వరకు ఫీజు స్వీకరించాలని నిర్ణయించారు. ఎప్‌ సెట్‌ పరీక్షకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన విద్యార్థులు కూడా భారీగానే దరఖాస్తు చేసుకుంటారు. ఎప్‌ సెట్‌కి సుమారు 2.50 లక్షల వరకు దరఖాస్తులు వస్తున్న సందర్భాలున్నాయి.

## కాంగ్రెస్‌, బిఆర్‌ఎస్‌ దిగజారుడు

>> ప్రజాతీర్పును కాలరాస్తే... కరీంనగర్‌లో ఒక్క కాంగ్రెస్‌, బిఆర్‌ఎస్‌ నేతను తిరగనీయను అన్నారు. కరీంనగర్‌ వేదికగానే కాంగ్రెస్‌ హామీల సంగతి చూస్తానన్నారు. మేయర్‌ పదవి కోసం కాంగ్రెస్‌, బిఆర్‌ఎస్‌ దిగజారి రాజకీయాలు చేస్తారా? గత ఎన్నికలకు ముందు చాలా జిల్లాల్లో కాంగ్రెస్‌ కార్యకర్తలకు క్యాడరే లేరని, ఎట్లా అధికారంలోకి వచ్చారు? అంటూ ప్రశ్నించారు. బిజెపి రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకోబోతుందని, బిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకు పట్టలేదన్నారు. మజ్లిస్‌ పార్టీని ముస్లిం మహిళలే అసహ్యించుకుంటున్నారుట్రిపుల్‌ తలాఖ్‌ రద్దుతో ముస్లిం మహిళలంతా మోదీకి మద్దతిస్తున్నారని అన్నారు. మున్సిపల్‌ ఎన్నికల్లో ముస్లిం మహిళలు బహిరంగంగానే కమలం పువ్వు పట్టుకుని బిజెపికి మద్దతు ఇచ్చారన్నారు.
కరీంనగర్‌లో బిజెపి విజయం రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కే అంకితం అని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌ అన్నారు. మున్సిపల్‌ ఎన్నికల్లో కరీంనగర్‌ కార్పొరేషన్‌లో బిజెపికి 13 సీట్లే వస్తాయని స్టేట్‌ ఇంటెలిజెన్స్‌ దీలీ కు నివేదిక ఇచ్చిందని ఏద్దేవా చేశారు. కనైనా దీలీ కళ్ళు తెరవాలన్నారు.

## రూ.3.32 లక్షల కోట్లతో ఎపి బడ్జెట్‌

### అభివృద్ధి, సంక్షేమాల జోడెద్దులతో పరుగు

**వివిధ సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు**

**జరిపిన ఆర్థిక మంత్రి పయ్యావుల**

**విజయవాడ.ఫిబ్రవరి 14.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాస దిశగా 2024 జూన్‌నుంచి ఏపీ చంద్రబాబు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం పాలనసాగుతుందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ స్పష్టం చేసారు.2019-24 మధ్య 10.3శాతం ఆర్థికవృద్ధిని 2024-25లో 11,75శాతానికి పెంచామన్నారు.శాసనసభలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ రాష్ట్ర బడ్జెట్‌ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్‌ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్‌ అకౌంట్‌ బడ్జెట్‌, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు. బడ్జెట్‌లో రూ.3,32,205 కోట్లు అంచనా వ్యయం, రూ.2,56,143 కోట్లు, రెవెన్యూ వ్యయంగా, రూ.53,915 కోట్లు మూలధన వ్యయంగా ప్రతిపాదించారు. రెవెన్యూ లోటుగా రూ.22,002 కోట్లు. ద్రవ్య లోటుగా రూ.75,868 కోట్లు చూపించారు.బడ్జెట్‌లో ఏ రంగాలకుఎంత కేటాయించింది మంత్రి వివరించారు.ఆర్థిక ప్రణాళికను సభకు సమర్పించే క్రమంలో పయ్యావుల ప్రసంగిస్తూ తమ దృష్టిలో బడ్జెట్‌ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగుల పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్‌లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. 12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిపామన్నారు.

# మహిళా రైతుల ఆదాయం పెంపు

## వెదురు సాగుకు ప్రోత్సాహం

## ఆరు జిల్లాల్లో లాభసాటి వ్యవసాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానంగా మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలో వెదురు సాగు చేపడుతోంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్య నియంత్రణకు వెదురు కలపను తప్పనిసరిగా వాడాలని ఇంధన నూతన విధానంలో రాష్ట్రాలకు కేంద్రం స్పష్టం చేసింది. ఇందుకు బొగ్గుకు బదులుగా వెదురును వాడాలని సూచించింది. అంతేకాకుండా వెదురు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు చెట్టుకు రూ.120 రాయితీ అందిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెదురు సాగును ప్రోత్సహించేలా చర్యలు చేపట్టింది. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సాగు భూమి ఉంది. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరి, మిర్చి, మొక్కజొన్న, వంటి ఆహార పంటలు సాగు చేస్తుంటారు. ఇక నీరు తక్కువగా ఉండే మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటలు వేస్తుంటారు. అయితే ఎక్కువగా రైతులు సంప్రదాయ పంటల వైపే మొగ్గుతుంటారు. అటువంటి సందర్భాల్లో లాభాలు పెద్దగా ఉండవు. ఈ నేపథ్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలను రూపొందించింది. జాతీయ వెదురు మిషన్ పథకం కింద రైతులకు రాయితీ ఇవ్వడంతో పాటుగా, గిరిజన ప్రాంతాల్లో మహిళా రైతులు వెదురు సాగును చేపడుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల్లో వెదురు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో దాదాపు 2,200 ఎకరాల్లో వెదరు పంటను సాగు చేస్తున్నారు. దీన్ని మరింత విస్తరింప చేసి, తద్వారా మహిళా రైతులకు ఆదాయాన్ని సమకూర్చేందుకు వెదురు సాగుపై అవగాహన కల్పించటంతో పాటుగా, సాగువైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మరోపక్క 32 జిల్లాల్లో వెదురు సాగు చేపట్టేలా మహిళా సంఘాలను ప్రోత్సహించనున్నారు. వెదరు సాగుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిసింది. నర్సరీల్లో మొక్కల్ని పెంచి వాటిని రైతులకు పంపిణీ చేయనున్నారు. తొలి విడతలో కొత్తగ వాడెం, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో మహిళా రైతులను ఎంపిక చేసి ఇటీవల పంట సాగుపై హైదరాబాద్‌లో శిక్షణ కూడా ఇప్పించారు. వీరికి త్వరలో మొక్కలు పంపిణీ చేయనున్నారు.

## తెలంగాణలో మైనస్ 1.16 శాతం ద్రవ్యోల్బణం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో ద్రవ్యోల్బణం రేటు మైనస్ 1.16 శాతంగా నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా వినియోగదారుల ధరల సూచిక మేరకు భారతదేశ జాతీయ రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 వద్ద ఉంది. దేశంలోని మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే తెలంగాణ ఒక ప్రత్యేకమైన ధోరణిని ప్రదర్శించింది. తాజా డేటాలో రాష్ట్రం ద్రవ్యోల్బణ రేటు 1.16 (ప్రతి ద్రవ్యోల్బణం)ను నివేదించింది. ఇటీవలి నెలల్లో అనేకసార్లు ప్రతి ద్రవ్యోల్బణ జోన్‌లోకి ప్రవేశించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రికార్డయింది.

# మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం బిజెపిదే

### బిజెఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృత్రిమ విజయాన్ని సాధించిందని, నైతిక విజయం బిజెపిదేనని బిజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన నిర్మల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 1 సీటు తో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 13 సీట్లు కైవసం చేసుకుందన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మూడు పార్టీలు ఒక్కటై మేక పోతూ గాంభీర్యం ప్రదర్శించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేసి 27 వేల ఓట్లు సాధిస్తే, కేవలం బిజెపి 20 వేల 335 ఓట్లు సాధించిందన్నారు. మైనార్టీ ఓటు బ్యాంకుతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ముత్యం రెడ్డి, శనిగరపు చిన్నయ్య, నారాయణరెడ్డి, కూన శివకుమార్, సాధాం అరవింద్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

# కరీంనగర్‌లో విన్యాసాలు చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్!

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో విన్యాసాలు చేస్తున్నాడని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ కరీంనగర్‌లో విన్యాసాలు చేస్తున్నాడని, ఆయన కేంద్ర మంత్రో లేక కరీంనగర్ కార్పొరేషన్ మంత్రో అర్థం కావడం లేదన్నారు. కరీంనగర్‌కు తాను చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్క మాట చెప్పకుండా మతాన్ని రెచ్చి గొట్టి ఓట్లు సంపాదించాడన్నారు. బండి సంజయ్ అన్ని ప్రగల్భాలు పలికినా, ఇంత రెచ్చగొట్టినా ఒక్కటి ప్రజలు బిజెపికి మ్యాజిక్ ఫిగర్ ఇవ్వలేదన్నారు.

బిజెపికి స్పష్టమైన తీర్పు రాలేదన్నారు. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మాత్రమే ఉందని, రాజకీయాల్లో ఎన్నికల సమయంలో పొత్తులు, ఫలితాల తర్వాత పొత్తులు సహజం అన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు ఉంటాయని, కరీంనగర్‌లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ తెగ గింజుకుంటున్నాడని అన్నారు. ఎంఐఎంతో మేం ఎలాంటి పొత్తు పెట్టుకోలేదని, పెట్టుకోబోం కూడా మాకు కేవలం మజ్లిస్‌తో అవగాహన మాత్రమే ఉంటుందన్నారు. ఎంఐఎం పోటీ చేసిన స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఉన్నారని, పోరాడి ఓడిపోయారన్నారు.

కాంగ్రెస్, ఎంఐఎంకి, ఇండిపెండెంట్లకి ఓట్లు వేసిన వాళ్ల కూడా కరీంనగర్ ప్రజలే అన్నారు. ఇన్ని కబుర్లు చెపుతున్న నువ్వు ఇండిపెండెంట్లను ఎందుకు నీ పార్టీలో చేర్చుకున్నావు? రాత్రి ఇంటికి పిలిచి ఎందుకు కండువాలు కప్పావు? ప్రజలు ఇచ్చిన తీర్పు అనుగుణంగానే పార్టీల కార్యాచరణ ఉంటుందన్నారు. బిజెపికి మేయర్ పదవి రాకపోతే ఒక్కొక్కరిని రోడ్లపైని ఉరికిస్తామని బండి సంజయ్ అంటున్నాడు బండి సంజయ్ నువ్వు కేంద్ర మంత్రివేనా? అందులోనూ హోం శాఖ సహాయ మంత్రివి నువ్వు.. స్వయంగా మంత్రి గా ఉంటు శాంతిభద్రతలకు భంగం కల్గించేలా మాట్లాడుతున్నావు అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో రెండుచోట్ల గెలిచాం

### జిహెచ్ఎంసి ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం

### జనసేన తెలంగాణ శాఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 336 మంది తెలంగాణ జనసేన పార్టీ తరపున పోటీ చేయగా వారిలో ఇద్దరు గెలిచారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నిక ల్లోనూ పోటీ చేస్తామని తెలంగాణ జనసేన ప్రకటించింది. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, రాష్ట్రనాయకులు రాజలింగం, ఆర్‌కే సాగర్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో 330 పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు. మంచిర్యాల్ కార్పొరేషన్‌లో 34వ డివిజన్ నుండి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజార్టీతో, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 14వ వార్డు నుండి 29 ఓట్ల మెజారిటీతో ఆరూరి విజయలక్ష్మి ్ర నాగేశ్వరరావు విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీకి ఓటేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వీర మహిళలు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. తక్కువ సమయంలోనే పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వారందరికీ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా పనిచేస్తామన్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**
**O. A. No. 625 of 2025**
Between:
Axis Bank Ltd., Applicant
And
Mr. Jilla Rakesh Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**Mr. Jilla Rakesh S/o. Siddaiah** Aged About 37 Years, Occ: Private Employ, R/o. Flat No. B-214, 2nd Floor, Tower B, Bollaram, Alwal, VB City, Hyderabad - 500010.
**Also at: Mr. Jilla Rakesh C/o. G Square Realtors Pvt. Ltd.,** Dallas Center, First Floor, Hitech City, Opp: P-HUB, Madhapur, Hyderabad - 500081. ....Defendant/s
Please take the summons in the above **O.A. No. 625/2025** filed by the applicant for recovery of money of **Rs. 30,65,617/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **10/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under, (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10/03/2026 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **29th January, 2026.**
(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOO& ABIDS, HYDERABAD
O. A. NO. 734 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Devarapalli Kodanda Ramireddy ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
**Devarapalli Kodanda Ramireddy S/o. Kodanda Rami Reddy** Aged about 36 years, Occ: Business R/o. Plot No.-57, 1st Floor Kousthabham Res Alind Employees Colony, Hyderabad - 500032.
**Also at: Devarapalli Kodanda Ramireddy, R/o. Banglore Donne Biryani House, Vinayak Nagar** Gachibowli, Hyderabad - 500033.
...Defendant/s
Please take the summons in the above **O.A. No. 734/2025** filed by the applicant for recovery of money of **₹ 22,98,971.00/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **11/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on **11/03/2026 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II,** 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this day 2nd of February, 2026.**
(By Order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOO& ABIDS, HYDERABAD
O. A. NO. 733 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Mr. Mohammed Aleemuddin ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
**Mr. Mohammed Aleemuddin S/o. Mohammed Nizamuddin** Aged about 61 years, Occ: Business, R/o. H.No. 10-2-318/1/A/5, flat No. 201 & 202, Keys Raahat Manzil Indira Nagar, Asifnagar, Near Loyala High School, Hyderabad - 500057.
**Also at: Mohammed Aleemuddin, R/o. NAF Enterprises** D.No. 11 3 933 2 6 1st Floor, Opp Priya Talkies Mallepally, Hyderabad -500001.
...Defendant/s
Please take the summons in the above **O.A. No. 733/2025** filed by the applicant for recovery of money of **₹ 36,20,807.38/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **11/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on **11/03/2026 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II,** 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this day 2nd of February, 2026.**
(By Order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOO& ABIDS, HYDERABAD
O. A. NO. 735 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Raya Rao Sai Abhishek ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
**1. Raya Rao Sai Abhishek S/o. Raya Rao Raghu Rama Rao,** Aged about 33 years, Occ: Business, R/o. Villa 111 Vasantha City Hafeezpet, Kondapur Near Hafeezpet MMTS Railway Station, Hyderabad - 500084 **Also at: Raya Rao Sai Abhishek, R/o. NCRY PTS** Innovation Pvt. Ltd, 410 & 412 IV Floor Block 2 White House Towers, Kundan BaghM, Hyderabad - 500016 **Also at:** Raya Rao Sai Abhishek, R/o. H.No. 2 7 26 Excise Colony, Hanamkonda, Warangal - 506001
...Defendant/s
Please take the summons in the above **O.A. No. 735/2025** filed by the applicant for recovery of money of **₹ 1,10,17,527.00/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to **11/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on **11/03/2026 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II,** 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this day 2nd of February, 2026.**
(By Order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
**టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./**
**టెండర్ ప్రకటన/53/2025-26**
**తేది : 13.02.2026**
PUB/1939
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
1. టెండర్ నం: GTL-TRD-29-eTN-84-2025-26 పని పేరు: GDR-TPTY-KPD మరియు HX-RU విభాగాలలో భద్రతకు సంబంధించి స్టోన్ పిచింగ్, మట్టి నింపడం ద్వారా OHE బలోపేతం చేయడం. సుమారు విలువ: (రూ) 1,81,40,500 /- బయానా: (రూ) 2,40,700/-
టెండర్ ముగింపు తేదీ & సమయం: 06.03.2026 15.00 గం. వద్ద
గమనిక: 1. టెండర్ డాక్యుమెంట్‌ను టెండరుదారులు www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.inకి లాగిన్ అవ్వండి. సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

**టెండర్ నం. 33_2025-26_Sr.DEE_TRD_HYB, తేదీ: 12.02.2026**
PUB/1941
భారత రాష్ట్రపతి తరఫున Sr.DEE/TRD/HYB టెండర్ నం. 33_2025-26_Sr.DEE_TRD_HYB, తేదీ: 12.02.2026, ఎదురుగా ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ముగింపు తేదీ: 11.03.2026, 15:00 గం.కు. బిడ్లర్లు తమ ఆఫర్లను/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు ఎదురుగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు స్వీకరించబడితే విస్మరించబడతాయి.
1. పని వివరణ: హైదరాబాద్ డివిజన్ - ముద్ఖేడ్ జంక్షన్ [MUE (మినహాయింపు)] యొక్క వాణిజ్య ఆస్తుల యొక్క కాలానుగుణ నిర్వహణ & విభజన ప్రక్రియ యొక్క అప్‌గ్రేడేషన్ [MUE (మినహాయింపు)] - అకనపేట [AKE (సహా)] ఇద్దరు (యూఎసిలు), నిజామాబాద్ (NZB) మరియు కామారెడ్డి (కెఎంసి) మరియు కరీంనగర్ మరియు అకనపేట [AKE (సహా)]-గొల్లపల్లి [GLY (మినహాయింపు)] సెక్షన్ మహబూబ్‌నగర్ (ఎంబిఎన్ఆర్), కాచిగూడ (కెసిజి) మరియు డిపోలు (24 నెలలు) టెండర్ ప్రకటిత ధర: (రూ) 4,13,77,517.16/- బయానా: (రూ) 3,56,900.00 పూర్తిచేసే కాలం : 02 సంవత్సరాలు (24 నెలలు) ముగింపు తేదీ : 11.03.2026
వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే పోర్టల్ ద్వారా, Sr.DEE/TrD/ HYB, కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, హైదరాబాద్

**టెండర్ నం. 34_2025-26_Sr.DEE_TRD_HYB, తేదీ: 12.02.2026**
PUB/1942
భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ DEE/TrD/HYB వారు టెండర్ నెం. 34_2025-26_Sr.DEE/TrD/HYB, తేదీ: 12.02.2026, ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ముగింపు తేదీ: 11.03.2026, 15:00 గం.కు. బిడ్డర్లు తమ ఆఫర్లను/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు ఎదురుగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అలాంటి ఏవైనా మాన్యువల్ ఆఫర్ స్వీకరించబడితే విస్మరించబడతాయి.
1. పని వివరణ: 1) హైదరాబాద్ డివిజన్ - గద్వాల్ [GLY (మినహాయింపు)] - గద్వాల్ [GWD (మినహాయింపు)] & దేవరకద్ర [DKC (మినహాయింపు)] - మహబూబ్‌నగర్ (MBNR) మరియు మక్తల్ (MKTL) డిపో పరిధిలోని స్టేషన్ల జంక్షన్ [KSN (మినహాయింపు)] సెక్షన్ల యొక్క కాలానుగుణ నిర్వహణ & విభజన ప్రక్రియ యొక్క అప్‌గ్రేడేషన్ రెండు సంవత్సరాల కాలానికి అధికార పరిధి (24 నెలలు). 2) హైదరాబాద్ డివిజన్ - కాచిగూడ నిర్వహణ యొక్క అప్‌గ్రేడేషన్ & గద్వాల్ జంక్షన్ [GWD (మినహాయింపు)] - రాయచూర్ జంక్షన్ [RC (మినహాయింపు)] గద్వాల్ కింద విభాగాలు (సహా GWD), కర్నూల్ సిటీ (KRNT), పెండేకల్లు స్టేషన్ల (PASR) డిపోలు రెండు సంవత్సరాల (24 నెలలు) కాలానికి అధికార పరిధిలో ఉంటాయి.
టెండర్ ప్రకటిత ధర: (రూ) 3,22,84,831.59/- బయానా: (రూ) 3,11,400.00/- పూర్తిచేసే కాలం : 02 సంవత్సరాలు (24 నెలలు) ముగింపు తేదీ : 11.03.2026
వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే పోర్టల్ ద్వారా, Sr.DEE/TrD/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, హైదరాబాద్

**టెండర్ ప్రకటన నం: 59/2026**
**తేది : 13.02.2026**
**స్టోర్స్ ఐటమ్‌ల యొక్క సరఫరా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర ప్రకటన**
PUB/1944
ఈ క్రింది టెండర్లు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి వారి ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించమని అభ్యర్థించడమైనది. టెండర్ వివరణ, Qty, EMD, SD వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మాన్యువల్‌గా సమర్పించిన ఆఫర్‌లు కూడా ఆమోదించబడవు, పోస్ట్ ద్వారా ఆఫర్‌లు అంగీకరించబడవు. టెండర్ ముగింపు సమయం 14.30 గంటలు టెండర్ తేదీ నుండి. "అన్ని స్వదేశీ ఆఫర్‌ల కోసం, EMD www.ireps.gov.inలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడుతుంది."

| టెండర్ నం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| 66265001 | ప్లాస్సర్ తయారీ యొక్క ట్రాక్ మెషీన్ స్పేర్స్ |
| 38263595 | Bobrn వేగన్స్‌కు తలుపు ఏర్పాటు |
| 56255393 | ఫేజ్ రివర్సల్ టైప్ సింగిల్ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (SSDAC) |
| 33251625A | మస్ట్ ఛేంజ్ కిట్ |
| 38261634 | వెంట్‌తో కట్ ఆఫ్ యాంగిల్ కాక్ |
| 66265215 | ప్లాస్సర్ తయారీ యొక్క ట్రాక్ మెషీన్ స్పేర్స్ |
| 52255011A | లొకొ డీజిల్ కొరకు IP ఆధారిత VSS |
| 6025PT043 | RDSO Drg; T-4220 12 CMS Xing's యొక్క సేకరణ |
| 30263641 | సైడ్ ఫ్లేంజ్‌ల యొక్క సెట్ |
| 33261642 | మస్ట్ ఛేంజ్ POH కిట్ |
| 90265001 | 6 MTRS పొడవుతో A గ్రేడ్ E250 స్పెసిఫికేషన్ 2006 IS;2062/కు 40x6MM సైజ్ స్టీల్ ఫ్లాట్స్ M.S. |
| 66259415A | ట్రాక్ మెషీన్ కొరకు వేరియబుల్ డిస్‌ప్లేస్‌మెంట్ పంప్ యొక్క సేకరణ |
| 38261900 | Boxn వేరియంట్స్ మరియు టోస్ట్ వేరియంట్స్ కొరకు ఫ్లాప్ డోర్ ఏర్పాటు |
| 54255015 | 08 లేన్ ఇంటర్‌యాక్టివ్ ఫైర్ ఆరమ్ ట్రైనింగ్ సిమ్యులేటర్ |
| 33261213 | ఇంటర్ కార్ గ్యాంగ్‌వే మౌంటింగ్ |
| 38261219 | షాంక్ వేర్ ప్లేట్‌తో కప్లర్ బాడీ |
| 31261632 | బాడీ సైడ్ విండో ఏర్పాటు |
| 66265052 | ట్రాక్ మెషీన్‌ల కొరకు స్పేర్స్ సేకరణ |

గమనిక :- టెండర్ తెరచుట యొక్క గడువు తేదీలు SL.No.01to 03 on dt.04.03.2026 SL.No. 04&05on dt.05.03.2026. SL.No. 06 to 10 on dt.09.03.2026 SL.No.11to 13 on 10.03.2026. SL.No.14 on dt.11.03.2026 SL.No.15 to 17 on dt.12.03.2026 SL.No.18 on dt.17.03.2026.
సవరణ
టెండర్ ప్రకటన నెం. 56/2025 తేదీ. 23.01.2026 టెండర్ నెం. 29255018A 09.02.2026న గడువు తేదీ. సంక్షిప్త సమాచారం; రూఫ్ మౌంటెడ్ ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ యొక్క సరఫరా సంస్థాపన & కమిషనింగ్. గడువు తేదీ. 17.02.2026గా పొడిగించబడింది. మిగతా నిబంధనలు మరియు షరతులు మారవు.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/సికింద్రాబాద్
A2467
తరుచుగా టెండరు నిబంధనలు/వివరణలు మరియు టెండరు డాక్యుమెంట్లను డౌన్‌లోడింగ్ చేసుకొనేందుకు దయచేసి సందర్శించండి https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**
**O. A. No. 626 of 2025**
Between:
Axis Bank Ltd., Applicant
And
M/s. Cream Land & Anr Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**1. M/s. Cream Land Rep. by its Proprietor Mr. Rahim Lalani** Office at # 3-5-784/1/B, Ground & 4th Floor, Koti, Hyderabad - 500029.
**2. Mr. Rahim Lalani S/o.Shamshuddin** Aged About 38 Years, Occ: Business, R/o. Flat No. 303, 2nd Floor, C Block, D. No. 5-8-42/45, Nandanam Apts, Fathesultan Lane, Abids, Nampally, Hyderabad - 500001.
**Also at: Mr. Rahim Lalani** C/o. Flat No. 403, Glandle Residency, Kingkoti Road, Abids, Taj Mahal Hotel, Nampally, Hyderabad -500001. ...Defendant/s
Please take the summons in the above **O.A. No. 626/2025** filed by the applicant for recovery of money of **Rs.41,16,217.42/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **10/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under, (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10/03/2026 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **29th January, 2026.**
(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**
**O. A. No. 627 of 2025**
Between:
Axis Bank Ltd., Applicant
And
M/s. S S Sigma Infra & Anr Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**1. M/s. S S Sigma Infra Rep. by its Partner Mrs. P Taraka Naga Lakshmi Devi** Office at # Flat No. 102, 1st Floor, Plot No. 47, Vijaya Sai Residency, Sardar Patel Nagar, Near Nizampet X Roads, Kukatpally, Medchal Malkajgiri - 500049.
**2. Mrs. P. Tarak Naga Lakshmi Devi W/o. Srinivas** Aged About 53 Years, Occ: Business, R/o. Flat No. 108, Hari Villu Apts, Road No.5, PJR Enclave, Madinaguda Hills, Chandanagar, Serilingampally, Ranga Reddy District - 500050
**Also at: Mrs. P Taraka Naga Lakshmi Devi** C/o. Nehru Nagar, Gosaninva gain, Brahmapur Sadar Ganjam, Odisha -760003 ...Defendant/s
Please take the summons in the above **O.A. No. 627/2025** filed by the applicant for recovery of money of **Rs.32,56,630/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **10/03/2026.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under, (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10/03/2026 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **29th January, 2026.**
(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons

**ప్రవేశం - 2025**
**ఇందిరా గాంధీ రాష్ట్రీయ ఉరాన్ అకాడమీ**
**ఫర్‌సత్‌గంజ్ ఎయిర్ ఫీల్డ్, అమేథీ జిల్లా (U.P) 229302**
(భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధీనంలోని స్వతంత్ర సంస్థ)
ISO 9001-2008 సర్టిఫైడ్
"కలల సాఫల్యానికి రెక్కలు ఇవ్వండి"
భారతదేశపు అత్యుత్తమ ఫ్లయింగ్ & AME శిక్షణా సంస్థలో చేరండి
ఇందిరా గాంధీ రాష్ట్రీయ ఉరాన్ అకాడమీ (IGRUA) దరఖాస్తులు ఆహ్వానిస్తోంది వీటి కొరకు.
1 **125 సీట్లు**-అబ్-ఇనిషియో నుండి కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోర్స్, రెండు బ్యాచ్‌లుగా జూలై 2026 ఆపై నుండి ప్రారంభానికి షెడ్యూల్.
2. **30 సీట్లు**-సమగ్ర "ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ & B.Sc. ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్" DGCA చే అనుమతింపబడిన ప్రోగ్రాం మరియు రాజీవ్ గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్శిటీకు అనుబంధంగా జూలై 2026 నుండి ప్రారంభానికి షెడ్యూల్.
**1. Ab-initio to కమర్షియల్ పైలట్ లైసెన్స్ కోర్స్ కొరకు అర్హత:-**
ఇంగ్లీష్, లెక్కలు & ఫిజిక్స్ 10+2 వద్ద లేదా సమానమైన తప్పనిసరి ఉత్తీర్ణత మరియు పైవాటిలో కనీస మార్కులు పొందవలెను.
జనరల్ కేటగిరీలో అభ్యర్థుల కొరకు ప్రత్యేక సబ్జెక్ట్స్ 50% మరియు SC, ST, EWS మరియు OBC (నాన్-క్రీమీ లేయర్‌కు చెందినవారు) కేటగిరీకి 45%.
వైవాహిక స్టేటస్-ఒక్కరే, అవివాహితలు, వయస్సు సాధారణ అభ్యర్థుల కొరకు 28 సంవత్సరాలు. OBCలకు 31 సంవత్సరాలు మరియు SC/STలకు 33 సంవత్సరాలు
ట్రైనింగ్ ఫీజు: రూ.55 లక్షల ప్లస్ బోర్డింగ్-లాడ్జింగ్ మరియు ఇతర ఖర్చులు అదనం.
IGRUA, పైలట్ కాగోరుదలచినవారికి వారి CPL ట్రైనింగ్‌తోపాటు B.Sc. ఏవియేషన్ డిగ్రీ కూడా ఆఫర్ చేస్తోంది. IGRUA వద్ద CPL ట్రైనీల కొరకు ప్రత్యేకంగా 3 సంవత్సరాల కాలం.
**2. ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ మరియు BC ప్రోగ్రాం కొరకు అర్హత:-**
ఫిజిక్స్ మరియు లెక్కలులో 10+2 పరీక్ష లేదా దాని సమానమైన తప్పనిసరి ఉత్తీర్ణత (స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డ్‌చే గుర్తింపు పొందిన డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్‌లో ఫిజిక్స్ మరియు లెక్కలు సబ్జెక్ట్‌లుగా చదవడం సమానమైన అర్హతగా పరిగణింపబడుతుంది. 10+2కు సమానత నిరూపణకు, దరఖాస్తు దారుడు వర్తించే బోర్డ్ / యూనివర్శిటీ నుండి సర్టిఫికెట్ దాఖలు చేయవలసి ఉంటుంది). జనరల్ కేటగిరీలో అభ్యర్థుల కొరకు పై ప్రత్యేక సబ్జెక్ట్‌లలో 50% మార్కులు కనీసం పొందవలెను. SC, ST, EWS మరియు OBC (నాన్-క్రీమీ లేయర్‌కు చెందినవారు). కేటగిరీ అభ్యర్థులకు 45%.
ట్రైనింగ్ ఫీజు: రూ.6,57,500/- ప్లస్ బోర్డింగ్-లాడ్జింగ్ మరియు ఇతర ఖర్చులు అదనంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తులు నింపటానికి దాఖలుకు చివరి తేది 13వ ఏప్రిల్ 2026 (ఆన్‌లైన్ పద్ధతిచే ఫీజు చెల్లింపు)**
**ఆన్‌లైన్ పరీక్ష యొక్క తేది: 03వ మే 2026.**
సవివర సమాచారం మరియు దరఖాస్తు నమూనాల వగైరాకు దయచేసి IGRUA వెబ్‌సైట్ https://igrua.gov.in పై "ENTRANCE" వీక్షించండి. లేదా దరఖాస్తు చేయడానికి QR కోడ్ స్కాన్ చేయండి.
www.igrua.gov.in
+91 (11)24615370, 24655796,
+91 (535) 2978001, EXTN 414
**ఉ.9 గం. నుండి సా.4.30 వరకు మొబైల్: 7607088040**
helpdesk-exam@igrua.gov.in query-amesch@igrua.gov.in
**CBC 03104/12/0004/2526**

నకిలీ విత్తనాలు ప్రతీ ఏటా రైతులను నట్టేట ముంచుతున్నా ప్రభుత్వం స్పందించి అన్నదాతలను ఆదుకునేందుకు చేపడుతున్న నిర్మాణాత్మక చర్యలు మృగ్యమయ్యాయి. వానకాలం సీజన్‌లో నకిలీ విత్తనాల బెడద రైతులను పట్టి పీడిస్తున్నది. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నా పూర్తిస్థాయిలో నివారించలేని పరిస్థితి ఉంది. నగర శివారు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు తయారు చేస్తూపేరుమోసిన కంపెనీల బ్రాండ్ కవర్లలో వాటిని రైతులకు అంటగడుతున్నారు. పలు కంపెనీలకుచెందిన డీలర్లు నకిలీ విత్తనాలను గ్రామాల్లో ఎకువగా విక్రయిస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు విత్తనాల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారే తప్పా గ్రామాల వైపు కన్నెత్తి చూడడంలేదు. దీంతో వారి ఆగడాలు మితిమీరుతున్నాయి. రైతులను నకిలీ విత్తన మోసాలనుంచి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో విత్తన చట్టం తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ఈ చట్టం అమలైతే రైతులకు నాణ్యమైన విత్తనం చట్టబద్ధహక్కుగా మారనుంది. నాణ్యమైన విత్తనం రైతులకు అందుబాటులోకివస్తే సాగులో నెలకొన్న సగం సమస్యలు దూరమైనట్టే. ఈ పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం తేబోతున్న కొత్త విత్తన చట్టం రైతులను ఏమేరకు ఆదుకుంటోందో వేచిచూడాలి. అదే సమయంలో రైతులకు సకాలంలో రైతు భరోసాపథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. మరోవైపు ఈ యాసంగి సీజన్‌లో మార్చి మూడో సీజన్‌లో ప్రారంభం కావాల్సిన అధిక ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి మొదటి వారంలోనే మొదలవడంతో యాసంగి పంటలకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. యాప్‌ల వినియోగంలో రైతులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను పరిష్కరించడంపై, వాటి వినియోగంపై తగినంత అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే యాసంగి సాగు రైతులకు లాభసాటిగా మారనుంది.

# యాప్‌లతో అన్నదాతలకు కష్టాలే!

**బోగిని మల్లికార్జున్**

ఇప్పటికే సవాళ్ల మధ్యన సాగును ముందుకు తీసుకెళ్తున్న అన్నదాతలకు కొత్తగా యాప్ కష్టాలు వెంటాడుతున్నాయి. యాప్‌ల వినియోగం అన్నదాతలకు సవాల్‌గా మారుతోంది. ఫలితంగా సాగులో రైతుల సమస్యలు రెట్టింపవుతున్నాయి. ప్రధానంగా పత్తి విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కిసాన్ కపాస్‌యాప్, రైతులకు సరిపడినంత యూరియాను సకాలంలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ అన్నదాతల సమస్యలను తగ్గించాల్సింది పోయి మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. రైతులందరి వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఇప్పటికీ మెజారిటీ రైతులు నిరక్ష్యరాస్యులు కావడం, ఒకవేళ స్మార్ట్‌ఫోన్ ఉన్నా యాప్‌ల వినియోగంపై అవగాహన లేకపోవడం కర్షకులకు శాపంగా మారుతోంది. మరికొందరికి పట్టాదారు పాస్‌బుక్‌కు మొబైల్ నంబర్ లింక్ చేసుకోకపోవడంతో యాప్‌ల ద్వారా పంటలను అమ్ముకోవాలన్నా, ఎరువులు పొందాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. కిసాన్‌కపాస్ యాప్‌తో పత్తి విక్రయాల్లో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నట్టుగానే యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్‌తో రైతుల ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. యూరియా యాప్‌లో రైతు పాస్‌బుక్, ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత చాలా షాపుల్లో జీరో స్టాకే దర్శనమిస్తుండడంతో రైతులు తీవ్రఆందోళనలో కూరుకుపోతున్నారు. రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరి సాగును ఖరీఫ్ మాదిరిగానే యాసంగిలోనూ యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. యూరియా కోసం రైతులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. అయితే ఈ యాసంగిలో అన్నదాతలకు యూరియా కష్టాలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా పంపిణీని చేపట్టింది. ఇందుకు ప్రత్యేకంగా ఫర్టిలైజర్స్ బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ అన్నదాతలకు కష్టాలు తప్పని పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ సాగులో ఎక్కువగా పాతతరం రైతులే ఉండడంతో వారి వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవు. ఫలితంగా యాప్‌లో యూరియా బుక్ చేయడం అసాధ్యంగా మారింది. దీంతో యాసంగిలోనూ వరి పంటకు అదనులో యూరియా అందించడం కష్టసాధ్యంగా మారింది. పాత పద్ధతిలోనే యూరియా ఇవ్వాలంటూ పలు జిల్లాల్లో అన్నదాతలు రోడ్డెక్కుతున్న పరిస్థితి నెలకొంది. యాప్‌లో కొన్నిషాపుల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని చూపిస్తుండడంతో రైతులు ఆ షాపును ఎంచుకుంటున్నారు. తీరా అక్కడికి వెళితే స్టాక్



లేదని, యాప్‌లో లోపాలవల్ల తప్పుడుగా చూపిస్తుందని షాప్ యజమానులు చెబుతుండడంతో రైతులు తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. డీలర్లు స్టాక్‌ఎంత ఉందో యాప్‌లో అప్‌డేట్ చేయకపోవడంతో ఈసమస్య తలెత్తుతుందని వ్యవసాయ అధికారులను చేతులు దులుపుకుంటుండడంతో రైతుల సమస్య పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది. యూరియా కోసం యాప్‌లో నమోదు చేసుకోవాలని నిబంధన పెట్టడంతో చదువురాని రైతులు, పేదరైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా యాప్ కోసం అప్పు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్‌లో జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకోకు దిగారు. యూరియాలోటు, యాప్ బుకింగ్ సిస్టమ్‌తో విసిగిపోయిన రైతులు గోదాం నుంచి నేరుగా జాతీయ రహదారిపైకి వచ్చి రాస్తారోకోకు దిగారు. ఇలా యాప్ విధానంతో చదువురాని, ఆండ్రాయిడ్ ఫోన్లులేని, ఆపరేటింగ్ రాని రైతులు అరిగోస పడుతున్నారు. వరి పైర్లు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందక పంట దిగుబడి కోల్పోయే పరిస్థితి నెలకొంది. కరీంనగర్ జిల్లా మాదిరిగానే యాసంగిలో ఇతర జిల్లాల రైతులూ యూరియా కోసంఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీని నిలిపివేసి సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచి, పాతపద్ధతిలో సరఫరా చేయాలని డిమాండ్ రైతుల నుంచి వినిపిస్తోంది. ఈ 2025-26 ఖరీఫ్‌లో రైతులు పడ్డయూరియా కష్టాలు అన్నీఇన్నీ కావు. రాత్రింబవళ్లు యూరియా కోసం అన్నదాతలు పడిగాపులుగాశారు. నిద్రాహారాలు మాని ఇంటిల్లిపాది అందరూ క్యూలైన్లలో పడిగాపులుగాసినా పంటకు సరిపడినంత యూరియా దొరక్క అవస్థలుపడ్డారు. ఒకటి, రెండుచోట్ల యూరియా కోసం పడిగాపులు గాసే క్రమంలో అన్నదాతలుతీవ్ర అస్వస్థతకు గురై క్యూలైన్లలోనే కుప్పకూలిపోయిన ఘటనలూ చోటు చేసుకున్నాయి. వరి, పత్తి పంటకు సరైన సమయంలో యూరియా వేయకపోవడంతో ఆశించినస్థాయిలో దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయారు. సాధారణంగా వరికి ఎకరాకు మూడు బస్తాల యూరియాను చల్లాలి. కానీ ఖరీఫ్ ఆసాంతం ఒక్కో రైతుకు కనీసం రెండు బస్తాల యూరియా కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. దొరికినా ఆ యూరియా కూడా అదను దాటిపోయాక చేతికందడం, పంటకు చల్లడంతో దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. ఇక వరి తర్వాత పత్తి సాగు చేసిన రైతులు ఈఏడాది కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పెట్టిన నూతన నిబంధనలతో తీవ్రంగా నష్టపోయారు. తేమ 8 శాతానికి మించకూడదని, కిసాన్ కపాస్ యాప్ ద్వారా బుక్ చేసుకుంటేనే సదరు రైతు పత్తిని కొనుగోలు చేస్తామని, అది కూడా ఎకరాకు 7క్వింటాళ్లు మాత్రమేనని కొత్త కొత్త కొర్రీలు పెట్టడంతో అన్నదాతలు అనివార్య పరిస్థితుల్లో ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన వచ్చింది. ఎకరానికి అనుమతించే పత్తి దిగుబడిని 12 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈనిర్ణయం రైతులపాలిట అశనిపాతంలా మారింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులపై తీవ్ర ప్రభావం చూపింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 8111ను మద్దతు ధరగా నిర్ణయించగా తెలంగాణ రైతులు క్వింటాల్‌కు రూ. 6వేలకే అమ్మాల్సి వచ్చింది. మరి 2026-27 ఖరీఫ్ సీజన్‌లోనైనా సీసీఐ రైతులకు ఇబ్బందులు ఎదురుకాకుండా పత్తి కొనుగోళ్లను చేపడుతుందా? అన్నది ప్రశ్నార్థకంగానే మారింది. విత్తనం విత్తే సమయం నుండి పంట కోత కోసి మార్కెట్‌కు తరలించే వరకు రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. సాగు గిట్టుబాటు కాకపోవడంతో వ్యవసాయం చేసే వారి సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతోందని వ్యవసాయరంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా రైతు కుటుంబాల్లో తర్వాతి తరం వారు వ్యవసాయానికి దూరంకావాల్సిన అనివార్య పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ప్రోత్సహించే విధానాలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో సాగు సంక్షోభం తలెత్తే ప్రమాదం పొంచిఉంది. వ్యవసాయానికి కావాల్సిన పెట్టుబడులు ప్రభుత్వరంగ సంస్థల నుంచి సకాలంలో అందడం లేదు. పరిశ్రమలకు కావాల్సిన ప్రోత్సాహకాలు, సబ్సీడీలు అందిస్తున్న ప్రభుత్వాలు అదే సాగు విషయానికి వచ్చే సరికి పంటలకు కావాల్సిన ఆర్థిక వనరులు, సాంకేతిక సాయాన్ని రైతులకు అందుబాటులోఉంచడం లేదు. దీంతో యువత వ్యవసాయానికి దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాల నుంచి పంట గిట్టుబాటు ధరకుహామీ లేకపోవడం, నూతన సాంకేతిక సాగు పద్ధతులను పరిచయం చేయకపోవడంతో నేటి తరం యువత వ్యవసాయానికి క్రమక్రమంగా దూరమవుతోంది. పండించిన పంటలకు గిట్టుబాటుధర రాకపోవడంతో సాగుకుతెచ్చిన అప్పులు తీర్చలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈనేపథ్యంలో రైతులకు మద్దతు ధర, గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ●

మహారాష్ట్ర

కొన్ని అనుకోని సంఘటనలు అనేక అనూహ్య పరిణామాలకు దారితీస్తుంటాయి. రాజకీయ సమీకరణలు కూడా మారిపోతూంటాయి. మహారాష్ట్రలో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం అదే. డిప్యూటీ సిఎంగా ఉన్న అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత ఆయన ఎన్సీపీ గ్రూపులో సంభవిస్తున్న పరిణామాలు మహారాష్ట్ర భవిష్యత్ రాజకీయ చిత్రానికి ఒక సంకేతమనే చెప్పాలి. మూడు సంవత్సరాల క్రితం అజిత్ ఎన్సీపి బిజెపి నాయకత్వంలోని 'మహాయుతి'లో చేరినా ఆయన బిజెపిలో 'స్థానికేతరుడు' స్థానంలోనే కనిపించారు. శరద్ పవార్‌ను రాజకీయంగా బలహీనపరచాలనే ఏకైక లక్ష్యంతో అజిత్ ఎన్సీపీకి బిజెపి 'ఆశ్రయం' కల్పించిందనే అప్పట్లో చెప్పుకొన్నారు. శరద్ ఎన్సీపీని మహారాష్ట్రలో లేకుండా చేయాలనే ప్రయత్నాలు చాలా జరిగాయి. ఎన్సిపీలో చీలిక రావడానికి కారణం ఎవరైనా, అజిత్ గ్రూపు మహాయుతిలోకి రావడానికి ప్రధాన కారణం ఫడ్నవీస్ అనే చెప్పాలి. అయితే అజిత్ ఎన్సీపీకి తొలుత లభించిన ప్రాధాన్యం తరువాత కొంత తగ్గినట్లు కనిపించింది. ఆ సమయంలోనే అజిత్ తిరిగి తన బాబాయ్ శరద్‌పవార్ వైపు జరగడం మొదలు పెట్టారు. జనవరిలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ పరిణామం స్పష్టంగా కనిపించింది. ఒక మరాఠా నేత పార్టీలో ఉంటేనే ఆ వర్గం ఓట్లు తేలికగా లభిస్తాయనే ఆశతో బిజెపిఅప్పట్లో అజిత్‌కు మహాయుతిలో చోటిచ్చింది. అప్పటికే అజిత్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉండడంతో ఆయన బిజెపి కూటమిలోకి రావడం ప్రధానికి ఇష్టంలేదనీ, అయినా ఫడ్నవీస్ ఒత్తిడితో అంగీకరించారనీ అనుకొన్నారు. శివసేనలో చీలిక తెచ్చి మహాయుతిలోకి వచ్చిన ఏక్‌నాథ్ షిండేపై కూడా బిజెపికి తగినంత 'నమ్మకం' లేదనే చెప్పాలి. మహారాష్ట్రలో అత్యంత శక్తిమంతుడైన నేతగా శరద్‌పవార్‌కు ఉన్న పేరు పలుచబడడానికి అటు బిజెపి ఎంత కారణమో, ఇటు అజిత్ కూడా అంతే కారణం. బిజెపితో సాన్నిహిత్యం పెరిగిన తరువాత శరద్‌ను బలహీ నపరిచే ప్రయత్నం చేసిన అజిత్ తర్వాత పొర బాటును తెలుసుకొన్నారో ఏమో! తిరిగి శరద్ తో పొత్తుకు ప్రయత్నించారు షిండే శివసేనలోకి, అజిత్

# 'మహా' వ్యూహం!

**ఎ.వి.వి ప్రసాద్**

తిరిగి ఎన్సీపీలోకి వెళ్తే అధికార కూటమి బలహీనపడుతుందిగనుక, ఆ ప్రమాదం రాకుండా ఫడ్నవీస్ చక్రం తిప్పారు. అజిత్ మరణానికిముందు విలీనయత్నాలుఒకందుకు జరిగితే, అదే ఇప్పుడు మరొకందుకు జరుగుతున్నాయి. అజిత్, శరద్ ఎన్సీపీలు కొద్ది రోజుల్లో విలీనం కాబోతున్నాయనే వార్తలు వ్యాపిస్తున్న సమ యంలో అజిత్‌హఠాత్తుగా విమాన ప్రమాదంలో మరణించారు. ఆ ఘటన నిజంగానే ఫడ్నవీస్‌కు చెమటలు పట్టించింది. శరద్ కంటే ముందే చక్రం తిప్పారు. వ్యూహ నిపుణుడైన ఫడ్నవీస్ తక్షణమే రంగంలోకి దిగి చకచకా పావులు కదిపారు. సంతాప దినాలు కూడా ముగియకుండానే, రెండో రోజునే అజిత్ సతీమణి సునేత్రతో చర్చలు జరిపి డిప్యూటీ సీఎం పదవి స్వీకరించడానికి ఒప్పించారు. ఈ పరిణామం శరద్ పవార్‌కు, ఆయన కుమార్తె సుప్రియా సూలేకు తెలియకుండానే జరిగిపో యింది. సునేత్ర పదవీ స్వీకారం రోజున కొందరు మీడియా ప్రతినిధులు శరద్‌పవార్‌ను ఆ విషయంపై ప్రశ్నిస్తే 'నాకేం తెలీదు, వారిష్టం వారిది' అన్నట్లు మాట్లాడారు. ఆతర్వాత మనశ్శాంతి లేకనో, ఇతర అనారోగ్య కారణాల వల్లనో శరద్ పవార్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అజిత్ ఉన్నప్పుడు ఒక కారణంతో విలీనమవ్వా లనుకొంటే, అదే విలీనాన్ని జరిపించి తనకు అను కూలంగా మలచుకోవాలనిఫడ్నవీస్ ఇప్పుడు భావిస్తున్నారు. విలీనం జరగకూడదనే ఉద్దేశం తోనే సునేత్రకు వెంటనే పదవి ఇచ్చి, ఎన్సీపీ మంత్రులను మార్చకుండా కొనసాగిస్తున్నారు. కానీ గత రెండుమూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే విలీనాన్ని ఫడ్నవీస్ ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. శరద పవార్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో, ఆయన వర్గం ఎన్సీపీని కూడా అజిత్ వర్గంలో విలీనం చేస్తే మొత్తం ఎన్సీపీ తమ అధీనంలోకి వస్తుందన్నది బిజెపి వ్యూహంగా కనిపిస్తోంది. 2024ఎన్నికల్లో అజిత్ ఎన్సీపీకి 9శాతం ఓట్లురాగా, శరద్ వర్గాని కి 11శాతం ఓట్లువచ్చాయి. అయితే సీట్లుమాత్రం అజిత్‌కే ఎక్కువ. ఆయన ఎన్సీపీకి 41 సీట్లు రాగా, శరద్‌వర్గానికి 10సీట్లు మాత్రమేవచ్చాయి. అంటే రెండు గ్రూపులు కలిస్తే దాదాపు 20 శాతం ఓట్లు, 50 పైగా సీట్లు తమ'కంట్రోల్ ' లోకి వస్తాయన్నది బిజెపి ఆలోచన. అందుకే కాబోలు సుప్రియా సూలేతో ఫడ్నవీస్ దూతలు గతవారం రెండు దఫాలుగా చర్చలు జరిపారనీ, ఈ విలీన యత్నాలకు సునేత్ర కూడా సుముఖంగానే ఉన్నారనీ అంటున్నారు. అజిత్ పెద్ద కుమారుడైన పార్థ్‌ను కూడా ఫడ్నవీస్ ఇప్పటికే ఒప్పించినట్లు తెలుస్తోంది. సునేత్ర, పార్థ్ గతవారం అమిత్ షాతో జరిపిన భేటీలో ఈ విషయాలే ప్రధానంగా చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు. శరద్ పవార్ కంటే ఇప్పుడు సూలే ముఖ్యం గనుక ఆమెను కూడా విలీనానికి ఒప్పించినట్లుగా తెలుస్తోంది. విలీనం జరగగానే ఎన్సీపీకి కేంద్రంలో రెండు మంత్రి పదవులు లభించగలవనీ, ప్రఫుల్ పటేల్, సుప్రియకు కేంద్ర కేబినెట్ పదవులు లభిస్తాయనీ అంటున్నారు. అలాగే శరద్ వర్గం నుంచి మహారాష్ట్ర కేబినెట్‌లోకి కూడా ఇద్దరికి చోటు లభించగలదని తెలుస్తోంది. 35శాతం ఉన్న మరాఠా ఓటుబ్యాంకు తమవైపు ఉండాలంటే ఇదేమార్గమని బిజెపి అధిష్ఠానం భావిస్తోంది. కాంగ్రెస్ గాని, శివసేన గాని తిరిగి తలెత్తకుండా ఉండాలంటే ఇదొక్కటే సరైన చర్యగా బిజెపి భావిస్తున్నదనీ, అందుకే ఎన్సీపీ వర్గాల విలీనానికి ఫడ్నవీస్ స్వయంగా నడుం కట్టారనీ చెబుతున్నారు. ఒకప్పుడు ఎన్సీపీలో చీలికకు కారణమైన బిజెపి ఇప్పుడు ఆ రెండు వర్గాల విలీనానికి పావులు కదుపుతున్నదంటే రాజకీయ వ్యూహాలు ఎంత విచిత్రమో! అనిపిస్తుంది. ●



ఫడ్నవీస్

బంగ్లాదేశ్

ప్రపంచదేశాలన్నింటా అత్యంత ఉత్కంఠ భరితంగా చర్చలు సాగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో మొత్తం రూపురేఖలు మారాయి. అంచనాలకు ఏమాత్రం భిన్నం కాకుండా దివంగత ప్రధాని ఖలీదాజియా కుమారుడు తారిక్ అన్వర్ నాయకత్వంలోని బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ విజయఢంకా మోగించింది. మొత్తం 299స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 209 స్థానాలు గెలిచిన బిఎన్పీతోపాటు పాక్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న జమాత్ ఇ ఇస్లామీకి 68స్థానాలు లభించాయి. ఇక హసీనాను గద్దెదించేందుకు ఉద్యమం నడిపి పోరుబాటకు శ్రీకారం చుట్టిన నేషనల్ సిటిజన్ పార్టీ ఎన్సీపీ కేవలం ఆరుస్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీని ప్రజలు ఎంతమాత్రం విశ్వసించకపోవడానికి ముస్లిం మూలాలతో పాకిస్థాన్‌లో సన్నిహిత సంబంధాలు నెరపిన జమాతే పార్టీతో పొత్తులతో పోటీకి దిగడమే ఆపార్టీకి శాపంగా మారిందని చెప్పాలి. బంగ్లాదేశ్ చరిత్రలో 35 ఏళ్ల తర్వాత తొలిసారి ఒక పురుష నాయకుడు ప్రధాని పదవిని అధిష్టిస్తున్నారు. అదికూడా దివంగత ప్రధాని ఖలీదా జియా కుమారుడు కావడం విశేషం. 2001లో మాత్రమే అధికారంలోకి వచ్చిన బిఎన్పి 2006 తర్వాత ఏర్పడిన రాజకీయపరిణామాలు, తిరుగుబాట్లతో నలిగిపోయింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అవామీలీగ్ ప్రభుత్వమే పాలనచేపట్టింది. సుమారు 17 ఏళ్లపాటు ప్రవాసంలో గడిపిన తారిక్ రెహమాన్ ఎట్టకేలకు తనచిరకాలస్వప్నం నెరవేర్చుకున్నారు. అయితే భారత్‌పై ఆయన అనుసరించే వైఖరిపైనే ఇప్పుడు సర్వత్రా చర్చకు దారితీస్తోంది. తారిక్ పార్టీ ఎన్నికైన వెంటనే భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా ఆయనకు స్వయంగా ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల పరస్పర సహకారంతో ముందుకు పోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కూడా చెప్పారు. మహ్మద్ యూనస్ కేర్‌టేకర్‌గా పగ్గాలు చేపట్టినప్పటినుంచి భారత్‌పట్ల బంగ్లాదేశ్‌లో వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది. విముక్తి పోరాటంలో బంగ్లాను వెన్నంటినడిచి యుద్ధంచేసి ప్రత్యేక దేశంగా ఆవిర్భవించేందుకు సహకరించిన భారత్‌ను యూనస్ సర్కారు ఇప్పుడు గడ్డిపోచతో సమానం అన్నట్లుగా చూస్తోంది. అంతేకాకుండా

# డార్క్ ప్రిన్స్‌కే పట్టం!

**గన్ని మోహన్**

శతృదేశమైన పాక్‌తో సాన్నిహిత్యానికి తహతహలాడింది. ఈవిపత్కర పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లోని హిందూమైనార్టీలో అల్లాడిపోయారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం గడుపుతున్నారు. అయినా కూడా 11మందివరకూ మతముష్కరుల చేతుల్లో బలైపోయారు. ఈపరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రధాని కాబోతున్న బిఎన్పీనేత తారిక్ వైఖరి, ఆయన అనుసరించే విదేశాంగ విధానాలపైనే ఇప్పుడు సర్వత్రా చర్చకు దారితీసింది. పరస్పరం గౌరవించుకునే విధానాన్నే తాము గౌరవిస్తామని భారత్‌తో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయని, పరస్పర అవగాహన ముఖ్యమని తారిక్ వ్యాఖ్యలు చేసారు. షేక్ హసీనాకు ఆశ్రయం కల్పించినందువల్ల భారత్‌ను విభేదిస్తారా అన్న ప్రశ్నలపై స్పందించిన తారిక్ అది భారత్‌పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్నికల్లో బిఎన్పీ విజయం ప్రజాస్వామ్య విజయం అని అభివర్ణించిన కాబోయే ప్రధాని ప్రజాస్వామ్యంకోసం ప్రాణత్యాగం చేసిన అందరికీ ఈ విజయం అంకితం చేస్తున్నానంటూ ప్రకటించి ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించారు. హసీనాకాలంలో ఎంతో సాన్నిహిత్యంతో మెలిగిన భారత్‌తో తారిక్ ఇప్పుడు తన పార్టీ తరఫున ప్రభుత్వం సన్నిహిత బాంధవ్యం కోరుకుంటారా అన్నది సందేహాస్పదమే. 2024 ఆగస్టు నుంచి మరింతగా సంబంధాలు క్షీణించడానికి గలకారణం మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం అనుసరించిన విధానాలేనని చెప్పాలి. చైనాకు దగ్గరయ్యేందుకు తహతహలాడిపోవడం, ఈశాన్య రాష్ట్రాలపై అసంబంధ వ్యాఖ్యలు చేయడం, చైనాకు సానుకూలమైన మాటలతో దగ్గరయ్యేందుకు ప్రయత్నించడం వంటివి జరిగాయి. ఈ తరుణంలో భారత్‌కూడా ఎంత మాత్రం తీసిపోకుండా భారత్ సార్వభౌమత్వంపై కుట్రలు, దాడులు చేస్తే చూస్తూ కూర్చోదని గుణపాఠం ముందెన్నడూ చవిచూడనంత స్థాయిలో ఉంటుందని కూడా హెచ్చరించింది. ఈ పరిస్థితులు ఇలా ఉంటే తాజాగాజరిగిన ఎన్నికల్లో ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించిన బిఎన్పీకి గతంలో నియంతపాలన చేసిందన్న మచ్చకూడా లేకపోలేదు. డార్క్‌ప్రిన్స్‌గా తారిక్‌ను పిలిచిన ఆకాలంలో బిఎన్పీ, జమాతే ఇస్లామితో కలిసి సంకీర్ణ ప్రభుత్వం నడిపారు. హవాభబన్ అనే రెండంతస్తుల భవనం నుంచే ఆనాడు యువరాజుగా రహమాన్ సమాంతర పాలన కూడా నిర్వహించారు. ఒకవిధంగా ఈ భవనాన్ని షాడో పిఎంఒ అని పిలిచేవారు. అటు తర్వాత 2008లోజరిగిన ఎన్నికల్లో తిరిగి ఆవామీలీగ్ రావడం ఆపై రెండేళ్ల క్రితంనుంచి రాజుకున్న ఉద్యమంలో హసీనా గద్దెదిగి భారత్‌లో ఆశ్రయం పొందుతుండటం జరిగిపోయాయి. యూనస్ కాలంలోనే తారిక్‌పై నమోదైన అన్ని కేసులను రద్దుచేసి ఆయనకు శిక్షలనుంచి మినహాయింపు ఇవ్వడంతో లండన్ నుంచి తిరిగొచ్చిన తారిక్ తనదైన శైలిని ప్రదర్శించారు. పార్టీలో అంచలంచెలుగానే ఎదిగిన తారిక్ పార్టీచీఫ్‌గా ఎంపికయినప్పటి నుంచి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే పనిచేసి విజయవంతం అయ్యారు. పార్టీల విజయాలు మారుతుంటాయి. ప్రభుత్వాలు మారుతుంటాయి, పాలకులు సైతం మారుతూనే ఉంటారు. మార్పుకోరే ప్రజలు విచక్షణతో వారిని ఎన్నుకుంటే ఎలాంటి గండాలు ఉండబోవు. కానీ ఇపుడు ఒకప్పుడు డార్క్ ప్రిన్స్‌గా వ్యవహరించిన తారిఖ్ మళ్లీ జమాతే ఇస్లామితో దోస్తీ కడతారా? లేక ఏకైక అతిపెద్ద పార్టీగానే అవతరించి బంగ్లాను శాసించగలుగుతారా అన్నది కాలమే నిర్ణయించాలి. అయితే డార్క్‌ప్రిన్స్ మచ్చ తొలగించుకోడానికి పగ్గాలు చేపట్టిన మరుసటి రోజునుంచే శ్రమించాలి. లేకుండా మళ్లీ లండన్ జీవితాన్ని తారిక్ గుర్తుకు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ●



తారిక్ రెహమాన్

# మెడికల్ మాఫియా మోసాలకు అడ్డుకట్ట వేయలేరా?

**పిల్లా తిరుపతిరావు**

అనాదిగా భారతదేశంలో ఆయుర్వేద వైద్యం ఉంది. అలనాటి వైద్యులు మొక్కలు, మూలికలు, ఖనిజాలు, జంతు ఉత్పత్తుల చూర్ణాలతో ఔషధాలు తయారుచేసి, వివిధ రోగాలను నయం చేసేవారు. ఇది సాంప్రదాయవైద్య చికిత్సా విధానం. ఐతే ఈ వైద్యవిధానాన్ని ఎందరో మహనీయులు వర్గబేధాలకు అతీతంగా సేవయే పరమార్థంగా భావిస్తూ, ఉచితంగానే ప్రజలకు అందించారు. విశ్వంలో అప్పుడప్పుడు అనేక విస్ఫోటనాలు సంభవిస్తుంటాయి. ఈ అనూహ్య వాతావరణ మార్పుల ఫలితంగానే మానవ జీవన పరిణామ క్రమంలో అనేక మొండిరోగాలు ప్రబలినాయి. వీటికి విరుగుడు దొరకని పక్షంలో ఆధునిక వైద్యం ప్రత్యామ్నాయంగా నిలిచింది. ఇదే అల్లోపతీ వైద్యం. ఇది మానవుని ఆయుః ప్రమాణాన్ని పెంచింది. ఈ అల్లోపతీ ఔషధాల తయారీలో శాస్త్రవేత్తల కృషి ఎనలేనిది. వారు తమ ఆస్తులను, జీవితాలను, చివరికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలూ పరిశోధనలు జరిపారు. తద్వారా సమాజ సంక్షేమం కాంక్షించి ఎన్నో ఇంగ్లీష్ మందులను లోకం ముందుంచారు. ఈ క్రమంలోనే అనేక మొండిరోగాలను నిరోధించే యాంటీబయాటిక్స్ వెలుగు చూశాయి. 1928లో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ మందును కనుక్కున్నారు. ఇది వైద్యరంగంలో విప్లవాత్మకమైన సందర్భం. ఇది మానవ జీవన గమనాన్నే మార్చివేసింది. అంతవరకు అనేక ప్రాణాంతక రోగాలతో సతమతమవుతున్న మానవుని ఉనికికి గొప్ప భరోసానిచ్చింది. సాంప్రదాయ ఆయుర్వేద, హోమియో, యునాని వైద్య విధానాలకు భిన్నమైనది అల్లోపతీ వైద్యం. పూర్తిగా శాస్త్రీయమైనది. రోగనిర్ధారణ, చికిత్సలలో ప్రామాణికత ఉంటుంది. ఐతే ఈ వైద్యంలో సైడ్‌ఎఫెక్ట్స్ కూడా ఎక్కువే. రోగి ఇళ్లూ, ఒళ్లూ రెండూ గుల్లైపోతాయి. కాకపోతే తక్షణం ఉపశమనాన్నిచ్చే అద్భుతమైన వైద్యమిది. కాబట్టి జనం ఈ రకమైన చికిత్సకే మొగ్గుచూపుతారు. భౌగోళికంగా విభిన్న శీతోష్ణస్థితులు కలిగిన భారత దేశంలో ప్రజల జీవన విధానాలు వేరువేరుగా ఉంటాయి. వివిధ ప్రాంతాల వారీగా నివసిస్తున్న ప్రజల ఆహారవిహారాదులలో అనేక వైవిధ్యాలు చోటుచేసుకుంటాయి. అందువల్ల ఇక్కడ జనం రకరకాల రోగాలతో బాధపడడం చూస్తాం. ఇంకా ఇక్కడి ప్రజల్లో హెచ్చుశాతం పేద, మధ్యతరగతి వర్గాల వారే ఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితిని బట్టిచూస్తే శుభ్రమైన గాలి, పరిశుభ్రమైన నీరు, సమతుల్య ఆహారం లభించడం కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న జనం పౌష్టికాహార లోపంతో ఉండడం సహజమే. ఈ లేమితనమే అనేక వ్యాధుల సంక్రమణకు మరొక కారణం. ఆర్థిక వెనుకబాటుతో ఉన్న నేటి సమాజంలో దేశీయ అల్లోపతీ వైద్యవిధానం జనాన్ని మరింత బెంబేలెత్తిస్తున్నది. గ్రామస్థాయి వైద్యుల నుంచి కార్పొరేట్ స్థాయి వైద్యుల వరకు ప్రజల్ని మోసగిస్తున్నారు. వైద్యవిధానమే ఏకంగా వ్యాపారాత్మకమైంది. లాభం పేరిట కాసులను ఏరుకోవడమే ప్రథమ కర్తవ్యమైంది. ఒకప్పటి సేవాదృక్పథం నేడు కొరవడింది. వైద్యులు, ఆసుపత్రి నిర్వాహకులు, మందులు తయారీ కంపెనీలు, మందుల అమ్మకందారులు, మెడికల్ సామాగ్రి తయారీదారులు, రోగ నిర్ధారిత పరీక్షా కేంద్రాల నిర్వాహకులు మెడికల్ మాఫియాగా తయారై ప్రజల్ని పీడించుకు తింటున్నారు. ఐతే ప్రభుత్వాలు దారిద్ర్యరేఖ దిగువనున్న ప్రజలకు పలు వ్యాధుల చికిత్సకై ఉచిత ఆరోగ్యసేవలను అందిస్తున్నాయి. ఐనప్పటికీ పరువుప్రతిష్టల అంశంగా భావిస్తూ, ప్రైవేటు, కార్పొరేట్ హాస్పి టల్స్‌లోనే ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారు. కార్పొ రేట్ హాస్పిటల్స్ నిర్వహణ ఉన్నతంగా ఉంటుంది. శుభ్రతా ప్రమాణాలు పాటిస్తారు. అందువల్లనే కార్పొరేట్ హాస్పిటల్ పట్ల ప్రజల ఆసక్తి చూపుతారు. ఐతే దీన్ని బలహీనతగా చూసి ఆయా యాజమాన్యాలు రోగులనుండి హెచ్చుమొత్తం లో డబ్బులు గుంజేస్తున్నారు. దోచుకున్నోడికి దోచుకున్నం త అన్న చందంగా తయారైంది ప్రైవేటుకార్పొరేట్ వైద్య లోకం. ఈ రంగం హాస్పిటల్లో డాక్టర్ ఫీజుతో పాటు, రోగ నిర్ధారణ పరీక్షల ఖర్చు, మందుల అమ్మకపు ధరలు అధి కంగా




ఉంటాయి. డాక్టర్ రాసే మందులను రోగులు కొనేట ప్పుడు మందుల షాపులవారు నాసిరకం మందులను కొన్ని అంటగడుతుంటారు. వీరికి ఈరకం మందుల్లో వచ్చేమార్జిన్ ఎక్కువ. ఉదా: పావలా ధర గల మందును రూపాయి ధరకు అమ్ముతారు. పైగా హాస్పిటల్ మందుల షాపుల్లో మందులు కొనుగోలుకు ఎటువంటి రాయితీ ఇవ్వరు. ఇవే మందులు బయట మందుల షాపులో కొంటే ఎంతో కొంత శాతం తగ్గింపు ఉంటుంది. ఇంకా రోగనిర్ధారణ పరీక్షల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నిర్ధారణ పరీక్షల్లో నిర్దిష్ట ప్రమాణాలు పాటించరు. ప్రామాణికమైన వస్తుసామగ్రిని వినియోగించరు. వివిధ స్కోపీలు, అల్ట్రాసౌండ్, సిటీ, ఎం.ఆర్.ఐ స్కాన్ పరీక్షలకు పెట్టే ఖర్చు అంతేలేకుండా పోతున్నది. మోసానికి ఒడిగట్టడంలో మెడికల్ మాఫియాకి మించినది లేదు. డాక్టర్స్ అయితే అవసరమున్నా, లేకపోయినా ఎక్కువ వ్యాధి నిర్ధారిత పరీక్షలు రాయడం రివాజయ్యింది. హిస్ట్రక్టమీ ఆపరేషన్ అవసరం లేకపోయినా చేస్తుండడం చూస్తున్నాం. ఐతే ఈరకమైన చర్యలన్నింటిలోనూ డాక్టర్స్‌కు రావలసిన కమిషన్లు వచ్చిపడతాయి. అలాగని అందరు డాక్టర్లనీ ఒక గాటన కట్టలేం. 'వైద్యో నారా యణో హరి'అని అంటాం. వైద్యులు ప్రాణదాతలు. సేవా దృక్పథంతో పనిచేసేవారు లేకపోలేదు. ఐతే వీరిలో అతి కొద్దిమంది మాత్రమే పేదారోదా అనే భావనతో వైద్యం చేయడంచూస్తాం. గతంలో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ వ్యాధి విజృంభించింది. అది కోట్ల మంది ప్రజలను బలితీసు కుంది. ఆ సమయంలో వైద్యులు ప్రాణాలుపణంగా పెట్టి విధులు నిర్వర్తించారు. వారి త్యాగం మరువలేనిది. ఐతే దీన్ని అదనుగా చేసుకొని కార్పొరేట్లు కోట్లకు పడగలెత్తారు. ఆసుపత్రుల నిర్వహణ, మందులు సామగ్రి తయారీ, అమ్మకపు రంగాలలో ఇష్టానుసారంగా ధరలు పెంచి డబ్బులు దోచేశారు. ఉదా: రెండు రూపాయలకు తయారయ్యే మాస్క్‌లకు ఐదారురెట్లు రేట్లు పెంచేశారు. ఇదేపరిస్థితి శానిటైజర్లు, మందుల అమ్మకాలలో కూడా ఉంది. హాస్పిటల్స్‌లో బెడ్స్, ఆక్సిజన్ సిలిండర్స్, కాన్సెంట్రేటర్స్‌కు కృత్రిమ కొరత సృష్టించి విపరీతంగా సొమ్ము చేసుకున్నారు. అందువల్ల భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వహణపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిఘా పెంచాలి. సక్రమంగా నిర్వహించని ఆసుపత్రుల అనుమతులు రద్దుచేయాలి. నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న యాజమాన్యాలను శిక్షించాలి. తద్వారా కార్పొరేట్ వైద్యరంగాన్ని ప్రక్షాళన చేయాలి. నేడు ప్రభుత్వ వైద్యమంటే చులకన భావంతో చూసే ప్రజలున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ బాగానేఉంది. జిల్లా, రాష్ట్ర స్థాయి ఆసుపత్రులలో అధునాతన వైద్య సదుపాయాలున్నాయి. అక్కడ క్రిటికల్ కేర్ ఆపరేషన్స్, ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్స్ జరుగుతున్నాయి. ఐతే గ్రామస్థాయి ప్రభుత్వ వైద్యం ఈ స్థాయిలోనైతే లేదు. ఇది మరింత సమర్థవంతంగా అందాల్సివుంది. క్షేత్రస్థాయిలో వైద్య నిపుణులు కొరతుంది. దీనికి కారణం లేకపోలేదు. వైద్యవిద్య చదివినవారు ప్రభుత్వ వైద్యునిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడానికి ఇష్టపడటం లేదు. ప్రభుత్వ వైద్యునిగా ఉద్యోగాలు చేసేవారికి మరిన్ని ఆర్థికపరమైన సౌలభ్యాలు కల్పించి వృత్తి పట్ల ఆకర్షణ పెంచాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. నర్సెస్ హెల్త్ స్టాఫ్ భర్తీని చాలినంత చేయాలి. అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ మరింత బలోపేతమోతుంది. డాక్టర్ పేషెంట్ రేషియో సగటున 1:1000 ఉండాలంటారు. 2025 నాటికి భారతదేశంలో ప్రభుత్వప్రైవేటు వైద్యసేవలలో కలిపి చూస్తే డాక్టర్ పేషెంట్ రేషియో సగటున 1:811 ఉంది. ఈనిష్పత్తి గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఉండదు. ఈనిష్పత్తి ప్రాప్తికి ప్రభుత్వ వైద్యమైతే అందదు. ఇండియాలో 2025 నాటికి ప్రభుత్వప్రైవేటు వైద్య సేవలను కలిపి చూస్తే ప్రతి1000మందికి 1.3బెడ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ వైద్యరంగం అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేదు. అన్నిప్రాంతాలకు ఒకేలా అందటం లేదు. కొండమీద ఉన్న గిరిజనానికి ఇప్పటికీ సరైన వైద్య సదుపాయాల్లేవు. రహదారులు లేని గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయి. వారు డోలీలు కట్టుకొని కొండ దిగాల్సిన పరిస్థితి ఉంది. వారిని పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అంతేకాదు కార్పొరేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం కూడా ఉంది. ●

# మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు

## నాలుగు రాష్ట్రాలలో అమలు

### డీప్‌టెక్, టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తిరంగ స్టార్టప్‌ల కోసం రూ.10వేల కోట్లతో కార్పస్

### ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ అనుమతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** నాలుగు రాష్ట్రాల్లోని 12 జిల్లాలను కవర్‌చేసేవిధంగా కేంద్ర కేబినెట్ రైల్వే మల్టీట్రాకింగ్‌ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో సుమారు 389 కిలోమీటర్ల నిడివి కలిగిన మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు అమలుకు తెస్తోంది. ప్రధాని నరేంద్రమోడి అధ్యక్షతన రిగిన ఈ కేబినెట్ భేటీలో మొత్తం ఈప్రాజెక్టు వ్యయం 18,509 కోట్లుగాను పూర్తి ప్రాజెక్టును 2030-31కల్లా పూర్తిచేయాల్సి ఉంటుందని అంచనావేసారు. 265 లక్షల పనిదినాలను కల్పిస్తాయని, ప్రయాణ సౌలభ్యం, రవాణా వ్యయం, ముడిచమురు భారం తగ్గింపు, కర్బన ఉద్గారాలు తక్కువస్థాయిలోనే ఉండటం సుస్థిర, మరింత మెరుగైన రైల్వే కార్యకలాపాలకు ఈప్రాజెక్టు దోహదంచేస్తుందన్నారు. అదేవిధంగా కేబినెట్ ట్విన్‌ట్యూబ్ టిబిఎంరోడ్డును సముద్రగర్భంలోని టన్నెల్‌లో రెండులేన్ల రోడ్డుకు అనుమతులిలిచ్చింది. బ్రహ్మపుత్ర నదీ వెంబడి రైల్వే మౌలికవసరులను పెంచుతామని అస్సాంలో మొత్తం 33.7 కిలోమీటర్లమేర ఈ ట్విన్‌ట్యూబ్ టిబిఎం రోడ్డుప్రాజెక్టుకు అనుమతి మంజూరుచేస్తున్నట్లుప్రకటించింది. ఇందుకోసం మొత్తం రూ.18,662 కోట్ల వ్యయం అవుతుం దని, అస్సాంఇంజినీరింగ్ నిర్మాణ సంస్థ ఇపిసి పద్ధతిలో నిర్మాణంపూర్తిచేస్తుంది. అదేవి ధంగా గుడెబెల్లూరు నుంచి మహబూబ్‌నగర్‌కు నాలు గులేన్ల రహదారిప్రాజెక్టును చేపడుతోంది. 80.01 కిలోమీటర్ల నిడివికలిగినీప్రాజెక్టు వ్యయం రూ.3175.08 కోట్లు అవుతుందని అంచనావేసారు. హైదరాబాద్ ఫనాజి ఆర్థిక నడవాలో ఈ రహదారి నిర్మాణం ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల 14.4లక్షల పనిదినాలు కార్మికులకు లభిస్తాయని, 17.9 లక్షల పరోక్ష ఉపాధి కూడా ఉంటుందని కేంద్రం చెప్తుతోంది. అలాగే ధమాసియా బిటాడా మోవి నర్స్‌పోర్ మాలోథా సెక్షన్లను కూడా అభివృద్ధిచేస్తోంది. నేషనల్ హైవే 56 పరిధిలోని ఈప్రాంతాల్లో నాలుగులేన్ల ప్రమాణాలతో మొత్తం రూ.4583.64 కోట్ల వ్యయంచేసనున్నది. అలాగే కేబినెట్ ఘోతి ట్రిబర్ జాపోర్, మానోర్ పాల్హార్ ఎక్ష్‌ప్రస్ కూడా అభివృద్ధిచేసేందుకు ఆమోదించింది. మొత్తం 154.635 కిలోమీటర్ల నిడివిని రూ.3320.38 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు కేంద్రకేబినెట్ సమావేశంలో వర్చించారు. ముంబయినుంచి పూణెవరకూ ఈ ప్రాజెక్టునడు స్తుంది. అలాగే స్టార్టప్ ఇండియా ఫండ్‌ఆఫ్ ఫండ్స్ 2.0కింద వెంచర్‌క్యాపిటల్ సమీకరణకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. భారత్ స్టార్టప్ ఎకోసి స్టమ్‌ను పరిపుష్టంచేయాలని, రూ.10వేలకోట్ల డీప్‌టెక్, టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తిరంగ స్టార్టప్‌లు, నత్యరహిత వృద్ధిచెందుతున్న స్టార్టప్ లకు ఈ నిధులసాయం అందుతుంది. ఇందు కోసం రూ.10వేల కోట్ల కార్పస్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు కేంద్రకేబి నెట్ ఆమోదం తెలిపింది. ఈప్రాజెక్టుల్లో భాగంగానే అసోంలో ఉన్న ప్రధాని వివిధ అభివృద్ధిపనులను ప్రారంభించారు.



# 'డార్క్‌ప్రిన్స్' తారిఖ్ రెహమాన్‌కే బంగ్లా పగ్గాలు

**ఢాకా, ఫిబ్రవరి 14:** ఒకప్పుడు విమర్శకుల చేత 'డార్క్ ప్రిన్స్'గా మాటలు పడిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) నేత తారిఖ్ రెహమాన్ ఇప్పుడు బంగ్లా పగ్గాలు చేపట్టబోతున్నారు. మరి ఆయన గెలుపు భారత్‌కు లాభమేనా? బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్, మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడే తారిఖ్. 2001-2006 మధ్య అధికారంలో ఉన్న సమయంలో రెహమాన్ కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఆయనపై అవినీతి కేసులు నమోదయ్యాయి. దీంతో అమెరికా సహా బంగ్లా విపక్షాలు ఆయన్ను 'డార్క్‌ప్రిన్స్'గా అభివర్ణిం చాయి. హసీనా అధికారంలోకి వచ్చిన తర్వాత రెహమాన్ ఓ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడు దలయ్యారు. ఆ తర్వాత అనారోగ్యానికి గురై చికిత్స కోసం 2008లో లండన్ వెళ్లారు. గతేడాది డిసెంబరులో తల్లి ఖాలిదా అనారో గ్యానికి గురవడంతో 17 యేళ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డపై అడుగుపెట్టారు. తల్లి మరణా నంతరం పార్టీ పగ్గాలు అందుకున్నారు. తాజా ఎన్నికల్లో ఘన విజయాన్ని దక్కిం చుకున్నారు.

**సానుకూలమే కానీ..**

ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సం బంధాలు దెబ్బతిన్నాయి. హసీనా గద్దె దిగడం, మైనారిటీలైన హిందువులపై బంగ్లాదేశ్‌లో దాడులు ఇరు దేశాల బంధాన్ని ఊగిసలాటలో పడేశాయి.

రెండు దేశాల మధ్య గత 18 నెలలుగా ద్వైపాక్షిక సమావేశాలు జరగలేదు. ఈ పరిణామాల వేళ ఎన్నికల్లో రెహమాన్ విజయం కీలకంగా మారింది. గతంలో రెహమాన్ తల్లి ఖాలిదా హయాంలో భారత్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండేవి. ఇప్పుడు రెహ మాన్ నేతృత్వంలో పరిస్థితి మునుపటిలా ఉం డకపోవచ్చని భావిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరు కు సహకరిస్తామని, తీస్తా నదీ జలాల సమ స్యను పరిష్కరించకుంటామని, హిందూ మైనా రిటీలకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల ముందు ఆయన హామీ ఇచ్చారు. కాబట్టి దేశ ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకుని భారత్‌తో రెహవ రాన్ దౌత్య సంబంధాలు నెరిపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఖప్రి బైపాస్‌పై రోడ్డుప్రమాదం: నలుగురు కోబ్రా కమాండోలు దుర్మరణం

**ఛత్తీస్‌గఢ్, ఫిబ్రవరి 14:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 201వ కోబ్రా బెటాలియన్‌కు చెందిన నలుగురు కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్నాడు. ధమ్తరి జిల్లాలోని ఖప్రి బైపాస్‌పై శనివారం ఆగి ఉన్న ఒక ట్రక్కును కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అర్జుని పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం, కమాండోలు జగదల్‌పూర్ నుంచి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం ట్రక్కు కిందకు దూసుకెళ్లి నుజ్జు నుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీ సులు, సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, గ్యాస్ కట్టర్ల సహాయంతో కారులో చిక్కుకున్న వారిని బయటకు తీశాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు కమాండోలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన మరో కమాండోను ధమ్తరి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి 'ఎక్స్' వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర హోంమంత్రి విజయ్ శర్మ కూడా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



### కూలిపడిన నిర్మాణంలోని మెట్రో పిల్లర్

# ఒకరు మృతి, నలుగురికి గాయాలు



**ముంబయి, ఫిబ్రవరి 14:** మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో దారుణం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఒక మెట్రో పిల్లర్ కూలింది. ఈ ఘనటలో ఒకరు మరణించగా, నలుగురు గాయపడ్డట్లు ప్రాథమిక సమాచారం. స్థానిక ములుంద్ ప్రాంతంలోని, ఎల్బీఎస్ రోడ్, జాన్స న్ అండ్ జాన్సన్ ఫ్యాక్టరీ వద్ద నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ శనివారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో కూలిపోయింది. కూలిన మెట్రో పిల్లర్ రోడ్డుపై వెళ్తున్న ఒక ఆటో రిక్షా, ఒక కారుపై పడింది. దీంతో ఈ వాహ నాల్లోని ఒకరు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ప్రమాద స్థలానికి చేరు కున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సహాయ కార్యక్రమాలు కొనసాగి స్తున్నారు. ముంబై మెట్రోపాలిటన్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్డీయే) అధి కారులు, బీఎంసీ అధికారులు, మెట్రో అధికా రులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గాయపడ్డవారికి పూర్తిస్థాయి వైద్య సహాయం అందిస్తామని అధికారులు ప్రకటించారు.

# రాహుల్‌తో రైతు సంఘాల నేతల భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పలు రైతు సంఘాల నేతలను కలి శారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన ఆయన పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు నేతలతో భేటీ అయ్యారు. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాలపై చర్చించారు. ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుఖ్‌పాల్ ఎస్ ఖైరా, హర్యానాకు చెందిన భారతీయ కిసాన్ మజ్దూర్ యూనియన్ నేత అశోక్ బల్హారా, బీకేయూ క్రాంతికారి నేత బల్దేవ్ ఎస్ జిరా, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఫ్రంట్‌కు చెందిన ఆర్ నందకుమార్ తదితరులు రాహుల్ గాంధీని కలిసిన వారిలో ఉన్నారు. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాలపై రైతు సంఘాల నేతలతో రాహుల్ గాంధీ చర్చించారు. మరోవైపు రైతు సంఘాల నేతలతో రాహుల్ గాంధీ సమావేశంపై బీజేపీ స్పందించింది. ఇది కల్పిత,కృత్రిమ భేటీఅని విమర్శించింది.

రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమని, భారత రైతు లను తప్పుదారి పట్టించే ప్రయ త్నమని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు.

# బంగ్లాదేశ్ ఎన్నికల్లో విజేతలుగా ముగ్గురు హిందూ ఎంపిలు

**ఢాకా, ఫిబ్రవరి 14:** బంగ్లాదేశ్ పార్లమెంటుకు జరి గిన సార్వత్రిక ఎన్నికల్లో ఆరుగురు హిందూమైనార్టీలు పోటీచేస్తే వారిలో నలుగురు గెలిచారు. వారిలో ముగ్గురు హిందువులు గెలిచారు. దీంతో ఆ పార్టీ మైనార్టీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లైంది. బంగ్లాదేశ్ పార్ల మెంట్‌లో హిందువులకు ప్రాతినిధ్యం దక్కింది. 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ, మిత్ర పక్షాలతో కలిసి 209 సీట్లలో విజయం సాధించింది. తారిఖ్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. బీఎన్‌పీ తరఫున ఢాకా3 స్థానం నుంచి హిందువు, సీనియర్ లీడర్ అయిన గయేశ్వర్ చంద్ర రాయ్ విజయం సాధించారు. ఆయనకు 99,163 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ఎండీ షాహినూర్ ఇస్లాంకు 83,264 ఓట్లు వచ్చాయి. ఈయన గతంలో బీఎన్‌పీ తరఫున కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మరో హిందువు, బీఎన్‌పీ వైస్ ఛైర్మన్ నితాయ్ రాయ్ చౌదురి మగుర2 స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిచారు. ఆయనకు 147,896 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ముస్తాహిద్ బిల్లాకు 117,018 ఓట్లు వచ్చాయి. రంగమతి అనే మరో స్థానం నుంచి



అడ్వకేట్ అయిన దీపెన్ దేవాన్ అనే హిందూ అభ్యర్థి 31,222 ఓట్లతో గెలుపొందారు. ఆయన తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి పహేల్ చక్మాపై గెలిచారు. చక్మాకు 21,544 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇలా గయేశ్వర్ చంద్ర రాయ్, నితాయ్ రాయ్ చౌదురి, దీపెన్ దేవాన్ అనే ముగ్గురు హిందువులు బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఈ ముగ్గురూ బీఎన్‌పీ నుంచే గెలవడం విశేషం. ఇక ప్రతిపక్షానికే పరిమితమైన జమాతే ఇస్లామీ పార్టీ మొత్తం సీట్లలో ఒకే హిందువును అభ్యర్థిగా నిలిపింది. క్రిష్ణ నంది అనే హిందువు ఖుల్నా1 స్థానం నుంచి పోటీ చేయగా, బీఎన్‌పీ అభ్యర్థి అమీర్ ఎజాజ్ ఖాన్ చేతిలో ఓడిపోయారు. బంగ్లా ఎన్నికల్లో వివిధ పార్టీలు, స్వతంత్రులు మొత్తం కలిపి 79 మంది పోటీ చేశారు.

# ఉరిశిక్షపడిన ముగ్గురు నేతలు ఎంపిలుగా విజయం

**ఢాకా, ఫిబ్రవరి 14:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో ఒకప్పుడు ఉరిశిక్ష పడి, ఆ తర్వాత నిర్దోషులుగా విడుదలైన ముగ్గురు వివాదాస్పద నేతలు ఎంపీలుగా గెలవడం అంతర్జాతీయంగా చర్చనీ యాంశమైంది. బీఎన్‌పీకి చెందిన లుత్ఫుజ్జమాన్ బాబర్, అబ్దుస్ సలాం పింటూ, జమాత్‌ఎ ఇస్లామీ నేత ఏటీఎం అజహరుల్ ఇస్లాం తాజాగా జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీలతో గెలుపొందారు. 2004లో అప్పటి ప్రధాని షేక్ హసీనా లక్ష్యంగా జరిగిన గ్రెనేడ్ దాడి కేసులో బాబర్, పింటూలకు మరణశిక్ష పడగా, 1971 విమోచన యుద్ధ సమయంలో 1200 మంది బంగ్లాదేశీయుల మరణాలకు కారణమయ్యాడన్న



ఆరోపణలు ఎదుర్కొన్న అజహరుల్ ఇస్లాంకు కూడా ఉరిశిక్ష విధించారు. అయితే, 2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం ప్రజాందోళ నలతో కూలిపోయిన తర్వాత నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత జరిగిన న్యాయ ప్రక్రియలో హైకోర్టు, సుప్రీం కోర్టులు వేర్వేరు కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పులిచ్చాయి.


# త్వరలో ఇరాన్ పాలనలో మార్పులు: ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో యుఎస్ సైన్యం ఇప్పటికే ఇరాన్‌ను చుట్టుముట్టిన విష యం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక చర్య అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఆ దేశంలోని పాలనలో మార్పు జరగడం వల్లే అక్కడి పరిస్థితులు చక్కదిద్దు కుంటాయని అదే ఉత్తమమైన విషయమని అభి ప్రాయపడ్డారు. త్వరలోనే అది కూడా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. 47 యేళ్లుగా చర్చల పేరుతో వారు మాట్లాడుతూనే ఉన్నా రని ఈలోగా ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ట్రంప్ అన్నారు. ఇకపై ఈ విష యంలో ఆలస్యం చేయదలచుకోలేదని పేర్కొ న్నారు. అయితే నూతన పాలకులను ఇరాన్ ప్రజలే ఎన్నుకుంటారన్నారు. అణు ఒప్పందంపై ప్రస్తుతం ఇరాన్‌తో జరుగు తోన్న చర్చలు విజయవంతమవుతాయని తాను భావిస్తున్నా నని కానీ అవి విఫలమైన రోజు ఇరాన్ చరిత్రలో ఓ చెడు రోజుగా నిలిచిపో తుందని ట్రంప్ పేర్కొన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగిం చాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యా హుకు సూచించినట్లు తెలిపారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమానవాహక నౌకలను ఇరాన్ వైపు తరలివస్తున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో ఏక్షణాన ఏం జరుగుతుందోనని ప శ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**ఆందోళనలు కొనసాగించండి : యువరాజు రెజా పహ్లావి:** ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లావి ప్రజలకు పిలుపు నిచ్చారు. నిరసనకారులపై ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ప్రజ లంతా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ప్రపంచ దేశాలు అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# వైద్యవిద్యలో సీటుకోసం తానే వాదనలు వినిపించి గెలిచిన విద్యార్థి



**జబల్‌పూర్, ఫిబ్రవరి 14:** వైద్య విద్యలో ప్రవేశం కోసం రెండుసార్లు నీట్ పరీక్షలో అర్హత సాధించినా, ప్రభుత్వ విధానపరమైన లోపం కారణంగా సీటు కోల్పోయిన ఓ విద్యార్థి దేశ అత్యున్నత న్యాయస్థానంలో స్వ యంగా వాదనలు వినిపించి చారిత్రాత్మక విజయం సాధించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అథర్వ చతుర్వేది పోరాటానికి స్పం దించిన సుప్రీంకోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి అతనికి ప్రొవిజనల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది. జబల్ పూర్‌కు చెందిన అథర్వ చతుర్వేది ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్) కోటా కింద రెండుసార్లు నీట్‌లో మంచి మార్కులు సాధించాడు. అయితే, మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేయకపోవడంతో అతడికి అడ్మిషన్ లభించలేదు. దీనిపై తొలుత హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపో వడంతో, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్సెల్పీ) దాఖలు చేశాడు. మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు అథర్వ ఆన్‌లైన్‌లో తన వాదనలను స్వయంగా వినిపించాడు. రాష్ట్ర ప్రభుత్వ విధాన లోపం వల్ల అర్హత ఉన్న విద్యార్థికి అన్యాయం జరగకూడదని స్పష్టం చేసిన ధర్మాసనం కేవలం 10 నిమిషాల్లోనే అతడికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ప్రైవేట్ కాలేజీలు రిజర్వేషన్ విధానాన్ని పాటిం చకపోతే, వాటికి తాళాలు వేయండి అని ఈ సందర్భంగా సీజేఐ ఘాటుగా వ్యాఖ్యానిం చారు. వారం రోజుల్లోగా 2025-26 విద్యా సంవత్సరానికి అథర్వకు ప్రొవిజనల్ అడ్మిషన్ కల్పించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎంసి), మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదే శించింది. అయితే, ఈడబ్ల్యుఎస్ కోటా కింద ఫీజుల నిర్మాణంపై ఇంకా స్పష్టత లేకపో వడంతో, అథర్వ కుటుంబానికి ఆర్థికపరమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి.

# మోడీ విదేశీ టూర్ల ఖర్చు రూ.762కోట్లు

## లోక్‌సభలో వెల్లడించిన విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధాని నరేంద్ర మోదీ గత పదేళ్లలో అంటే 2015 నుంచి 2025 వరకు ప్రధాని మోదీ విదేశీ టూర్ల కోసం సుమారు 762 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. కేంద్ర విదేశాంగ శాఖ ఈ విషయాన్ని శుక్రవారం లోక్‌సభలో వెల్లడించింది. దీనిపై ఆ శాఖ లి ఖితపూర్వక సమాధానం ఇచ్చింది. ప్రధాని విదేశీ టూర్లకు అయిన ఖర్చు వివరాలను ఆ సమా ధానంలో చెప్పింది. ప్రధాని మోదీతో పాటు వెళ్లిన ప్రతినిధుల సమాచారాన్ని కూడా రిలీజ్ చేసింది. ప్రతి ఏడాది విదేశీ ట్రిప్‌లకు అయిన ఖర్చులో తేడా కనిపించింది. 2020లో కోవిడ్ వల్ల ఆంక్షల కారణంగా ప్రధాని మోదీ ఎక్కువగా విదేశీ టూర్లకు వెళ్లలేదు. కానీ 2021 నుంచి మళ్లీ విదేశీ పర్యటనలకు అయ్యే ఖర్చు పెరు గుతూ పోయింది.2024 నుంచి సగటున ఏడాది ఖర్చు వందకోట్లు దాటింది. 2025లో సుమారు 175 కోట్లు విదేశీ పర్యటనలకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. యూరోప్, అమెరికా, ఆఫ్రికా, ఈస్ట్ ఆసియా లాంటి ప్రదేశాలకు వెళ్లడం వల్ల ప్రధాని ట్రిప్ ఖర్చులుపెరిగాయి. విదేశీ పర్యటనల సమ యంలో ప్రధానిని ఆదేశం ఓ అతిథిగా ఆహ్వా నిస్తుంది. ఆదేశమే ఆతిథ్యం ఖర్చులు భరిస్తుంది. అయితేభారతీయ ప్రతినిధులకు, భద్రతా ఏర్పా ట్లకు, మీడియా బృందానికి, లాజిస్టిక్ సపోర్టు ఖర్చులన్నీ ఇండియానే భరించాల్సి ఉంటుంది.

# సంక్షిప్తంగా..

## సరిహద్దుల్లో హెరాయిన్ జారవిడిచిన పాక్ డ్రోన్లు




**కథువా, ఫిబ్రవరి 14:** భారత్‌పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఆర్ఎస్ పురా సెక్టార్ ప్రాంతంలో రూ.40 కోట్లకు పైగా విలువైన 6.5 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ వీటిని జారవిడిచినట్లు అనుమానిస్తున్నారు. రాత్రివేళల్లో అనుమానిత డ్రోన్ కదలికలను స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు స్థానికులు వారికి తెలిపారు. దీంతో పోలీసులు బీఎస్ఎఫ్ దళాలతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేశారు. స్థానిక పొలాల్లో పెద్ద ఎత్తున హెరాయిన్‌ను గుర్తించారు. దాని మొత్తం విలువ రూ.40 కోట్లకు పైగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిపై కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఐటి కొలువులకు ముప్పు తెస్తున్న కృత్రిమమేధ

**ముంబయి, ఫిబ్రవరి 14:** భారత ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను మార్పులకు కారణమవుతోంది. ఒకవైపు ఉత్పాదకత పెంచడానికి కంపెనీలు ఏఐని వేగంగా అమలు చేస్తుంటే, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలకు ముప్పు ఏర్పడుతోంది. ఈ ఏడాది ఏఐ ఆటోమేషన్ కారణంగా 10,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి. ఏఐ టూల్స్ వాడకంపై నైపుణ్యం పెంచుకోవాలని, లేదంటే పోటీలో వెనుకబడిపోతారని గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగులకు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. పనితీరు సమీక్షల్లో కూడా ఏఐ వినియోగాన్ని ఒక కొలమానంగా పరిగణిస్తున్నట్టుతెలుస్తోంది. ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుం డటంతో, తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ పని చేయగలుగుతున్నామని కంపెనీలు భావిస్తున్నాయి.

## సమస్తిపూర్‌లో పకడ్వా వివాహ్ సంచలనం



**సమస్తిపూర్; ఫిబ్రవరి 14:** బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో పకడ్వా వివాహ్ (వరుడిని కిడ్నాప్ చేసి చేసే పెళ్లి) మరోసారి కలకలం రేపింది. పోలీసు ఉద్యోగానికి సిద్ధమవుతున్న నితీశ్ కుమార్ (22) అనే యువకుడిని అపహరించి, మత్తు మందు ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. బాధితుడు రహస్యంగా తీసిన వీడియో వైరల్ కావడంతో, పోలీసులు అతడిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పటోరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జోడి పోఖర్ గ్రామ నివాసి అయిన నితీశ్ కుమార్, ఫిబ్రవరి 7న లైబ్రరీకి వెళ్తుండగా కిడ్నాప్‌కు గురయ్యాడు. అనంతరం అతడికి మత్తు మందు ఇచ్చి, మొర్వా గ్రామంలోని ఓ ఆలయంలో లక్ష్మీ కుమారి అనే యువతితో బలవంతంగా పెళ్లి జరిపించారు. బందీగా ఉన్న సమయంలో నితీశ్ తీసిన వీడియో అతడి కుటుంబ సభ్యులకు చేరడంతో, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## అమెరికాలో కర్ణాటక విద్యార్థి అదృశ్యం

**బెంగళూరు, ఫిబ్రవరి 14:** అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మరో భార తీయ విద్యార్థి అదృశ్యం కావడం ఆందోళన కలిగిస్తోంది. కాలిఫోర్నియాలోని ప్రతిష్ఠాత్మక బర్కిలీ విశ్వవిద్యాలయంలో (యూసీ బర్కిలీ) చదువుతున్న సాకేత్ శ్రీనివాసయ్య (22) అనే విద్యార్థి కనిపించకుండా పోయాడు. కర్ణాటకకు చెందిన సాకేత్, ఈ నెల 10వ తేదీ నుంచి కనిపించడం లేదని స్థానిక అధికారులు తెలిపారు. ఐఐటీమద్రాస్‌లో బీటెక్ పూర్తి చేసిన సాకేత్, ప్రస్తుతం యూసీ బర్కిలీలో కెమికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నాడు. బర్కిలీ పోలీసులు అతడిని మిస్సింగ్ పర్సన్‌గా ప్రకటించి, గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘట నపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది.స్థానిక అధికారులతోనూ నిరం తరం సంప్రదింపులు జరుపుతున్నామని ఒక ప్రకటనలో తెలిపింది.

## ఖలిస్తానీ వేర్పాటువాది పన్నూన్ హత్యకు కుట్ర నిజమే

**మన్‌హట్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో ఖలిస్థానీ వేర్పాటువాది గుర్ పత్వంత్ సింగ్ పన్నూన్ హత్యకు కుట్ర పన్నిన కేసులో ప్రధాన నిందితుడు, భారత జాతీయుడైన నిఖిల్ గుప్తా (54) తన నేరాన్ని అం గీకరించాడు. న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పన్నూన్‌ను హత్య చేసేందుకు నిఖిల్ గుప్తా లక్ష డాలర్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. 15,000 డాలర్లు అడ్వాన్స్‌గా కూడా చెల్లించాడు.గుప్తా సంప్రదించిన వ్యక్తి అమెరికా అధికారులకు సమాచారం అందించే వ్యక్తి కాగా, హంతకుడిగా నటించింది ఓ అండర్ కవర్ ఏజెంట్ కావడంతో ఈ కుట్ర భగ్నమైంది.

# దేశంలోని తొలి హైవే ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యం



**గువాహతి, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం అసోం పర్యటనలో కీలక పరి ణామం చోటుచేసుకుంది. దిబ్రుగఢ్‌లోని దేశంలో మొట్టమొదటి హైవే ఎమర్జెన్సీ ల్యాం డింగ్ ఫెసిలిటీ (ఇఎల్ఎఫ్)ను ప్రధాని మోడీ ప్రారం భించారు. వైమానికదళ సైనిక రవాణా విమానం (సి-130జె సూపర్ హెర్క్యులస్)ను సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎగువ అసోంలోని ఒక హైవే స్ట్రిప్‌లో నిర్మించిన ఈ సౌకర్యం, అత్యవసర పరి స్థితుల్లో యుద్ధ విమానాలు, రవాణా విమా నాలు, హెలికాప్టర్లకు ప్రత్యా మ్నాయ ల్యాండింగ్ సైట్‌గా రక్షణ శాఖ ఉపయోగించనుంది. ఈ అత్యవసర ల్యాండింగ్ సౌకర్యం ఈశాన్య భారతదేశం రక్షణ, వ్యూహాత్మక సంసిద్ధలతో ఒక ముఖ్యమైన దశగా పరిగణిస్తున్నారు. అత్యవసర ల్యాండింగ్ సౌకర్యం అనేది సాధారణంగా వాహ నాలకు సేవలందించే హైవే స్ట్రిప్. కానీ అవస రమైతే విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం రన్‌వేగా మార్చవచ్చు.దిబ్రూగఢ్ ఇఎల్ఎఫ్ ఎగువ అసోంలోఉంది. ఇది భారతదేశం-చైనా సరిహ ద్దుకు చాలా దగ్గరగా ఉంటుంది. చైనాతో ఉన్న ఎల్ఎసి కేవలం 240కిలోమీటర్ల దూరంలో ఉంది.ఈ నేపథ్యంలోనే మోరన్‌లో అత్యవసర ల్యాండింగ్‌సౌకర్యం (ఇఎల్ఎఫ్)ను,రూ. 5,500 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు.దాబువా ఎయిర్‌ఫీల్డ్‌లో ప్రధానికి అసోంగవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్య మంత్రి హిమంత బిశ్వశర్మ స్వాగతం పలికారు.

## బాధ్యతాయుత వ్యక్తులుగా

# తీర్చిదిద్దే విద్య

### కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

### కమనీయంగా ఆక్స్‌ఫర్డ్ కిల్కారీ భారత్ పండుగల వేడుక



ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ కిల్కారీ వేడుకల్లో ప్రసంగిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విద్య విద్యార్థులను నాగరిక బాధ్యతాయుత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల, భూగర్భశాఖల మంత్రి డా. వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలిత కళాతోరణంలో కన్నులపండువగా కిల్కారీ అనే రంగుల థీమ్‌తో నిర్వహించిన వార్షికోత్సవ భారత పండుగల ఆనందోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జి.వివేక్ గౌరవ అతిథులు ఏవీఎస్.శిరీష, కౌసర్ సయీద్, పాఠశాల డీన్ రమాంజుల, డైరెక్టర్ ప్రార్థనా మణికొండ, ప్రిన్సిపాల్ రేఖారావు, ఫాతిమా కాజిమ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి కిల్కారీ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించి ప్రసంగించారు. కిల్కారీ పిల్లల్లో థీమ్ నవ్వులు, అమాయకత్వం, ఆనందాన్ని ప్రతిబింబించి మన సంస్కృతి, సృజనాత్మకతల సమ్మేళనంగా నిలిచిందన్నారు. విద్య విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంచి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా తయారు చేస్తుందన్నారు. అయితే పిల్లల్లో క్రమశిక్షణ చాలా అవసరమని విజయానికి అదే పునాదని, క్రమశిక్షణ లేనిదే జీవితంలో ముందుకుసాగలేరని, తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ 45 సంవత్సరాల విద్యాసేవలను ప్రశంసించారు. కిల్కారీ శీర్షిక కింద భారతీయ పండుగలను ప్రతిబింబపజేస్తూ వివిధ ఋతువుల్లోని పండుగల నుండి దీపాల వెలుగుల వరకూ చిన్నారుల ప్రతీ నృత్యం ఒక సాంస్కృతిక వేడుకను తలపించింది.



మాజీ సిఎం దామోదరం సంజీవయ్య సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపి విహెచ్, చిత్రంలో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నిజాయితీకి, విలువలకు మారుపేరుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నిలిచారని మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. ఆయన జీవితాన్ని నేటితరం ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని సూచిం చారు. దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా సంజీవయ్య పార్క్‌లోని ఆయన సమాధి వద్ద మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు మోతె రోహిత్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆయనకు అవకాశం కల్పించిందన్నారు. ఎపిలోని కర్నూలులో దామోదరం సంజీవయ్య పుట్టి పెరిగిన చోట స్మృతివనం నిర్మించాలని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు విహెచ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలకు ఆయన పేరు గుర్తుండిపోయేలా కర్నూల్ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో స్మృతివనం కోసం కోటి రూపాయలను పవన్‌కల్యాణ్ ప్రకటించారని.. ఇప్పుడు అధికారంలో కూటమి ప్రభుత్వం ఉన్నందున ఇచ్చిన హామీ మేరకు స్మృతివనం నిర్మించి కర్నూల్ జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని విహెచ్ కోరారు. కాగా, అంతకుముందు అసెంబ్లీ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి విహెచ్ నివాళులర్పించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయం సాధించిన బిసిలు

### ఇది వారి చైతన్యానికి నాంది: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బిసిలు భారీ సంఖ్యలో విజయం సాధించి రికార్డు సృష్టించారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చెప్పారు. ప్రభుత్వం చట్టబద్ధంగా 28 స్థానాలు కేటాయిస్తే బిసిలు అదనంగా మరో 25 జనరల్‌స్థానాల్లో పోటీ చేసి మొత్తం 53 శాతం మున్సిపల్ పదవులు సాధించారని ఆయన తెలిపారు. బిసిలకు అన్యాయం చేయాలని అడుగడుగున కుట్రలు చేశారని, కాని బిసిలు ఒక్కటై తిరిగబడి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారని ఆయన చెప్పారు. ఇకముందు జరిగే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు పెంచే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బిసిల రిజర్వేషన్‌లకు సంబంధించిన కేసు హైకోర్టులో కొనసాగుతున్నదని కేసు బలంగా ఉందని గెలుస్తామన్నారు. ఈ దఫా కేసు గెలవడానికి సిఎం సీనియర్ న్యాయవాదులను నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్‌కు ఆదరణ: జావేద్ లతీఫ్



జావేద్ లతీఫ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కృతజ్ఞతలు తెలిపింది. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు, కార్పొరేటర్ అభ్య ర్థులతో పాటు అన్ని పార్టీల అభ్యర్థులకు ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్ అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ పాలనలో భాగమవుతున్న ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు ఇది గొప్ప బాధ్యత అని గుర్తు చేసారు. దివంగత నేత సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక బాధ్యతతో తమ మున్సిపాలిటీలలో పరిశుభ్రమైన తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థ నిర్వహణ, కాలుష్య నియంత్రణ, వీధిదీపాలు, పేదలకు గృహాలు, మౌళిక వసతులు వంటి స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి ఉత్తమ ప్రజాప్రతి నిధులుగా గుర్తింపు పొందాలని జావేద్ లతీఫ్ ఆకాంక్షించారు.

# క్యాంపు రాజకీయాలకు కాంగ్రెస్ తెర

### బిఆర్ఎస్, స్వతంత్రులను లాక్కునేందుకు ఆఫర్లు

### కాంగ్రెస్.. బిఆర్ఎస్‌తో కార్పొరేషన్ కైవసం దిశగా

### ప్రస్తుత పరిణామాలతో మారుతున్న రాజకీయాలు

**కొత్తగూడెం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ఎన్నిక మరింత ఉత్కంఠ భరితంగా మారింది. మిత్రులుగా శాసనసభ ఎన్నికల్లో పనిచేసిన కాంగ్రెస్ సిపిఐ మధ్య పొత్తు లేకపోవడంతో పంచాయతీ ఎన్నికల నుండి వేరువేరుగా బరిలో నిలుస్తున్నారు. దీంతో కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు పార్టీలకు సమానంగా సీట్లు రావడంతో కొట్టడం కార్పొరేషన్ మేయర్ ఏ పార్టీకి పరిస్థితి మరింత ఉత్కంఠ భరితంగా మారింది. దీంతో కచ్చితంగా తాము మేయర్ పదవిని చేజిక్కించుకోవాలని ఉద్దేశంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా క్యాంపు రాజకీయాలకు జర లేపినట్లు తెలుస్తోంది అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీతోపాటు స్పందన అభ్యర్థులను కూడా తమ వైపు తిప్పుకొని తమ క్యాడర్ను పెంచుకొని ఖచ్చితంగా తొలి మేయర్ స్థానాన్ని అధికార పార్టీ చేజిక్కించుకునేలా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రస్తుత రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

**క్యాంపు రాజకీయాలకు తెరలేపిన కాంగ్రెస్**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెం కార్పొరేషన్ లో గట్టి ఎదురు దెబ్బ తగిలింది సిపిఐ కి 22 స్థానాలు కాంగ్రెస్కు 22 స్థానాలు రావడంతో ఈ రెండు పార్టీల మధ్య సరైన సోదర భావం లోపించడంతో ఎవరికివారు మేయర్ స్థానాన్ని కైవసం చేస్తున్నందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. నేపథ్యంలోని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాంపు రాజకీయాలకు తెలియలేరు ఆరు స్థానాల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులతో పాటు నిర్మిస్తానాల్లో గెలిచిన టిఆర్ఎస్ అభ్యర్థులను తమ వైపు తిప్పికొనేందుకు భారీగా ఆఫర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాగైనా సరే విశ్వ ప్రయత్నాలు చేసే నా కచ్చితంగా కొత్తగూడెం మేయర్ స్థానాన్ని తామే దక్కించుకోవాలని ఉద్దేశంతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుత పరిణామాలతో మారుతున్న రాజకీయాలు**

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో చోటు చేసుకున్న పరిణామాలతో రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పనిచేస్తున్న కాంగ్రెస్ సిపిఐలు స్థానిక సంస్థల ఎన్నికల్లో విడిపోయాయి సిపిఐ అడిగినట్లు సీట్లు కేటాయించకపోవడంతో కాంగ్రెస్తో పొత్తు వద్దనుకున్న సిపిఐ ఒంటరిగా బరిలో నిలిచింది కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐ కు సమాన స్థానాలు రావడంతో ఈ రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అనే వార్ మొదలైంది దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని కార్పొరేషన్ చేసుకునేదిశగా పావులు కదుపుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ విసురుతున్న పాచికల్లో స్వర్ణ అభ్యర్థులు టిఆర్ఎస్ అభ్యర్థులను కైవసం చేసుకుని ఎలాగైనా మేయర్ స్థానాన్ని దక్కించుకోవాలని చూస్తోంది దీంతో రాజకీయ సమీకరణాల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకుంటారో ఆ నిర్ణయం మేరకే తాము పని చేస్తామంటూ స్థానిక అధికార పార్టీ నాయకులు చెప్తున్నారు. ఏది ఏమైనా సరే రాష్ట్రంలో అధికారంలో ఉన్న తామే కొత్తగూడం కార్పొరేషన్ మేయర్ స్టానాన్ని దక్కించుకోవాలని ఉద్దేశంతోనే నాయకులు పనిచేస్తున్నట్లు స్పష్టమవుతుంది.

## జూనియర్ డాక్టర్ల పెండింగ్ స్టైపెండ్ బకాయిలు విడుదల

### రూ. 19 కోట్లు విడుదల చేసిన సర్కార్

### జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్ల పెండింగ్ స్టైపెండ్‌లను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రూ. 19 కోట్ల స్టైపెండ్ బకాయిలను రాష్ట్ర సర్కార్ విడుదల చేసింది. స్టైపెండ్ బకాయిలను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం (టిజెయుడిఎ) కృతజ్ఞతలు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న స్టైపెండ్ బకాయి లను విడుదల చేసినందుకు జూడా అధ్యక్షుడు డాక్టర్ ఐజాక్ న్యూటన్, జనరల్ సెక్రటరీ డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్, ప్యానెల్ సభ్యులందరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ప్రకటించారు. బకాయిలను విడుదల చేయించి నందుకు మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం జూడాలు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

బకాయిల విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ వైద్యులకు ప్రస్తుతం పెండింగ్ స్టైపెండ్, బకాయి చెల్లింపులు లేవని ఐజాన్ న్యూటన్ తెలిపారు. జూనియర్ వైద్యుల ప్రయోజనాల కోసం, ప్రజారోగ్య సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా పనిచేస్తూ, నిరంతర సహకారానికి అసోసియేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. బకాయి బిల్లులను శుక్రవారం రాత్రి సమీక్షించి ఆమోదించడంతో శనివారం జూనియర్ డాక్టర్ల ఖాతాలకు వారి సాధారణ స్టైపెండ్‌లతోపాటు జమ చేశారని తెలిపారు. 2023, 2024 పోస్ట్ గ్రాడ్యుయేట్ బ్యాచ్‌లు సహా జూనియర్ డాక్టర్లకు రూ. 19కోట్ల పెండింగ్ బకాయిలు విడుదలైనట్టు తెలిపారు. సీనియర్ రెసిడెంట్లు కూడా వారి గౌరవవేతనాన్ని అందుకున్నారు. జనవరి 2025 నుండి జూన్ 2025 కాలానికి జీవో నం. 90 ప్రకారం స్టైపెండ్ సవరణకు అనుగుణంగా 2019, 2020 బ్యాచ్‌ల నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు, సీనియర్ రెసిడెంట్లు, హౌస్‌సర్జన్లు, సూపర్‌స్పెషాలిటీ పోస్ట్‌గ్రాడ్యుయేట్లకు బకాయిలు జమ చేయబడ్డాయని ప్రకటించారు. స్టైపెండ్ బకాయిల కోసం జూన్ నుండి అనేకసార్లు జూడా



తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం బకాయిలను విడుదల చేసిందన్నారు. 2021 బ్యాచ్ నుండి ఎండి పూర్తి చేసి ప్రస్తుతం సీనియర్ రెసిడెన్సీలుగా పని చేస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు వారి బకాయిలను పొం దారని, ఇటీవల ఎండి పూర్తి చేసి సీనియర్ రెసిడెన్సీలో చేరిన 2022 బ్యాచ్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు కూడా వారి బకాయిలను పొందారన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. శివుడు బోధించిన తత్వం–త్యాగం, సహనం, సమతా భావం, సేవతో.. ఆ మహాదేవుని కృపతోమన రాష్ట్రం శాంతి, సౌఖ్యాలతో వికసించాలని, ప్రజల జీవితాల్లో వెలుగు నిండాలని ఆకాంక్షి స్తున్నానని శనివారం ప్రకటనలో తెలిపారు. ఉపవాసాలు, అభిషేకాలు, జాగరణలతో శివ భక్తులు ఈ పవిత్ర రాత్రిని గడుపుతున్న వేళ, ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, ఆర్థిక స్థిరత్వం, మానసిక ప్రశాంతత కలగాలని శివయ్యను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. ప్రత్యేకంగా ధర్మపురి ప్రజలకుశివుని ఆశీర్వాదంతో మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, యువతకు అవకాశాలు, రైతులకు సుభిక్షం లభించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## 17 నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

### ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి విద్యార్థులకు ఎల్లుండి(మంగళవారం) నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 24 వరకు పరీక్షలకు కొనసాగనున్నాయి. మార్చి 14 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగించనున్నారు. ఈ నెల 17న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకండ్ లాంగ్వేజ్, 19న థర్డ్ లాంగ్వేజ్, 20న గణితం పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 21న ఫిజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు, ఈ నెల 23న బయాలాజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ నెల 24న సోషల్ స్టడీస్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. మార్చి 14 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు సుమారు 5.06 లక్షల మంది విద్యార్థులు ఫీజును చెల్లించినట్టు అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో రాజకీయ పార్టీల రహస్య ప్రేమికులు ఎవరు?

### వాలంటైన్స్‌డే వేళ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య మీమ్స్ విడియోల వార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** మున్సిపల్ ఎన్నికల వేళ విచిత్రమైన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. సాధారణంగా వాలటైన్స్ డే సందర్భంగా లవర్స్ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కానీ శనివారంనాడు తెలంగాణలో మాత్రం రాజకీయ పార్టీలు వాలంటైన్ విషెస్ చెప్పుకున్నాయి. మరో 48 గంటల్లో కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ తరహా పోస్టులు, వీడియోలు సోషల్ మీడియాను ముంచెత్తడం హాట్ టాపిగ్‌గా మారింది. శనివారం ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు వాలంటైన్స్ డే శుభాకాంక్షలు అంటూ తన ప్రసంగం ప్రారంభించారు. కరీంనగర్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లీస్ కలిసి మేయర్ పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ సోషల్ మీడియా మరో అడుగు ముందుకేసి కమలం, గులాబీ పువ్వులు లవ్వాడుకుంటున్నట్లు వీడియోను క్రియేట్ చేసి హ్యాపీ వాలంటైన్స్‌డే అంటూ ఓ వీడియోను రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. బిఆర్ఎస్ సోషల్ మీడియా ఏకంగా కాంగ్రెస్, బిజెపి లవర్స్ అంటూ క్రియేట్ చేసే ప్రయత్నం చేసింది. తెలంగాణలో ఎన్నో సంవత్సరాలుగా రహస్య ప్రేమికులుగా ఉంటూ వస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లకు వాలంటైన్స్ డే శుభాకాంక్షలు, 6 గ్యారంటీలు అమలు చేయకపోయినా కాంగ్రెస్‌ను బిజెపి ప్రశ్నించదు. తెలంగాణకు కేంద్రం నిధులు ఇవ్వకపోయినా బిజెపిని కాంగ్రెస్ నిలదీయదు. ఇది కదా అసలైన ఫెవికాల్ బంధం అంటూ రాసుకొచ్చింది.



సమావేశంలో ప్రసంగిస్తున్న బాలగోని బాల్‌రాజ్‌గౌడ్

## బిసిలకు 70 మున్సిపల్ ఛైర్మన్‌లు, 4 కార్పొరేషన్లకు మేయర్లను నియమించాలి

### బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** బిసిలకు 70 మున్సిపల్ ఛైర్మన్‌లు, 4 కార్పొరేషన్‌లకు మేయర్లుగా నియమించాలని తెలంగాణ బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అగ్రవర్ణ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి బిసిలకు మోసం చేశాయని ఆరోపించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిసిల ద్రోహి పార్టీ అని ధ్వజమెత్తారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తే ఆ రిజర్వేషన్‌లు దక్కనీయకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోర్టుకు వెళ్లి బిసిలను అవమానించారని ఆరోపించారు. తమకు హక్కులను కాదంటే పోరాడతామని, ఇది ప్రజాస్వామ్య డిమాండ్ అన్నారు. మూడు పార్టీలు ఒక్కటై బిసిలను అణిచివేసేందుకు కుట్ర పన్నాయని, భవిష్యత్‌లో ఆ పార్టీలకు రాజకీయ మనుగడ లేకుండా చేస్తామన్నారు. మున్సి పల్ ఎన్నికల్లో బిసిలు 57 శాతం విజయంతో తమ రాజకీయ శక్తిని నిరూపించారని చెప్పారు. సమావేశంలో ఫ్రంట్ నాయకులు అంబాల నారాయణగౌడ్, అయిలి వెంకన్నగౌడ్, ఎస్.దుర్గయ్యగౌడ్, యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, బైరీ శేఖర్, నాగభూషణం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి 20 వరకు నిజామాబాద్‌లో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు

### మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర మహాసభల గోడపత్రికను సంఘం నేతలు శనివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 18, 19, 20 తేదీలలో నిజామాబాదు పట్టణంలో జరగనున్నాయని తెలిపారు. విద్యను హక్కుగా సాధించేందుకు, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేసే మహాసభలుగా ఇవి నిలవనున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై చర్చించి, పోరాటాలకు సన్నద్ధమవ్వడానికి, రాష్ట్రంలో పెరుగుతున్న ఫీజులు, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, నిరుద్యోగ సమస్య, హాస్టల్ సౌకర్యాల లోపాలు, ప్రభుత్వ విద్యా సంస్థల నిర్లక్ష్యం వంటి అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్టు తెలిపారు. విద్యను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాట కార్యాచరణను ఈ మహాసభలు ప్రకటించనున్నాయన్నారు. 750మంది విద్యార్థి ప్రతినిధులు మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్, వంశీ వర్ధన్ రెడ్డి, పవన్, అనిల్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శి ఉదయ్, లెనిన్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొని ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్

### డిజిపి శివధర్‌రెడ్డి సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలో మున్సిపల్ ఎన్ని కల విధుల్లో పాల్గొని తిరిగివస్తున్న కానిస్టేబుల్ మరణించడంపై డిజిపి శివధర్‌రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. నల్లగొండ జిల్లా చందనపల్లి పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ షేక్ తయూబ్ మరణిం చడం తనను కలచి వేసిందని, పోలీసు శాఖ ఒక యువ కానిస్టేబుల్‌ను పోగొట్టుకోవడం బాధగా వుందని డిజిపి ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి డిజిపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## ఒత్తిడి, భయంతో ఐఐటి విద్యార్థుల ఆత్మహత్యలు

### ఐదేళ్లలో ఆత్మహత్యకు పాల్పడిన 65 మంది

### రెండేళ్లలోనే 28 మంది మృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** విద్యార్థులు వార్షిక పరీక్షలు, పోటీ పరీక్షలతోపాటు ఉన్నత చదువులను చదవలేక ఒత్తిడి, భయంతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు ఎస్ఎస్‌సి నుంచి మొదలుకొంటునే ఇంజనీరింగ్, మెడిసిన్, ఐఐటీ వరకు ఉంటున్నాయి. ఈ మధ్య కాలంలో వైద్య విద్య, ఐఐటీల్లో చేరిన విద్యార్థులు పరీక్షల భయంతో, విద్యను కొనసాగించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. గత ఐదేళ్లల్లో కేవలం ఐఐటీల్లోని విద్యార్థులే 65 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిల్లో గత రెండేళ్లల్లోనే 28 మంది మరణించడం మరీ ఆందోళనకలిగిస్తుంది. తమ పిల్లలు ఐఐటీ, మెడిసిన్ వంటి ఉన్నత విద్యలో చేరారు.. తమ పేరుతెచ్చిపెడతారని తల్లిదండ్రులు భావిస్తుంటే.. ఉన్నత విద్యలో చేరిన విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేకపోవడంతోపాటు ఇతర కారణాల రీత్యా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీలు, మెడికల్ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం అటు తల్లిదండ్రుతోపాటు ప్రభుత్వాలను కలవరపెడుతున్నాయి. ఇంజనీరింగ్ విద్యాసంస్థలైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఐఐటీకాన్పూర్‌లో ఎర్త్ సైన్సెస్ విభాగానికి చెందిన పీహెచ్‌డీ స్కాలర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ విద్యాసంస్థలో రెండేళ్ల కాలంలో 8వ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలవరానికి గురి చేస్తుంది.

దేశ వ్యాప్తంగా 2021 జనవరి నుంచి 2025 డిసెంబరు వరకు ఐదేళ్ల కాలంలో ఐఐటీల్లో ఏకంగా 65 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని గ్లోబల్ ఐఐటీ అలుమ్నీ సపోర్టు గ్రూప్ ప్రకటించింది. గత రెండేళ్లలోనే 28 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు రికార్డయిందని వెల్లడించింది. ఆత్మహత్య చేసుకుంటున్న వారిలో అండర్ గ్రాడ్యుయేట్(యుజి) విద్యార్థులతోపాటు పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ), పీహెచ్‌డి విద్యార్థులు కూడా ఉన్నారని ప్రకటించింది. విద్యార్థుల మరణాలకు వ్యక్తిగత సమస్యలు, చదువుల ఒత్తిడే కారణమని అధికారులు చెబుతుండగా.... విద్యార్థి సంఘాలు, ఐఐటీ పూర్వ విద్యార్థుల సంఘాలు మాత్రం అవే కారణాలు కావని ఇతర కారణాలు కూడా ఉన్నాయని వాదిస్తున్నాయి.

విద్యార్థుల ఆత్మ హత్యలకు ఉన్నత విద్యాసంస్థలు అవలంభిస్తున్న కఠిన మూల్యాంకన వ్యవస్థలు, తీవ్ర పోటీ, సామాజిక ఒంటరితనంతో పాటు కొన్ని సందర్భాల్లో కులం, భాష ఆధారంగా చూపే వివక్ష కూడా ఆత్మహత్యలకు కారణమవుతోందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఐఐటీ, మెడిసిన్ చదివే విద్యార్థులే కాకుండా సాధారణంగా ఆత్మహత్యలకు పాల్పడే వారి మానసిక సమస్య లు పరిష్కరిస్తే కొంతమేరకు ఆత్మహత్యలను నివారించడానికి అవకాశం ఉంటుందని మానసిక వ్యాధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం, ర్యాంకులు, మార్కులను ప్రోత్సహించకుండా ఉండేలాగా విధానాలు రూపొందిస్తే మరిన్ని ఆత్మహత్యలను నివారించడానికి అవకాశాలుంటాయని విద్యార్థి సంఘాలు అంటున్నాయి.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో సామాజిక న్యాయం పాటించాలి

### కౌన్సిలర్‌గా బిసిలైతే.. చైర్మన్‌లుగా అగ్రకులాలకు ఇస్తే ఊరుకోం : బిసి జెఎసి చైర్మన్ జాజుల

**హైదరాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 16న జరగనున్న 116 మునిపల్ చైర్మన్‌లు, ఏడు కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో అన్ని పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్‌లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీచేసి మొత్తంగా 60 శాతం మంది కౌన్సిలర్లుగా విజయం సాధించారని ఇది బీసీల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ 85 మున్సిపాలిటీలలో, బిఆర్ఎస్ పార్టీ 15 మున్సిపాలిటీలలో, బిజెపి 2, ఎంఐఎం ఒకటి అందులో 14 విజయం సాధించారని, కాంగ్రెస్ బీసీలకు 60 మున్సిపల్ చైర్మన్‌లుగా, బిఆర్ఎస్ 10 చైర్మన్లుగా, బీసీలకు అవకాశం కల్పించాలని అలాగే 7 మేయర్ ఎంపికలలో బీసీలకు నాలుగు మేయర్ స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రకారం మేయర్‌లుగా, మున్సిపల్ చైర్మన్‌లుగా, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఉన్నచోట బీసీలకు వైస్‌చైర్మన్, డిప్యూటీ మేయర్‌గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని సామాజిక న్యాయం పాటించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అత్తాపూర్‌లో అడ్వొకేట్ దారుణహత్య

### మీసేవ సెంటర్‌లో ఉండగా కత్తులతో దుండగుల దాడి

**హైదరాబాద్ (అత్తాపూర్) ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మహిళా న్యాయవాది స్వప్న హత్య ఘటన మరవకముందే తాజాగా మరో అడ్వొకేట్‌ను దారుణంగా హతమార్చిన ఘటన అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వి కేర్ ఆన్‌లైన్ మీసేవ సెంటర్‌లో అడ్వొకేట్ మహమ్మద్ ఖాదిర్‌ను దుండగులు కత్తులతో పలుమార్లు పొడిచి అత్యంత దారుణంగా హతమార్చారు. దీంతో తీవ్రరక్తస్రావంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ సిఐ నాగేశ్వర్‌రావు, రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఏసిపి శ్రీనివాస్ వెల్లడించారు. అత్తాపూర్ పరిధిలోని చింతల్‌మెట్ ప్రాంతంలోని వి కేర్ ఆన్‌లైన్ మీసేవ సెంటర్‌లో అడ్వొకేట్ మహమ్మద్ ఖాదిర్ ఉండగా ఒక్కసారిగా కొందరు దుండగులు చొరబడి కత్తులు, కర్రలతో దాడిచేసి హతమార్చి పరారయ్యారని తెలిపారు. అయితే అడ్వొకేట్ మహమ్మద్ ఖాదిర్ రెండోపెళ్లి చేసుకోవడంతో కొంత కాలంగా ఇంట్లో తగాదాలు నడుస్తున్నాయని ఈ క్రమంలో కోపం పెంచుకున్న బామ్మర్దులైన మొదటి భార్య తమ్ముళ్లు శనివారం మధ్యాహ్నం బావ మహమ్మద్ ఖాదిర్ మీసేవ సెంటర్‌లో ఉండగా హత్య చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిపారు. ఘటన స్థలాంలో సేకరించిన ఆధారాలతో నిందితులపై కేసు నమోదుచేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



మహమ్మద్ ఖాదిర్

## నరవణె పుస్తకం వివాదంతో నిబంధనల్లో మార్పు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రచించిన ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంకీలక నిర్ణయం తీసుకుంటున్నది. మిలిటరీ అధికారులు, అత్యున్నత పదవుల్లోని వ్యక్తులకు సంబంధించిన పుస్తకాల విషయంలో కేంద్రం కొత్త నిబంధనలు తీసుకురావాలని భావిస్తోంది. ప్రస్తుతం పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది పుస్తకాలు రాయడానికి, ప్రచురించడానికి 20 సంవత్సరాల కూలింగ్ ఆఫ్ పీరియడ్ మార్గదర్శకాలను ప్రవేశపెట్టడాన్ని కేంద్రం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఆయా అధికారులు పదవుల నుంచి రిటైర్ అయిన తర్వాత ఇరవై సంవత్సరాల వరకు వారి పుస్తకాలు పబ్లిష్ కాకుండా తప్పనిసరిగా ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. ఇటీవల జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చించారని ఆంగ్ల మీడియాలో వార్తలు వచ్చాయి. సీనియర్ సైనిక అధికారులతో సహా ఉన్నత పదవులు నిర్వహించిన వారు సున్నితమైన అంశాలపై పుస్తకాలు రాయడానికి తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధనను తీసుకురావాలని ఎక్కువ మంది మంత్రులు సమర్థించారని తెలుస్తోంది. అయితే ఇది కేబినెట్ అధికారిక అజెండాలో భాగం కాలేదని, సాధారణ చర్చగా సాగిందని పేర్కొన్నారు.



ప్రమాదానికి గురైన క్రూయిజర్

## కల్వర్టును ఢీకొన్న క్రూయిజర్

### దంపతులు సహా ముగ్గురు మృతి

### ఏడుగురికి తీవ్రగాయాలు

**ఉర్కొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** డ్రైవర్ అజాగ్రత, నిద్రమత్తు, అతివేగం కారణంగా చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కర్ణాటక భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన ఉర్కొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి సమీపంలో శనివారం తెల్లవారుజామున జడ్చర్ల-కోదాడ ప్రధాన జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం, విజయపురి (బీజాపూర్) జిల్లా, తాళికోట ప్రాంతానికి చెందిన సుమారు 20 మంది భక్తులు రెండు క్రూయిజర్ వాహనాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలమల్లికార్జునస్వామి దర్శనం కోసం శుక్రవారం రాత్రి బయలు దేరారు. తిమ్మన్నపల్లి గ్రామ సమీపంలోకి రాగానే కెఏ28ఎన్8746 నెంబరు గల క్రూయిజర్ వాహన డ్రైవర్ నిద్రమత్తులో అతివేగంగా కల్వర్టును బలంగా ఢీకొట్టడంతో రాంరెడ్డి దేశాయ్ (50), మేఘ దేశాయ్ (45), మహాదేవి (65) అక్కడికక్కడే మృతి చెందగా బసన్నగౌడ, మల్లమ్మ, శివమన్యం, రాములుగౌడ, నీలమ్మ, బసప్ప, రాము (డ్రైవర్)కు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. గాయపడిన వారిని మెరుగైన వైద్య సేవల కోసం యెన్నం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

**పోలీసుల సేవలు భేష్..**

రోడ్డుప్రమాదం జరిగిందనే విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి సిఐ నాగార్జున సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని జెసిబి సహాయంతో మృతదేహాలను, క్షతగాత్రులను బయటకు తీశారు. ప్రమాద ఘటనలో సీఐ ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన చర్యలకు మండల ప్రజలు, ప్రయాణికులు సిఐ నాగార్జున, ఎస్ఐ కృష్ణదేవ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



దారుసలాంలో జరిగిన ఎఐఎంఐఎం పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ఎంఐఎం శాసన సభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం పార్టీ శాసన సభ్యులు,ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు

## దారుసలాంలో ఘనంగా ఎఐఎంఐఎం 68వ వ్యవస్థాపక దినోత్సవం

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎఐఎంఐఎం పార్టీ 68వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం రాత్రి దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో జరిగింది. ఎంఐఎం అధినేత,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పార్టీ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం శాసన సభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ,చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ,ఎమ్మెల్సీలుతో పాటు బిహార్‌కు చెందిన ఎంఐఎం పార్టీ శాసన సభ్యులు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భారీగా నకిలీ ఔషధాలు పట్టివేత

### పారాసిటమాల్, జింక్, అజిత్రోమైసిన్ టాబ్లెట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భారీగా నకిలీ ఔషధాలు పట్టుబడ్డాయి. వీటి విలువ రెండు కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. బిహార్‌లోని గయాలో పట్టుబడిన నకిలీ పారాసిటమాల్ ట్యాబ్లెట్లపై విచారణ చేసిన బిహార్ పోలీసులకు ఢిల్లీలో కల్తీ ఔషధాల బండారం రట్టయ్యింది. వివరాలు ఇలావున్నాయి. బిహార్‌లోని గయా జిల్లాలో కొన్ని రోజుల క్రితం నకిలీ పారాసిటమా ల్ ట్యాబ్లెట్లు పట్టుబడ్డాయి. అర్ధ రూపాయి విలువచేసే పారాసిటమాల్ ట్యాబ్లెట్లకు నకిలీ మాత్రలు రావడం ఏమిటనే దానిపై పోలీసులు ఆరా తీయ గా ఈ మాత్రలు నకిలీవి కావని, వీటిని అమ్ముతున్న మెడికల్ షాప్ యజమాని దబాయించాడు. దీంతో పోలీసులు లోతుగా విచారించగా ఆ మెడి కల్ షాపులో అమ్ముతున్న పారాసిటమాల్ ట్యాబ్లెట్లు నకిలీవేనని, దాని యజమాని చెబుతున్నది అబద్ధమని స్థానిక వైద్య విభాగం తేల్చడంతో వెంటనే అక్కడ లభ్యమైన పారాసిటమాల్ ట్యా బ్లెట్లను జప్తుచేసి, సదరు మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. అనంతరం అతన్ని విచారించగా ఈ నకిలీ ఔషధం ఢిల్లీలో తయారవు తున్నట్లు, దీంతోపాటు మరిన్ని నకిలీ మందులు అక్కడ తయారవు తున్నట్లు అతను చెప్పాడు. దీంతో బిహార్ పోలీ సులు శనివారం ఉదయం ఢిల్లీలోని ఓ రహస్య ప్రాంతంపై దాడిచేశారు. ఈ సందర్భంగా 27 కిలోల నకిలీ పారాసిటమాల్ మాత్రలు, లక్షా 19 వేల 800 నకిలీ జింక్ మా త్రలు, 42,480 అజిత్రోమైసిన్ (గొంతునొప్పికి వాడే యాంటి బయాటిక్) మాత్రలు, 444 డిలోనా ఆక్వాఅంపుల్స్ (యాంటి బయాటిక్ ఇంజక్ష న్లు)తోపాటు వీటి తయారీకి వాడే యంత్రాలను, నిలువ వుం చేందుకు వాడే ప్లాస్టిక్ డ్రమ్ములను పోలీసులు జప్తు చేశారు. ఈ దాడుల్లో బిహార్ పోలీసులతోపాటు ఢిల్లీ యాంటి నార్కోటిక్ ఫోర్స్ విభాగం పాల్గొంది. ఈ సందర్భంగా నకిలీ ఔషధాల తయారీ కేంద్రం నిర్వాహకుడు అరుణ్ (59)తో పాటు బిహార్‌లో దీని ఏజెంట్ తన్మీష్ సహతొమ్మిది మందిని అరెస్టు చేశారు. కాగా ఇటువంటి నకిలీ ఔషధాల తయారీ రాకెట్ కొద్ది రోజుల క్రితం పాట్నాలో రట్టయ్యింది. రెండు ఘటనలకు సంబంధం వుందని పోలీసులు భావిస్తూ ఆ దిశగా విచారిస్తున్నారు.



ఢిల్లీలో భారీగా పట్టుబడిన నకిలీ పారాసిటమాల్, జింక్, అజిత్రోమైసిన్ టా బ్లెట్లు, వాటిని నిలువచేసే సామాగ్రి.

# బంజారాహిల్స్‌లో దేశీ కుక్కపిల్లల దత్తత మేళా



దత్తత తీసుకున్న పప్పీలతో ఆనందాన్ని పంచుకుంటున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క తదితరులు

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దేశీ కుక్కపిల్లలను దత్తత తీసుకుని వీధి జీవితం నుంచి రక్షి ంచాలని మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఎంపీ రేణుక చౌదరీ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బి ఎ హీరో - అడాప్ట్ డోంట్ షాప్ నినాదంతో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి రెడ్డి నేషనల్ పార్క్‌లో దేశీ కుక్కపిల్లల దత్తత మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ రేణుకా చౌదరిలు ప్రారంభించారు. దత్తతకు సిద్ధంగా ఉంచిన కుక్కపిల్లలను పరిశీలించి, ముందుకు వచ్చిన నగర వాసులకు పప్పీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కలు పూర్వకాలం నుంచి మనుషులకు నమ్మకమైన మిత్రులుగా ఉన్నాయని తెలిపారు. దేశీ కుక్కపిల్లలు వీధుల్లో తిరగకుండా ఉండాలంటే ప్రజలు వాటిని దత్తత తీసుకుని తమ ఇళ్లలో కుటుంబ సభ్యుల్లా ఆదరించాలని సూచించారు. దత్తత తీసుకున్న వారు కుక్కపిల్లలకు తప్పని సరిగా వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయించాలని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఇలాంటి దత్తత మేళాలు నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు.

వాలెంటైన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ మేళాలో డీ-వార్మింగ్ చేసి, వ్యాక్సిన్ వేసిన సుమారు 50 దేశీ కుక్కపిల్లలను ప్రదర్శించారు. వీటిలో 30 పప్పీలను నగర ప్రజలు దత్తత తీసుకున్నారు. పప్పీలంటే ఇష్టపడే పలువురు ఈ మేళాకు హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రేమకు ప్రతీకగా భావించే వాలెంటైన్స్ డే రోజున నిర్వహించిన ఈ కార్యక్రమం మానవులు-పప్పీల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ప్రతిరూపంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీ రేణుకా చౌదరి రెండు కుక్కపిల్లలను దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌అఫీషియో ఓటుపై స్పష్టతనిచ్చిన రాష్ట్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎక్స్‌అఫీషియో ఓటుపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు నియోజకవర్గ పరిధిలో ఎక్స్‌అఫీషియో ఓటు వినియోగించుకోవడం వివరణ ఇచ్చింది. ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ నియోజకవర్గ పరిధిలోని ఏదైనా ఒక మున్సిపాలిటీలో ఎక్స్‌అఫీషియో ఓటు వినియోగించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అదే ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు మాత్రం తమకు ఓటు ఉన్న మున్సిపాలిటీలోనే ఎక్స్‌అఫీషియో ఓటు వినియోగించుకోవాలని సూచించింది. హైకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం ఆర్డర్ జారీ చేసింది. అర్హతలేని సభ్యులకు ఓటు హక్కు ఉండదు, అర్హత లేకుండా వేసిన ఓటు చెల్లదని ఎన్నికల్ కమిషన్ తెలిపింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల మేరకు 36 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఈ క్రమంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్రులతో పాటు ఎక్స్‌అఫీషియో ఓటు కీలకంగా మారింది. ఇక, ఈ నెల 16వ తేదీన మున్సిపల్ చైర్‌పర్సన్, కార్పొరేషన్ మేయర్ల ఎన్నిక జరగనుంది.



# తోక పార్టీలకే బిఆర్ఎస్ తోక పార్టీగా మారింది

### 'కాళేశ్వరం'పై కూనంనేని ఆరోపణలను కెటిఆర్ ఒప్పుకున్నట్లేనా?

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానం టోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండి పడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చి దిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడే మంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్ అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు.

'జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని కవిత హెచ్చరించారు. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోంద న్నారు. కరీంనగర్ కార్పొ రేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కవిత ధన్యవాదాలు తెలిపారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్ ఈసారి 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణ లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు



శనివారం మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## కివీస్‌పై అలవోకగా విజయం సాధించిన సఫారీలు

### ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 14:** దక్షిణాఫ్రికా గతసీజన్‌లో రన్నరప్‌గా సరిపెట్టుకున్నా ఈసారి దుమ్మురేపుతున్నది. తమ ఆటకు తిరుగులేదని చెపుతూ లీగ్ దశలో బలమైన న్యూజిలాండ్‌ను చిత్తు చేసి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(86 నాటౌట్) అర్ధ శతకంతో కదం తొక్కగా కివీస్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అంతకుముందు మార్కో జాన్సెన్(4-40) సంచలన స్పెల్‌తో రెండొందలకు పైగా కొట్టేలా కనిపించిన బ్లాక్ క్యాప్స్‌ను 175కే కట్టడి చేసింది సఫారీ జట్టు. వరుసగా మూడో విక్టరీతో సూపర్ 8కు చేరువైంది మర్క్‌రమ్ బృందం. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జోరు కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో అలవోకగా గెలుపొందిన సఫారీ జట్టు ఈసారి ఫేవరెట్ న్యూజిలాండ్‌ను మట్టికరిపించింది. ప్రత్యర్థి నిర్దేశించిన భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(86 నాటౌట్) తొలి ఓవర్ నుంచే దంచేశాడు. క్వింటన్ డికాక్(20), రియాన్ రికెల్టన్(21)తో కలిసి కివీస్ బౌల్లను చెడుగుడు ఆడుకున్న మర్క్‌రమ్ అర్ధశతకంతో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. పెర్గూసన్ వేసిన 18వ ఓవర్ మొదటి బంతినే డేవిడ్ మిల్లర్(24 నాటౌట్) సిక్సర్‌గా మలచగా 7 వికెట్ల తేడాతో ప్రొటిస్ టీమ్ జయభేరి మోగించింది. అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు న్యూజిలాండ్‌ను అద్భుతంగా కట్టడి చేశారు. భీకర ఫామ్‌లో ఉన్న కివీస్ ఓపెనర్లను పడగొట్టిన మార్కో జాన్సెన్(4-40)ప్రత్యర్థిని పవర్ ప్లేలోనే కష్టాల్లోకి నెట్టాడు. ఒత్తిడిలోనూ సాధికారిక ఇన్నింగ్స్‌తో చెలరేగిన మార్కో చాప్‌మన్(48) స్కోర్‌బోర్డును ఉరికించాడు. డారిల్ మిచెల్(32)తో 74 రన్స్ జోడించిన చాప్‌మన్ చివరిలో జేమ్స్ నీషమ్(23 నాటౌట్)ల మెరుపులతో బ్లాక్ క్యాప్స్ 175 పరుగుల చేసింది. కాగా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మార్కో జాన్‌సెన్ ఎంపికయ్యాడు. 40 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు.

## మహాశివరాత్రి సందర్భంగా కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత, కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సహనానికి, త్యాగానికి ప్రతీకగా, సృష్టి లయకారుడైన ఉమా మహేశ్వరుడు హిందూ మత భక్తులచేత నిత్య పూజలందుకుంటారని తెలిపారు. భక్తి శ్రద్ధలతో కొలిస్తే చాలు సామాన్య భక్తుల కోరికలూ తీర్చే భోళా శంకరునిగా భారతీయ ఆధ్యాత్మిక సామాజిక జీవనంలో పరమశివునిది ప్రత్యేక స్థానం అన్నారు. ప్రాణికోటిని రక్షి స్తూ ,సృష్టి మనుగడకోసం గరళాన్ని మింగిన మహా త్యాగి,ఆది యోగి, గరళకంఠుడు ఆ పరమేశ్వరుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు సుఖశాంతులు ప్రసాదించి, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని, దేవ దేవుడైన ఆ చంద్రశేఖరుడిని కెసిఆర్ ప్రార్థించారు.

# రూ.53,752 కోట్లతో ఎపి వ్యవసాయ బడ్జెట్

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు అన్నారు.తద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా రైతన్న మీ కోసంఖి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ ను రూ.53,752 కోట్ల రూపాయల అంచనాలతో మంత్రి అచ్చెన్నాయుడు శాసన సభలో ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయ శాఖకు రూ.12,152 కోట్లు, సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు రూ.14,276 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.1,123 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, మార్కెటింగ్ శాఖకు రూ.515 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,121 కోట్లు, మత్స్యశాఖకు రూ.523 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. బడ్జెట్‌లో వ్యవసాయం నీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణనిధి రూ.500కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. వీబీ జీ రామ్ జీ రూ.8,365 కోట్లు, గృహనిర్మాణం (పట్టణగ్రామీణ) రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.4,000 కోట్లు, జల జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, రీ ప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ రూ.2,144 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ రూ.955 కోట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.838 కోట్లు కేటాయించారు. అన్నం ప్రసాదించే రైతన్నలకు వందనాలు అంటూ మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగాన్ని ప్రారంభించారు.

# పథకాల సక్రమ అమలుతోపాటు సేవ వ్యవస్థను పటిష్టం చేయాలి

### కార్మిక, ఉపాధి, గనుల శాఖల ప్రీ-బడ్జెట్‌పై సమీక్షించిన మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** కార్మిక, ఉపాధి, గనుల శాఖల మంత్రి జి.వివేక్ వెంకటస్వామి శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ప్రీ-బడ్జెట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక వ్యయం, అమల్లో ఉన్న పథకాలు, బడ్జెట్ కేటాయిం పులు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన నిధుల వివరాలను ఆయన సమీక్షి ంచారు.రాబోయే ఆర్థిక సంవత్సరానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అమల్లో ఉన్న పథకాలను సక్రమంగా అమలు చేయడంతో పాటు సేవ వ్యవస్థను పటిష్టంగా మార్చాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్మికుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వివేక్ వెంకటస్వామి సూచించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ద్వారా యువతకు నాణ్యమైన శిక్షణ అందించడం, ఐటీఐల్లో ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ అందించడం, ఈఎస్ఐసీ (ఈఎస్ఐసి) పరిధిలో ఉన్న బీమా దారులకు (ఐపిఎస్) మెరుగైన వైద్య సేవలు అందించడం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని అన్నారు.ఈఎస్ఐసీ ద్వారా రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులపై కచ్చితంగా ఫాలోఅప్ చేయాలని, బడ్జెట్ అవసరాలు మరియు వ్యయ అంచనాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సేవల మెరుగుదలే శాఖల ముఖ్య లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు.నిధుల కొరత కారణంగా ఏ పథకం గానీ, బీమా దారులకు అందించే సేవలు గానీ నిలిచిపోకూడదని మంత్రి స్పష్టంచేశారు. అవసరమైన నిధుల వివరాలను ముందుగానే తెలియజేయాలని, తాను ఆర్థిక శాఖ మంత్రి, ముఖ్యమంత్రితో సమన్వయం చేసి నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. టామ్‌కామ్ (టిఓఎంసిఓఎం) ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలపై మాట్లాడుతూ, విదేశీ నియామకాల పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విదేశీ ఉపాధి అవకాశాలు లక్ష్యానుసారం అమలు కావాలని సూచించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల పనితీరు, బడ్జెట్ వినియోగం, శిక్షణ పొందిన యువత సంఖ్య, ప్లేస్‌మెంట్ గణాంకాలపై పూర్తి స్థాయి విశ్లేషణ చేయాలని ఉపాధి మరియు శిక్షణ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇప్పటికే స్థాపించిన తిగిద్బి ఫలితాలు స్పష్టంగా కనబడితే టాటా వంటి సంస్థలు మరింతగా ముందుకు వచ్చి సహకరించే అవకాశ ముందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానా కిషోర్, ఉపాధి మరియు శిక్షణ విభాగం డైరెక్టర్ కాంతి వెస్లీ, ఫ్యాక్టరీల డైరెక్టర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొని, ఆర్థిక సవాళ్లు, శాఖ అవసరాలు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత కార్యక్రమాలపై మంత్రికి వివరించారు.



శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

## మద్యం కుంభకోణంలో మరో కేసు నమోదు చేసిన సిఐడి

**విజయవాడ, ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో మరో కేసు సీఐడీ నమోదు చేసింది.ఈ కేసు దర్యాప్తు బాధ్యత సిట్‌కు అప్పగించింది. ఈ కేసుపై హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో సూత్ర ధారుల నిగ్గు తేల్చాలని సిట్ ఆదేశించింది.మద్యం రవాణాలో మహా దోపిడీ జరిగిందని కేసు నమోదు ఒక్కో బాక్స్ రవాణా ఛార్జి రూ.13 నుంచి రూ.34కు పెంపు రూ.200 నుంచి రూ.400 కోట్లు కొల్లగొట్టినట్లు అభియోగం టెండర్ దక్కించుకున్న కెసిరెడ్డి బినామీ కంపెనీ 10న కేసు నమోదు చేసిన సీఐడీ ఐపీసీలోని 420, 409, 468, 471, 120(బి) సెక్షన్లతో కేసు నమోదు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111, 212, 217, 317 కింద పలువురిపై సీఐడీ కేసు సిట్‌కు విచారణ బాధ్యత అప్పగిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రభుత్వం తరపున శివయ్యకు పట్టువస్త్రాలు


శివయ్యకు పట్టు వస్త్రాలను అందిస్తున్న మంత్రి ఆనం తదితరులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భోళాశంకరునికి శనివారం ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి అందించారు. శాసనసభ సమావేశాలు, బడ్జెట్‌సమావేశం ఉన్నా ధార్మికతకు ప్రాధాన్యత ఇచ్చే నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో అందించినట్లు మంత్రి ఆనం నారాయణరెడ్డి వివరించారు. ఆలయం వద్దకు మంత్రి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి ప్రోటోకాల్ ఎఇఒ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం ఏర్పాటు చేసారు.అక్కడ నుంచి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో నాయకులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందించేందుకు కదలిలారు. ఊరేగింపుగా రాగా అలంకార మండపం వద్ద మంత్రి నుంచి ఆలయప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ పట్టు వస్త్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో అభిషేక ప్రధాన గురుకుల్, డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ డాక్టర్ అచ్చితా గురుకుల్,నిరంజన్ రాజేష్,సురేష్‌లు తట్టలను తీసుకున్నారు. మంత్రితోపాటు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు,ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,ధర్మకర్తల మండలి సభ్యులు,తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో భాగస్వాములుకండి

## విద్యార్థులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** చట్ట సభలు ఎలా పనిచేస్తాయి? ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి? అనే అంశాలపై విద్యార్థులు శుక్రవారం అసెంబ్లీలో స్వయంగా వీక్షించారు. సుమారు 200 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించి, సభా వ్యవహారాలను ప్రత్యక్షంగా తిలకించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, మాజీ మంత్రి. ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు విరామం సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్లి వారిని పలకరించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు అనంతరం వారితో గ్రూప్ ఫోటోలు దిగారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకునేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడిందని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ చొరవ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ప్రేరణతో ఈ బడ్జెట్ సమావేశాలను వీక్షించ దానికివిద్యార్థులకు అను మతిని ఇచ్చామని ఏపీ స్పీకరు అయ్యన్న పాత్రు డు వెల్లడించారు, ఈ విషయంలో భారీ స్థాయి లో పాఠశాలల నుంచి స్పందన లభిస్తుం దన్నా రు. ఒక్కో స్కూల్ నుంచి 20 మంది విద్యార్థులకు అసెంబ్లీ గ్యాలరీలోకి అనుమతిస్తు న్నట్లు తెలిపారు. వారు అసెంబ్లీ సమావేశాలు పరిశీలించిన తరువాత వారితో తాను డిప్యూటీ స్పీకరు రఘురామ ఫోటో దిగుతున్నామని వివరించారు.అయితే అంత బాగుందిగాని. పెద్ద అయ్యాక ఏమవుతారని వారిని ప్రశ్నిస్తే రాజకీయ నాయకులు అవుతా మంటున్నారని.వారి నుంచి పోటీకి సిద్ధంగా ఉండాలని స్పీకరు చలోక్తులు విసిరారు. సీఎం చంద్ర బాబు, డీసీఎం పవన్ కల్యాణ్ పడి,పడి నవ్వారు తరువాత స్పీకరు అసెంబ్లీని 17కి వాయిదా వేసినట్లు వెల్లడించారు.


విద్యార్థులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి. ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు

## సంక్షేమం, ఉపాధి, ఉద్యోగ, పారిశ్రామికీకరణ మహిళాభివృద్ధికి పెద్దపీట

### - హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** సంక్షేమం ఉద్యోగ ఉపాధి పారిశ్రామికీకరణ మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రంలో కొనసాగు తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం కౌన్సిల్ చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌ను మంత్రి అనిత సభలో వివరించారు. ఉదయం 11.30గంటలకు బడ్జెట్ విషయాలను 50నిమిషాల పాటు చదివి వివరాలు వెల్లడించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టి బడ్జెట్ సారాంశాన్ని సభ్యులకు వివరించారు.అనంతరం శాసనమండలిని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

## 'అప్పన్న' వాంగ్మూలమే నిజాలు వెల్లడించిందా?

### - ఇడి ఫోకస్ ఆర్థికలావాదేవీలపైనేనా! - ప్రీమియర్ అగ్రిపుడ్స్‌ముడుపులు ఎవరి ఖాతాలో?

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** సిబిఐ సిట్ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా కేసులో ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ (ఇడి)అప్పన్న వాంగ్మూలమే కీలకంగా ఆధారాలు పట్టించే దిశగా కదులుతున్నారనేది సమాచారం. ఈ వ్యవహారంలో 2022లోనే ప్రీమియర్ అగ్రిపుడ్స్‌నిర్వాహకుల నుండి భారీ మొత్తంలో ముడుపులు అప్పన్న ఖాతాకు చేరాయనేది ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇడి ఆ కోణంలో ప్రధానంగా ఆర్థికలావాదేవీలపైనే దృష్టి సారించి ఎవరెవరి ఖాతాల్లోకి నగదు లావాదేవీలు చేరాయనేది తేల్చేపనిలో నిమగ్నమవడంతో దోషుల గుండెల్లో రైళ్ళుపరిగెడుతున్నాయి. ఇంకా ఒక్కోరకంగా కొందరు తమ వాదనలు వినిపిస్తుండటంతో చివరగా ఇడి లెక్కలు తేల్చితే అసలు దోషులు ఎవరనేది గుట్టువీడనుందని టిటిడి వర్గాల్లో జోరుగా చర్చ మొదలైంది. తిరుమల లడ్డూల తయారీకి సంబంధించి నెయ్యిసరఫరాలో 2019 నుండి 2024 సంవత్సరం వరకు భారీగా కుట్రలు జరిగాయనేది ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు తేల్చిన ఆధారాలు.అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్ధమైందని, అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే ఆ డైరీ నుండి కిలోకు 25రూపాయలు కమీషన్ ఇవ్వాలని చిన్నఅప్పన్న డిమాండ్ చేసినట్లు సిట్ నివేదికలు. అప్పట్లో ఈ వ్యవహారం బెడిసికొట్టడంతో ఆ డైరీపై అనర్హత వేటువేసేలా అరెస్టయిన జిఎంపై అప్పన్న ఒత్తిడి చేశాడనేది సిట్ కీలకంగా రాబట్టిన సమాచారం. ఆయన ఒత్తిడితోనే బోలేబాబా కాంట్రాక్ట్ రద్దయ్యి నెల్లూరుజిల్లాలోని ప్రీమియర్ అగ్రిపుడ్స్ యాజమాన్యం తెరపైకి వచ్చిందని సమాచారం. దీంతో



కిలో నెయ్యి సరఫరాకు 138 రూపాయలు ఎక్కువగా టెండర్ దక్కించుకుని అప్పన్నకు 50లక్షలు రూపాయలు ముడుపులుగా ఇచ్చిందని సిట్ అధికారులు ఆధారాలతో తేల్చారు. 50లక్షలు ఆయన నుండి ఎవరికి చేరిందనేది ఇప్పుడు ఇడి తేల్చాల్సిన సంగతి. ఒక పథకం ప్రకారమే నెయ్యిసరఫరాలో కల్తీకూడా జరిగిందనేది సిట్ ఆధారాలు రాబట్టి నివేదిక అందించింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో 36మంది దోషుల్లో కొందరు పాత్రధారులను అరెస్ట్ చేసిన సిబిఐ సిట్ టిటిడి అధికారులవైపు కూడా నేరాన్ని పేర్కొంది. ఇడి తేల్చే గుట్టుతో సూత్రధారుల్ని వెల్లడించనుందనేది హాట్‌టాఫిక్‌గా ఉంది. 2024లో 10లక్షల కిలోల నెయ్యిసరషరాకు ఏఆర్ డైరీకి 2024 మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది గతంలోనే టిటిడి అధికారులు సిట్‌కు అందించిన సమాచారం. ఈ పాపంలో ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వ వినయ్‌కాంత్‌చావ్డాలతో బాటు కొందరు ఉద్యోగులను అరెస్టుచేసిన విషయం విదితమే. కల్తీనెయ్యికి సహకరించిన సూత్రధారులను తేల్చాలని సిబిఐ ఆదేశించడంతో ఇడి రంగప్రవేశం చేసింది.

## ఎర్రచందనం ముద్దాయిలపై పిడి

**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవినుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ విభాగం ఉక్కుపాదం మోపుతోంది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో ముద్దాయిలు కర్నాటక కు చెందిన సయ్యద్ ఫైరోజ్ అనేఫైరోజ్ ఎలియాస్ సయ్యద్ (38), చిత్తూరు జిల్లాకు చెందిన రాజశేఖర్ అనే రాజా బాబు (33)లపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బారాయుడు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అధ్వర్యంలో అదనపు ఎస్పీ జె. కులశేఖర్ ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ ముద్దాయిలపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలుతో నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

# తిరుమల సమాచారం

## కల్పవృక్ష వాహనంపై కపిలేశ్వరుడు

**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం కపిలేశ్వర స్వామి కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.స్వామివారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మకి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.రాత్రి అశ్వవాహనంపై ఆదిదేవుడు ఊరేగారు.



## 'తిరుమలగిరి' రాయునకు శోభారాజు సంకీర్తనా సేవ

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో అపరభక్తురాలు, గాయని పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు బృందం శనివారం సాయంత్రం శ్రీవారిని వేడుకుంటూ ఆలపించిన సంకీర్తనలు భక్తులను భక్తిభావంలో ఓలలాడించింది. రెండవశనివారం సాయంత్రం "సహస్ర దీపాలంకరణ" సేవా కార్యక్రమంలో డాక్టర్ శోభా రాజు బృందం వేంకటేశ్వర స్వామికి సంకీర్తనా కైంకర్యం చేశారు. తొలుతగా "అన్నమయ్య గాయత్రి" మంత్రంతో ప్రారంభించి "సర్వం విష్ణు మయంబను""తిరుమలగిరి రాయా" రెండు అన్నమయ్య కీర్తనలను ఆమె శిష్యులు వాసంతి, సాయి గాయిత్రి తేజస్విని కలిసి ఆలపించారు. కార్యక్రమానికి వాయిద్య సహకారం కీబోర్డ్ కళ్యాణ్, తబలా మంజూ అందించారు. అనంతరం ఆలయ పండితుల ఆశిర్వచనంతో డాక్టర్ శోభారాజుకి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల,పిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీనటుడు నరేశ్, సతీమణి పవిత్ర కుటుంబం, నవాబ్ కేఫ్ చిత్రం బృందం నటుడు శివ కందుకూరి, నటి తేజు అశ్విని, దర్శ కుడు ప్రమోద్ హార్షతో కలిసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భవిష్యత్తుపై నమ్మకం పెంచిన బడ్జెట్


### రాష్ట్ర గృహనిర్మాణ మంత్రి పార్థసారథి



**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం వారసత్వంగా వదిలిపెట్టిన రూ.10లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమిస్తూ అభివృద్ధి సంక్షేమం,రైతు భరోసాకు ప్రాధాన్యత ఇచ్చిన 2026-27బడ్జెట్‌ను స్వాగతించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ సారథ్యంలో ప్రతి సంవత్సరం ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకుంటూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా భవిషత్తుపై నమ్మకం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో 4.41శాతంగా ఉన్న రెవెన్యూ లోటు ఇప్పుడు 1.11శాతానికి తగ్గించడం,ద్రవ్యలోటు 3.84శాతానికి నియంత్రించడం రాష్ట్ర ఆర్థిక పురోగతికి స్పష్టమైన సూచికలని మంత్రి వివరించారు.మూల ధన్య వ్యయం విషయంలో గత ప్రభుత్వం రూ.27,000కోట్లు మాత్రమే ఖర్చు చేయగా,ఈ బడ్జెట్‌లో రూ.48,697కోట్లు ప్రతిపాదించడం రోడ్లు,నీటి పారుదల ప్రాజెక్టులు,పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణానికి పెద్ద ఊతమిస్తుందన్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,868కోట్లు విలువైన పనులకు పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.గృహనిర్మాణ రంగానికి రూ.6,250కోట్లుకేటాయించడం ద్వారా ఇల్లులేని ప్రతి పేదవారికి ఇంటి స్థలంతో సహా ఇల్లు నిర్మించే ముఖ్యమంత్రి లక్ష్యం సాకారమవుతోందని మంత్రి పార్ధసారథి వివరించారు.

## ప్రత్యర్థి రాజకీయ పక్షం విమర్శలను అదే రీతిలో తిప్పికొట్టండి : మంత్రి నారా లోకేష్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్ష వైకాపా చేస్తున్న అడ్డగోలు విమర్శలపై ఇక ఆత్మరక్షణ ధోరణి వద్దని ఎదురు దాడి చేద్దామని మంత్రి నారా లోకేశ్ సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీకు సూచించారు. శాసనసభలోని తెదేపా శాసనసభాపక్ష కార్యాలయంలో వారితో లోకేశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. శాసనమండలిలో వైకాపా సభ్యుల వ్యవహారశైలి, వారికి మంత్రులు దీటుగా బదులివ్వడాన్ని ప్రస్తావిస్తూ ఈసారి మంత్రుల టీమ్‌వర్క్ బాగుంది. ఇప్పటి వరకు విపక్షం మనపై విమర్శలు చేస్తుంటే డిఫెన్స్ ఆడుతూ వాటికి సమాధానమిస్తున్నాం. ఇకపై గేరుమార్చి మనమే అఫెన్స్ ఆడదాం అని సూచించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని వైకాపా ఎంత సర్వనాశనం చేసిందన్నది ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలన్నారు. ఇందులో మంత్రులు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి. జిల్లాల్లో ఎక్కువ సమయం వెచ్చిస్తూ ఎమ్మెల్యేలు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచాలి అని పేర్కొన్నారు. ఈసారి పార్టీకి ఎక్కువ సమయం కేటాయిస్తున్నాను. ఎన్నిముఖ్యమైన పనులున్నా ఆ విషయంలో రాజీ పడటం లేదు. మంత్రులూ అదే రీతిలో పనిచేయాలి అని సూచించారు. యలమంచిలి నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ బ్లూజెట్‌కు ఈ నెల 28న శంకుస్థాపన చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఒక వ్యక్తి ఆ సంస్థలో పనిచేస్తున్నారని, బ్లూజెట్ విస్తరణ ఆలోచనలో ఉందని ఆయన తనకు సందేశం పంపితే వెంటనే ఆ కంపెనీతో మాట్లాడి రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటు చేసేలా ఒప్పించామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన తెదేపా మద్దతుదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెలాఖరులోపు సమావేశమవుతారని తెలిపారు.



## హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబ

**(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి అమ్మ వార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసి ఊరేగింపుకు పంపారు. ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఒ డిబాపిరెడ్డి మొదటి పూజలు జరిపి ఊరేగింపుకు సిద్ధం చేసారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సారి ఉత్సవాలు ప్రత్యేక వాయిద్యాలతో ఆకట్టుకున్నాయి. అక్కడ నుంచి వాహనాల మండపంలోకి తెచ్చి వాహనాలపై ప్రతిష్టించి పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమా వీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో ఉభయదారులు, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ వెంకటస్వామి, ఆలయపర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, దఫేదార్లు రాజ హాజంయ్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో సమయపాలనతో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.

## ఎపిని ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చుతాం

### - మీడియా పాయింట్‌లో మంత్రి కందుల దుర్గేష్

### న- పర్యాటక, సాంస్కృతిక రంగాలకు రూ.439 కోట్లు కేటాయింపుపై హర్షం

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని ఆ శాఖా మంత్రి కందుల దుర్గష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన 202627 ఆర్థిక బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు బడ్జెట్‌లో రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడుకు, టెక్నాలజీలో అద్భుతాలు సృష్టించిన మంత్రి నారాలోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇది సమగ్రమైన బడ్జెట్ అని రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చి పురోగమన దిశలో వెళ్తున్న బడ్జెట్ గా మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 202429 నూతన పర్యాటక పాలసీ రావడం, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యా టక రంగ ప్రగతికి తాము గడిచిన ఏడాదిన్నర కాలంలో వివిధ రాష్ట్రాల్లో రోడ్ షోలు, రీజినల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లు నిర్వహించి 117 ఎంవో యూల ద్వారా రూ. 20,088 కోట్ల పెట్టుబడు లను ఆకర్షించామన్నారు. తద్వారా సుమారు 1,22, 637 ఉద్యోగ అవకా శాలకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6,681 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ బడ్జెట్ గడిచిన ఏడాదిన్న కాలంలో వస్తోన్న విప్లవాత్మక సంస్కరణలకు ఒక రూపం ఇచ్చే బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ల సహకారం అద్భుతంగా ఉందని.. ఇప్పటికే 8 ప్రాజెక్టులకు రూ. 428 కోట్ల కేంద్ర గ్రాంట్ లభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. పర్యాటకాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారా మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం లో పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా విశాఖ పట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. భక్తులు చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించేలా 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని ఒక బ్రాండ్ గా మార్చేందుకు, ఇన్ బౌండ్ టూరిస్ట్ ల సంఖ్య పెంచాలన్న ఉద్దేశంతో విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, అరకు ఉత్సవ్, గండికోట ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంట ఏడాది పొడవునా నిర్వహిస్తున్నామన్నారు.



## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏడవ రోజైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించారు. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిగాయి.అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేశారు. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్ర హోమం, చండీహోమం, కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించారు. విధముగా ఈ సాయం కాలం ప్రదోష కాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించారు. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను ఆలయం వెలుపలకు తోడుకొని వచ్చి గంగాధర మండపం నుంచి పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు చేశారు.

## అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలి

### - ఆర్‌పిఎఫ్ ఐజి అరోమా సింగ్ ఠాకూర్



**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధిరైల్వే**రక్షకదళం విభాగం విధుల నిర్వహణలో అప్రమత్తత పాటించడంతో పాటు అత్యవసర పరిస్థితులకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆర్‌పిఎఫ్ ఐజి అరోమా సింగ్ ఠాకూర్ సూచించారు. మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని హితవు పలికారు.దక్షిణ మధ్యరైల్వే విభాగం తిరుపతిలోని ఆర్‌పిఎఫ్ బ్యారక్‌లను శనివారం ఆమె సందర్శించారు. ఆర్‌పిఎఫ్ అధికారులు, సిబ్బందితో భద్రతా సమ్మేళనం నిర్వహించారు. అనంతనం ఆమె సిబ్బంది సమస్యలను తెలుసుకుని, రైల్వే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సమ్మేళనం సందర్భంగా ఆమెకు ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ - 2026 లభించిన సందర్భంగా ఆర్‌పిఎఫ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సిబ్బంది సేవాభావాన్ని ఆమె అభినందించారు.అనంతరం చైల్డ్‌లైన్ 1098, వన్ స్టాప్ సఖి సెంటర్, బచ్పన్ బచావో ఆందోళన్ ప్రతినిధులతో సమావేశమై, రన్ అవే ,మిస్సింగ్ పిల్లల రక్షణలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సిబ్బంది సంక్షేమం కోసం డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి సహకారంతో కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. డ్రై క్యాంటీన్‌తో పాటు డాగ్ స్క్వాడ్ పనితీరును ఆమె పరిశీలించి, వాయు ,ప్రిన్స్ సేవలను ప్రశంసించారు. నేర నియంత్రణ కు జాతీయ డిజిటల్ పోర్టల్స్ వినియోగాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ గుంతకల్ ఆకాష్ కుమార్ జైస్వాల్, రేణిగుంట రాజగోపాల రెడ్డి, తిరుపతి సందీప్ కుమార్, ఎస్ఐ రాంబాబు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపవాసం చేసే విధానం..

మహాశివరాత్రి రోజున చాలామంది భక్తులు నిర్జల ఉపవాసం, ఫలాహారం ఉపవాసం, లేదా ఒకపూట భోజనం విధానాల్లో వ్రతం చేస్తారు. శివరాత్రి రోజున పండ్లు తినడం అంటే ఉపవాస నియమాన్ని ఉల్లంఘించడం కాదు. ఇది: శరీరానికి తేలికైన ఆహారం ఇవ్వడం. మనస్సు ధ్యానంలో నిలుపుకోవడం, శివతత్త్వంపై ఆలోచన చేయడం. ఈ రోజున ముఖ్యంగా జాగరణ, జపం, ధ్యానం ముఖ్య మైనవి. సులభంగా జీర్ణమయ్యే పండ్లు తీసుకోవాలి:అరటి పండు, ఆపిల్ సపోటా దానిమ్మ, కొబ్బరి నీరు ఎక్కువగా తినకుండా, తక్కువ మోతాదులో తీసుకోవాలి. పాలు, మజ్జిగ, తేనె కలిపిన గోరువెచ్చని నీరు, పంచామృతం తీసుకోవచ్చు. శివరాత్రి మరుసటి రోజు .. మహాశివరాత్రి రోజున చాలామంది భక్తులు ఉపవాసం (వ్రతం) చేస్తారు. ఉపవాసాన్ని సరైన విధంగా ముగించడం (పారణ) కూడా అంతే ముఖ్యమైనది. శివరాత్రి రాత్రంతా జాగరణ చేసి, మరుసటి రోజు ఉదయం బ్రహ్మ ముహూర్తం తర్వాత లేదా చతుర్దశి తిథి ముగిసిన తరువాత, పంచాంగం ప్రకారం శుభ సమయాన్ని చూసి ఉపవాసం వదలాలి. ఉపవాసం తర్వాత ఒక్కసారిగా గట్టిగా తినకూడదు. మొదట: గోరువెచ్చని నీరు లేదా పాలుపండ్లు (బనానా, ఆపిల్ వంటి సులభంగా జీర్ణమయ్యేవి)తర్వాత అన్నం, సాధారణ సాత్వికాహారం ఉల్లిపాయ, వెల్లుల్లి లేని వంటకాలు తీసుకోవడం మంచిది.

పూర్తిగా నిరాహార దీక్ష చేస్తే, ఉపవాసం తర్వాత తేలికపాటి ఆహారం తీసుకోండి. మధుమేహం, బీపీ ఉన్నవారు వైద్యుల సలహాతో ఉపవాసం చేయాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే ఉపవాసం విరమించాలి. శివరాత్రి ఉపవాసం శరీర శుద్ధి మాత్రమే కాదు, మనస్సు, ఆత్మశుద్ధి కోసం కూడా.

భక్తి, నియమం, ధ్యానం ద్వారా శివుని అనుగ్రహం పొందడమే దీని ముఖ్య ఉద్దేశం.

## చిలకడ దుంప హాల్వా

**శివరాత్రి ఫలహారం కోసం చిలకడ దుంప(రత్నపురిగడ్డ)తో సులభమైన తీపి వంటకం**

చిలకడదుంపలను ఉడకబెట్టి, తొక్క తీసి, ముక్కలుగా చేసి, బెల్లంపాకం, యాలకుల పొడి, నెయ్యితో కలిపి చిలకడదుంప హల్వా లేదా బెల్లం అపానపలు చేసుకోవచ్చు. ఇవి శీఘ్ర శక్తిని ఇస్తాయి.

చిలకడదుంప స్వీట్/హల్వా

**తయారు చేసే విధానం**

కావలసిన పదార్థాలు

చిలకడదుంపలు-2; బెల్లం:1/2 కప్పు; నెయ్యి-2 టేబుల్ స్పూన్లు; యాలకుడి పొడి-కొద్దిగా.

తయారు చేసే విధానం

చిలకడదుంపలను బాగా కడిగి, ప్రెషర్ కుక్కర్‌లో మెత్తగా ఉడకబెట్టాలి. ఉడికిన దుంపల తొక్కతీసి, ముక్కలు చేసుకోవాలి లేదా మెత్తగా మ్యాష్ చేసుకోవాలి. పాన్‌లో నెయ్యివేసి, మెత్తగా చేసిన దుంపలను రెండు నిమిషాలు వేయించాలి. తురిమిన బెల్లం వేసి కరిగి దుంపలకు పట్టే వరకు మంటపై ఉడికించాలి. చివరగా యాలకుడి పొడి చల్లుకుంటే రుచికరమైన హాల్వా సిద్ధం.



# మహాశివరాత్రి మహత్యం

శివరాత్రినాడు అర్ధరాత్రి సమయంలో లింగరూపంలో ఆవిర్భవించిన శివుని దివ్య రూపం కోటి కాంతులతో ప్రజ్వప్రజ్వరిల్లు తుం ది. లింగోద్భవం సమయంలో శివారాధనకు అత్యంత ప్రాధాన్యతనివ్వడం జరిగింది. శుభకరమైన శివరాత్రి రోజున శివపార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన కోరిన కో రికలు నెరవేరతాయని భక్తులు నమ్ముతారు. ఈ రోజున పవిత్ర స్నానాలు, అభిషేకాలు, ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే ఆ పరమేశ్వరుని అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం. శివరాత్రి రోజున అనుక్షణం 'ఓం నమశ్శివాయ' అనే శివపంచాక్షరి మంత్రాన్ని పటిస్తూ, మనసును పవిత్రంగా ప్రశాంప్రశాంతంగా ఉంచుకోవాలి. 'ఓం నమశ్శివాయ' ఈ పంచాక్షరీ మంత్రం పరబ్రహ్మాబ్రహ్మామయం . ఈ మంత్ర మహిమ గురించి ఈశ్వరుడే స్వయంగా చెప్పాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ మంత్రం పలికినవారికి ఎంత ఫలం కలుగుతుందో, విన్న వారికి కూడా అంతే ఫలితం కలుగుతుందని, తెలిసీతెలియక చేసిన పాపాలు, దోషాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.





పార్వ తీదేవి స్వేదం నుండి వుద్భవించిన బిల్వ వృక్షాలు శివునికి ఎంతో ప్రీతికరమైనవి. అను గ్రహాగ్ర ప్రదాప్రదాత, మం గళ స్వరూపుడయిన పరమేశ్వరుడులో పురుషుడి శక్తి సగం, ఆయన సతీమణి పార్వతీదేవి స్త్రీ శక్తి సగం సమ్మేళతంగా ఉంటుంది. సమస్త చరాచర ప్రపంప్రపంచం శక్తిరూపంతోనే ఏర్పడింది కాబట్టి, శక్తి రూ పం లేకుండా శివుడు ఏమీ చేయలేడు. అందుకే స్త్రీ పురుషుడు కలిసి ఒకే రూపంగా ఏర్పడితేనే ఎద్దైనా సా ధ్య మవుతుందనే విషయాన్ని మనకు తెలియచేయడానికి శివుడు అర్ధనారీశ్వర రూపాన్ని ధరించాడు. ఒకరు ఎక్కు వ, మరొకరు తక్కువ కాదని స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని తెలియజెప్పాడు. ఈ పర్వదినాన పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణం జరిపించడం ఆచారం. శివార్చన, ఉపవాసం, జాగారం శివరాత్రినాడు చేయాల్సి న ముఖ్యమైన మూడు విధులు. భక్తి శ్రద్ధశ్రద్ధలతో నిర్మలమైన మనస్సుతో శివతత్వా న్ని అర్థం చేసుకొంటే మనిషిలో మా నవత్వం పరిమళిస్తుంది. ఈ శివరాత్రి పర్వ దినాన ప్రజప్రలందరికి పరమేశ్వరుడు అనుగ్రహంగ్ర హం లభించాలని కోరుకుందాం .

**- కాయల నాగేంద్ర**

### శివనామం

రామకోటి కోటిసార్లు శ్రీరామ అని రాస్తే ఎంతో పుణ్యమని, మోక్షం లభిస్తుందని విష్ణు భక్తులు, శివకేశవులను సమానంగా చూసేవారు నమ్ముతారు. శైవులు కైవల్యాన్ని పొందడానికి రామకోటికి బదులుగా శివకోటిని రాస్తారు. రామనామం తరిం పజేసేదని, కాశీలో మరణించే వారి చెవిలో శివుడు ఆ తారక మంత్రాన్ని వినిపిస్తాడని చెబుతూ ఉంటారు. ఆ రామనామానికి ఎటువంటి శక్తి ఉందో శివ నామానికి కూ డా అంత మహిమ ఉందంటారు. శివనామం అంటే ఒక్క "శివ అనే నామం ఒక్కటే కాదు. శివునికి చాలా నామా లున్నాయి. వాటిల్లో దేనిని ఉచ్చరించినా పాపాలు నశిస్తా యని చెబుతారు. సామాన్య పాపాలే కాదు మహాపాపాలు కూడా నశిస్తాయంటారు. శివనామ మహిమ అంత గొప్ప ది. నిశ్చలమైన మనస్సుతో దేవదేవుడైన పరమేశ్వరుడిని స్తుతిస్తూ, స్మరించే వారికి ఎలాంటి ఆపదలు రావని, తన భక్తుల రక్షణ ఆయనే చూసుకుం టాడని భక్తుల విశ్వాసం.

## జ్యోతిర్లింగాల్లో శ్రీశైలం విశిష్టత

తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాల్లో నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రం పరమపవిత్రంగా భావిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమల కొండల మధ్య ఉన్న ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ఇక్కడ శివుడు మల్లికార్జునుడిగా, పార్వతి దేవి భ్రమరాంబికగా పూజలందుకుంటారు, ఇది 12 జ్యోతిర్లింగాలలో ఒకటి, 18 శక్తిపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది, దక్షి ణ కాశీగా పిలువబడే ఈ క్షేత్రం, నదీ తీరంలో, పులి సంరక్షణ కేంద్రంలో ఉంది, ఇక్కడ శ్రీశైల డ్యామ్, పాతాళగంగ, అక్కమహాదేవి గుహలు వంటివి ప్రధాన ఆకర్షణలు, భక్తులకు ఇక్కడ స్పర్శ దర్శనం లభిస్తుంది. శ్రీరాముడు, ఆదిశంకరాచార్యులు సందర్శించిన క్షేత్రం, నరసింహ సరస్వతీ స్వామివారు ఇక్కడ అవతారాన్ని ముగించారు. నల్లమల కొండలలో, కృష్ణా నది ఒడ్డున పులుల సంరక్షణ కేంద్రం మధ్యలో ఉంది. కృష్ణా నదిపై నిర్మించిన పెద్ద డ్యామ్ శ్రీశైలం ప్రాజెక్ట్, పాతాళగంగ, అక్కమహాదేవి గుహలు, సాక్షి గణపతి వంటివి భక్తులకు కనువిందు కలిగిస్తాయి. ప్రస్తుతం శివరాత్రి ఉత్సవాలు జరుగుతుండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. కనుచూపుమేరలో ఎక్కడ చూసినా మల్లయ్య నామస్మరణమే ప్రజ్వరిల్లుతుంది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనం సాగి వస్తుంది. అష్టాదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సాంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్త్రంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా వాహన సేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు పుష్పాలతో ముస్తాబు చేసి ఆలయం వెలుపలకు తోడుకొని వచ్చి అంగరంగ వైభవంగా భక్త జన సందోహం నడుమ గ్రామోత్సవం జరపడం జరుగుతుంది.శ్రీ స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను కనువిందు చేసే విధంగా పుష్పాలతో ముస్తాబు చేస్తారు. మల్లన్న క్షేత్రం విద్యుత్ కాంతుల నడుము శోభాయమానంగా ఉంది. శ్రీశైల క్షేత్రంలో యాగశాల ప్రవేశం చేసి రాత్రి వేళలో బేరీ పూజ, బేరీ తండానం, సకల దేవతా ఆహ్వాన పూర్వక ధ్వజారోహణ ఆవిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలతో బ్రహ్మోత్సవాలు ముగియడం జరుగుతుంది. ఇలా కైలాసమైన శ్రీగిరి క్షేత్రం నడకదారి మార్గాలన్నీ భక్తుల కోలాహలంతో కనువిందు చేస్తాయి. ఈ నడక దారులు దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు వైద్య శిబిరాలు, ఉచిత మంచినీరు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తాయి. భక్తులు నట్టడివి మెట్ల మార్గాన మల్లన్నను స్మరించుకుంటూ కైలాస ద్వారం వద్దకు చేరుకుంటారు. భక్తాదులకు సకల సౌకర్యాలను ఏర్పాటు చేసి దర్శన భాగ్యం కల్పించడానికి దేవస్థానం అన్ని చర్యలు తీసుకుంది.



శివమాలలో వచ్చిన స్వాములు శివదీక్ష శిబిరాలకు చేరుకొని ఇరుముడిని సమర్పిస్తున్నారు. శివ స్వాములకు తగిన సమయంలో దర్శనం కల్పిస్తూ ఉండడం జరుగుతుంది. ఈ క్రమంలోనే మరికొందరు భక్తులు పాతాళ గంగకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులను తీర్చుకుంటారు. దర్శనం క్యూలైన్‌లన్నీ భక్త జనసంద్రముతో కీటకిటలాడు తాయి. భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా బస్సులు ఉంటాయి. ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలను దేవస్థానం నిర్వహిస్తుంది.

## అరవొద్దు.. అలగొద్దు..

పిల్లల మీద అజమాయిషీ చెల్లాయించాలనుకోవడం, తాము చెప్పింది చెప్పినట్లుగా చేయాలనుకోవడం కరెక్ట్ కాదు. ప్రస్తుతమున్న జీవనశైలిలో పిల్లలపై అరిచినా, కేకలు వేసినా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. ఇప్పటి తల్లిదండ్రులకు పిల్లల పెంపకం రేసులా మారింది. దీనికి కారణాలు చాలానే ఉన్నాయి. తమ పిల్లలు అందరికన్నా తెలివిగా ఉండాలని, సూపర్‌కిడ్‌గా ఎదగాలనే తాపత్రయంతో పేరెంటింగ్ పట్టాలు తప్పుతున్నది. ఈ క్రమంలో ప్రతి ఇంట్లోనూ అరిచే తల్లిదండ్రులు, అలిగే పిల్లలు కనిపిస్తున్నారు. ఈ తరహా పేరెంటింగ్ వల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణుల మాట. దీనికి పరిష్కారమే 'మైండ్‌ఫుల్ పేరెంటింగ్'. ఈ విధానం ఒత్తిడిని దూరం చేసి, ప్రశాంతతను, అనుబంధాన్ని పెంచుతుంది. ఉన్నది ఉన్నట్టుగానే స్వీకరించడం అలవాటు చేయడమే ఇందులోని కిటుకు.



పిల్లలతో మాట్లాడే టప్పుడు, ఆడుకునేటప్పుడు పూర్తిగా అక్కడే ఉండటం, అంటే వారితో సింక్ అయిపోవాలి. ప్రతి చిన్న విషయానికీ జడ్జ్ చేయకుండా, వారి భావాలను అర్థం చేసుకోవడమే మైండ్ ఫుల్ పేరెంటింగ్. దీంతో పిల్లలు చెప్ప కుండానే తల్లిదండ్రుల దారిలోకి వస్తారు. పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటారు.హోంవర్క్ విషయంలో కాని, తినడం విషయంలో కాని పడుకోవడం విషయంలో ఇలా ఏ విషయంలోనైనా పిల్లలను గట్టిగా అనడం తగ్గించుకోవాలి. చెప్పే పదతిలో చెబితేనే ఫలితం ఉంటుందని గ్రహించాలి.

### చెలి చిట్కా

జీలకర్ర, సోంపు, ధనియాలు సమపాళ్లలో కలిపి దోరగా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి. చిటికెడంత పొడిని భోజనం చేసిన తరువాత తీసుకుని నీళ్ల తాగితే గ్యాస్ సమస్య ఉండదు. ఉపవాసం ఉన్న వాళ్ల భోజనం చేసిన తరువాత ఈ విధంగా చేస్తే ఉబ్బరంగా అనిపించదు.

# 'ఏమో ఏమో ఇది' ఆకట్టుకుంటున్న గ్లింప్స్





రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ సినిమా టైటిల్, గ్లింప్స్ విడుదల దర్శకుడు డా. శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా కోసం చేతులు కలిపారు. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను ఆవిష్కరించారు."ఏమో ఏమో ఇది" అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లి-కొడుకుల మధ్య సరదా సంభాషణ తో ప్రారంభమవుతుంది. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. బ్లాక్‌బస్టర్ హిట్ యూనివర్స్‌తో గుర్తింపు పొందిన దర్శకుడు శైలేష్ కొలను, ఏమో ఏమో ఇది ద్వారా పూర్తిగా కొత్త జానర్‌లో అడుగుపెడుతున్నారు. అభయ్ పాత్రలో రోషన్ మేకా నటిస్తున్నారు. తొలి చిత్రం 'పెళ్లి సందడి' ద్వారా ఆకట్టుకున్న ఆయన, ఇటీవల 'ఛాంపియన్' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఈ 'ఏమో ఏమో ఇది' చిత్రంలో నేటిజెన్ తరం ప్రేమను ఆవిష్కరించే పక్కింటి అబ్బాయి తరహా ఆకర్షణీయమైన పాత్రలో రోషన్ కనిపించనున్నారు. అపూర్వ పాత్రలో ప్రీతి ముకుందన్ కనిపించనున్నారు. గ్లింప్స్‌లోనే ఆమె ఉత్సాహభరితమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అపూర్వ పాత్రలో సరికొత్తగా కనిపిస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తుండటం అదనపు ఆకర్షణ. అలాగే ఛాయాగ్రాహకుడు వంశీ పచ్చిపులుసు అందించిన అందమైన, హాయిగా కనిపించే విజువల్స్.. ఆహ్లాదకరమైన ప్రేమ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ సినిమా రూపొందు తోంది.

# 'హే భగవాన్' హృదయానికి హత్తుకుంటుంది

## -ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి



హేభగవాన్ ఎలాంటి సినిమా?ఖచ్చితంగా ఆయన కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గానిలుస్తుంది. ఈసినిమా ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. హేభగవాన్.. ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా.. స్టోరీ లెవల్ నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను. ప్రజెంటర్‌గా ఉన్నాను. ఈ సినిమా పాయింట్‌లో ఫన్ ఉంటుంది.

**ట్రైలర్, టీజర్‌లో బిజినెస్ అంటూ ఓ ఆసక్తికరమైన టాపిక్ పెట్టారు ఎందుకని?**

ఆసక్తి, బజ్ పెంచడానికి అలా పెట్టాం. అయితే ఆ బిజినెస్ ఏమిటనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు.

**హేభగవాన్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

సినిమాలో ఫాదర్‌పాత్రపేరు భగవాన్ అందుకే హేభగవాన్..టైటిల్‌పెట్టాం.

**సుహాస్‌కు ఈ సినిమా ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

కొంతకాలంనుంచి సుహాస్ ఎదురుచూస్తున్న కమర్షియల్ సక్సెస్ ఈసినిమాతో సాధించబోతున్నాడు. సత్యదేవ్‌తో,శ్రీవిష్ణుతో కూడా సినిమాలు ఉన్నాయి.

**మీరు సినిమాలను మంచి బజ్ తీసుకొచ్చి విడుదల చేస్తున్నారు? మీరు పట్టిందల్లా బంగారం అవుతుంది? ప్రొడ్యూసర్‌గా మీ స్ట్రాటజీ ఏమిటి?**

మోర్‌దెన్ ప్రాపర్‌గా క్రియేటివ్ స్ట్రాటజీస్ట్‌గా అనేది కరెక్ట్ పదం. అన్నీ దగ్గరుండి అన్నీ చూసుకుంటాను. దర్శకుడికి ఎక్కడైనా అనిపించిన దగ్గర సలహా ఇస్తాం. వాళ్లు ఒకే అంటేనే మార్పులు చేశాం. దర్శకుడు హ్యాపీ అయితే సినిమా బాగుంటుందనేది నా నమ్మకం. మొత్తం వాళ్ల అనుమతి మేరకే జరుగుతుంది.

**మీరు చెప్పిన మార్పులకు దర్శకులు ఎలా కన్విన్స్ అవుతున్నారు?**

క్రియేటివి ఫ్రీడమ్ దర్శకులకే. కన్విన్సింగ్‌గా చెప్పినట్లయితే వాళ్లు కూడా ఒప్పుకుంటారు. లేదా మాకు ముందు ఉన్న సక్సెస్‌లను కావొచ్చు. అయితే దర్శకుడికే పూర్తి ఫ్రీడమ్ ఇవ్వాలి. కంటెంట్‌లో బలం ఉంటేనే మనం కూడా ఏమైనా చేయగలం.

**ఇప్పుడు చిన్న సినిమాల నిర్మాణం బాగా తగ్గిందనుకోవచ్చా?**

లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్ తరువాత చిన్న సినిమాలు పెరిగాయి. ఇటీవల ఛాంబర్‌లో ఒక నెలలోనే 300 సినిమాల టైటిల్స్ రిజిస్టర్ అయ్యాయి. ఓటీటీ బిజినెస్‌లు కావడం లేదని ఓ క్లారిటీ వచ్చింది. అయితే కేవలం ఓటీటీ కోసం కూడా చేసే సినిమాలు పెరిగాయి.

**మీరు భవిష్యత్‌లో దర్శకత్వం చేస్తారా?**

దర్శకత్వంచేయను. నిర్మాతగా మంచి చిత్రాలు అందించాలనేది నా లక్ష్ యం.

**బన్నీ వాసు గారితో మీ అనుబంధం?**

బన్నీ వాసుగారు నాకు బ్రదర్‌లాంటి వాడు. ఆయనతో మొదట్నుంచీ కలిసి ట్రావెల్ అవుతున్నాం. ఆయన ఒకే చేసిన నేను ఒకే చేసినట్లే..

**శివాజీ సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని థియేటర్‌లో విడుదల చేస్తున్నారా?**

మార్చి 6న ఆ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించి డిస్ట్రిబ్యూటర్‌గా సినిమాను విడుదల చేస్తున్నాను.

# తెర



## 'విష్ణు విన్యాసం' నుంచి 'మొదలే మొదలే' సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు విష్ణు విన్యాసం అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ దేఖో విష్ణు విన్యాసంకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సెకండ్ సింగిల్ మొదలే మొదలే సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు రధన్ ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం లవ్ ఫీలింగ్‌ని అందంగా ప్రజెంట్ చేసింది. మధుశ్రీ, నరేశ్ అయ్యర్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. ఈ సాంగ్‌లో శ్రీవిష్ణు, నయన సారిక కెమిస్ట్రీ లవ్లీగా ఆకట్టుకుంది. వాలెంటైన్‌డేకి పర్ఫెక్ట్‌గా నిలిచే ఈ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్‌గా అలరిస్తోంది. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సతనయం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'అమరావతికి ఆహ్వానం' సక్సెస్ సెలబ్రేషన్స్

శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'అమరావతికి ఆహ్వానం' సినిమా ఫిబ్రవరి13న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ జీవీకే తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి గారి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు నిర్మించారు. 'అమరావతికి ఆహ్వానం'కు ప్రేక్షకుల నుంచి సూపర్ హిట్ టాక్ వస్తున్న నేపథ్యంలో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను



మూవీ టీమ్ కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంతోషంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరోయిన్ ఎస్తేర్ మాట్లాడుతూ మా అమరావతికి ఆహ్వానం సినిమా గురించి ఇన్ని రోజులు మేము చెబుతూ వచ్చాం. ఈరోజు మా సినిమా రిలీజైంది. ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా చూశాం. చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరోయిన్ ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాకు ప్రతి ఒక్కరూ తమ పూర్తి ఎఫర్ట్స్ పెట్టారు. సినిమాలో నేను చాలా బాగా కనిపించానంటూ ప్రశంసలు వస్తున్నాయి. డైరెక్టర్ జీవీకే మాట్లాడుతూ మా 'అమరావతికి ఆహ్వానం' సినిమాకు ప్రతి ఒక్కరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. మేము ఊహించినదాని కంటే బాగా రెస్పాన్స్ ఉంది. మా మూవీని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ తో మేమంతా పాజిటివ్ వైబ్‌లో ఉన్నాం. ఈ వైబ్ ఇలాగే కొనసాగాలి. అన్ని సెంటర్స్ నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.

## 'సోల్ ట్రిప్' టాక్ షో పెద్ద సక్సెస్ అవ్వాలి:

### -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీకాంత్

రిజ్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పి.యు.ఎన్.వర్మ సమర్పణలో గండభేరుండ ఆర్ట్స్ బ్యానర్ మీద విజయ్ దాట్ల తెరకెక్కించిన ట్రావెల్ అడ్వెంచరస్ టాక్ షో "సోల్ ట్రిప్థ్. త్వరలోనే ఈ టాక్ షో మొదటి సీజన్ స్ట్రీమింగ్ కాబోతోంది. జగపతి బాబు, శ్రీకాంత్, కమెడియన్ అలీ వంటి ఆర్టిస్టులని ప్రకృతితో మమేకం చేస్తూ విజయ్ దాట్ల ప్రత్యేకంగా ముచ్చట్లు పెట్టారు. ఈ ఇంటర్వ్యూలకు సంబంధించిన ఆరు ఎపిసోడ్స్‌ని ప్రస్తుతం ఫినిష్ చేశారు. ఈ క్రమంలో 'సోల్ ట్రిప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. నాకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టం. నాకు ఎప్పుడు టైం దొరికినా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి ట్రిప్‌కు వెళ్తుంటాను. వేరే ఊరికి వెళ్లి అక్కడి కల్చర్‌కు తగ్గట్టుగా బతకడం అనే ఈ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. శ్యామలా దేవీ మాట్లాడుతూ.. 'సోల్ ట్రిప్' నాకు ఎంతో సహజంగా అనిపించింది. నటుడు అలీ మాట్లాడుతూ.. 'సోల్ ట్రిప్' కోసం విజయ్ మీద నిర్మాతలు చాలా నమ్మకంతో ఉన్నారు. విజయ్ దాట్ల మాట్లాడుతూ.. "మనం ప్రకృతితో మమేకం అయినప్పుడు ఎంతో నేర్చుకుంటాం. సతీష్ వేగేశ్న మాట్లాడుతూ.. ప్రకృతిలో ఇంటర్వ్యూ చేయడం, ప్రకృతితో మమేకం అయ్యే ఇలాంటి కాన్సెప్ట్‌ను తీసుకు వచ్చిన విజయ్‌కి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. పి.యు.ఎన్.వర్మ మాట్లాడుతూ.. "సోల్ ట్రిప్థ్ అనే పేరులోనే ఓ వైబ్ ఉంది. పాటలు, ట్రైలర్ చూసిన తరువాత అందరూ ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు.



# కోట్లాది హృదయాల ధడక్! ధడక్!!

## సరిహద్దు వేడి పిచ్ పైకి.. భారత్-పాక్ క్రికెట్ సంగ్రామం




## సచిన్ శివతాండవం

*2003 వన్డే ప్రపంచకప్*
*సరిగ్గా శివరాత్రి రోజే*
*దాయాది పాకిస్థాన్‌తో మ్యాచ్*
*మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్*
*టీమిండియా ముందు 274 రన్స్ టార్గెట్*

టీమిండియాలోనూ, భారత్‌లోనూ ఒకటే టెన్షన్. కారణం అంతకుముందు నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ల్లో విఫలమైన టిమిండియా బ్యాటింగ్. మరో కారణం ఎదురుగా వకార్ యూనిస్, వసీం అక్రమ్, షోయబ్ అక్తర్, రజాక్‌లతో కూడిన భీకర పేస్ దళం.

వీరేంద్ర సెహ్వాగ్‌తో కలిసి క్రీజ్‌లోకి వచ్చిన మాస్టర్ బ్లాస్టర్ పిచ్‌పై శివతాండవం చేశాడు. రెండో ఓవర్ నుంచి పాక్ బౌలర్లకు చుక్కలు చూపాడు. అక్తర్ తొలిఓవర్లోనే థర్డ్ మ్యాన్ దిశగా భారీ సిక్స్‌తో ఆరంభించిన సచిన్ తాండవం అలా అలా కొనసాగింది. ఆఓవర్లో మరో రెండు బౌండరీలు మొత్తం 18 రన్స్ వచ్చాయి. బీరాలు పలికిన రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అక్తర్.. సచిన్ దెబ్బకు బీరుపోయాడు.

53 పరుగులకే సెహ్వాగ్, గంగూలీ వికెట్లను కోల్పోయినా సచిన్ తగ్గలేదు. శివుడే ఆవహించాడా అన్న తీరుగా పాక్ బౌలర్లపై తాండవ నృత్యం చేశాడు. 75 బంతుల్లోనే 12 ఫోర్లు, ఓసిక్స్‌తో 98రన్స్ సాధించాడు. బ్యాటింగ్ మాస్ట్రో ఇచ్చిన ధైర్యంతో ద్రావిడ్, యువరాజ్ కూడా ధాటిగా ఆడి మరో 5ఓవర్లు ఉండగానే దాయాదిపై విక్టరీ అందించారు.

***భారత్-పాక్ మ్యాచ్ అంటే ఇరు దేశాల్లోనూ ఓ ఉత్కంఠ***
***ఆపరేషన్ సింధూర్ తర్వాత ఓ రకమైన ఉద్విగ్న వాతావరణం***
***షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకోవడం కూడా మానేసిన భారత్-పాక్ ఆటగాళ్లు***
***సంబంధంలేని బంగ్లా వివాదంలో తలదూర్చి పాక్ మరింత ఆజ్యం***
***మొదట భారత్‌తో ఆడేది లేదని పాకిస్థాన్ మొండిపట్టు***
***ఐసీసీ ఒత్తిడితో వెనక్కి తగ్గడంతో మ్యాచ్ మరింత ఉత్కంఠ***

**కొలంబో:** ఎట్టకేలకు టోర్నీ ఆఫ్ ది మ్యాచ్‌కు రూట్ క్లియర్ అయింది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ జట్లు కొలంబో వేదికగా ఆదివారం మ్యాచ్ ఆడబోతున్నాయి. అసలు ఈ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అన్న ఎపిసోడ్‌తో మ్యాచ్‌కు మరింత హైప్ వచ్చింది. ఈ మ్యాచ్ కోసం భారత్, పాకిస్థాన్ దేశాల్లోని కోట్లాది మంది ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. తమ జట్టే గెలవాలని ఇరు దేశాల అభిమానులు బలంగా కోరుకుంటుండడంతో ఆటగాళ్లలోనూ ఒత్తిడి నెలకొంది. రెండేసి విజయాలతో ఉన్న భారత్, పాకిస్థాన్ జట్లు ఈ మ్యాచ్ కు రెడీ అయ్యాయి. 2003 శివరాత్రి నాటి ఫలితమే ఇపుడూ పునరావృతం కావాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.

ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సూర్యసేన మంచి ఊపులో ఉంది. అదే జోరును దాయాది జట్టుపై కూడా కొనసాగించాలని భావిస్తోంది. రెండు మ్యాచ్‌లు కూడా అమెరికా, నమీబియావంటి క్రికెట్ కూనలపై కావడంతో ఇపుడు టీమిండియా అసలుసిసలు పరీక్ష ఎదుర్కోబోతోంది.

**వచ్చేస్తున్న విధ్వంసకర ఓపెనర్**

నమీబియాతో మ్యాచ్‌కు దూరమైన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్.. హైవోల్టేజ్ మ్యాచ్‌కు అందుబాటులోకి రావడం టీమిండియా అభిమానులకు శుభవార్తే. భారత బ్యాటింగ్ మరింత బలోపేతం కానుంది. శాంమ్సన్‌ను పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇషాన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్‌లతో భారత్ బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. ఇటీవలికాలంలో ఈ ఆటగాళ్లందరూ చక్కగా రాణిస్తూ భారత్‌కు అద్భుతవిజయాలు అందిస్తున్నారు.

**ఫ్లయింగ్ స్టార్ట్ అదరాల్సిందే...**

తొలి బంతినుంచే ఎదురుదాడికి దిగే అభిషేక్ శర్మకు ఇషాన్ కిషన్ కూడా తోడై భారత్‌కు ఫ్లయింగ్ స్టార్ట్ అందిస్తున్నారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్.. న్యూజిలాండ్ సిరీస్ నుంచి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. నమీబియాపై కూడా మెరుపులు మెరిపించాడు. ఇద్దరూ పాకిస్థాన్‌పై జోరు చూపితే భారీ స్కోరు ఖాయం. తరువాత వచ్చే హైదరాబాదీ లయన్ తిలక్ వర్మ చక్కని స్కోర్లు సాధిస్తున్నాడు. ఇక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. చక్కని ఫామ్‌లోకి వచ్చాడు. అమెరికాపై భారత్ ఇన్నింగ్స్‌ను ఒంటిచేత్తే నిలబెట్టాడు. ఇక ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో మెరుపు మెరిపించగలవారే. నమీబియాపై లాగే పాక్‌పై విరుచుకుపడడానికి హార్దిక్ ఎదురుచూస్తున్నాడు. బ్యాటింగ్ మరింత పటిష్టంగా ఉండాలనుకుంటే రింకూ సింగ్‌ను తుది జట్టులో కొనసాగించే అవకాశం ఉంటుంది. అమెరికాపై మ్యాచ్‌లో లాగా నిర్లక్ష్యం చూపకుండా పాక్‌తో మ్యాచ్‌లో అప్రమత్తతతో ఆడితే భారత బ్యాటింగ్‌కు తిరుగుండదు.



**వికెట్ల వేటలో...**

భారత బౌలింగ్ డిపార్ట్‌మెంట్ కూడా పాకిస్థాన్‌ను కట్టడి చేసే స్థాయిలోనే ఉంది. అర్షదీప్ సింగ్ స్థానంలో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అమెరికా మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. పేస్ త్రయం యార్కర్ కింగ్ జస్‌ప్రీత్ బుమ్రా- సిరాజ్- హార్దిక్ పాండ్య కాంబినేషన్ చక్కగా వర్కవుట్ అవుతోంది. ఇక ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి తోడుగా అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లను హడలెత్తిసున్నారు. పాక్‌పై చక్కని ట్రాక్ రికార్డు ఉన్న కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కన పెడతారన్నది ఆసక్తిగా మారింది.

**దాయాదిని లైట్ తీసుకోలేం..**

సల్మాన్ అఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా భారత్‌పై మ్యాచ్ అంటే గెలవాలన్న కసితో పాక్ ఆటగాళ్లు ఆడాలనుకోవడమే ఆ జట్టు బలం. అయితే ఐసీసీ టోర్నీల్లో భారత్‌పై వారికి ఉన్న బ్యాడ్ రికార్డే మైనస్. పాకిస్థాన్ జట్టు ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో పటిష్టంగానే ఉంది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్... అమెరికాపై 73 పరుగులు సాధించి ఫామ్‌లోకి వచ్చాడు. మరో ఓపెనర్ సయిమ్ అయూబ్ చక్కని స్కోర్లు చేయడంలో విఫలమవుతున్నాడు. ఆ తర్వాత వచ్చే సల్మాన్ అఘా, బాబర్ ఆజమ్, నవాజ్, ఫహీమ్ అశ్రమ్ బ్యాటింగ్‌లో రాణిస్తే దాయదికి తిరుగుండదు. బౌలింగ్‌లో షహీన్ అఫ్రిది తురుపుముక్కగా ఉన్నాడు. భారత్‌పై అతనికి చక్కని రికార్డు ఉండడం కూడా కలిసి వచ్చే అంశం. విభిన్న బౌలర్ ఉస్మాన్ తారిక్‌పై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అబ్రార్ ఆహ్మద్, అయూబ్, షాదాబ్ ఖాన్... భారత్ బ్యాటింగ్‌ను ఎంతవరకు కట్టడి చేస్తారన్న అంశంపైనే పాక్ గెలుపు ఆధారపడి ఉంది.

**తొంగిచూస్తున్న వరుణుడు**

కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా జరగనున్న హైటెన్షన్ మ్యాచ్‌కు వరుణుడు కూడా తొంగి చూస్తున్నాడు. కొలంబోలో ఆదివారం వర్షం కురిసే అవకాశం 90 శాతం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఒకవేళ మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏంటి? ఇది గ్రూప్ స్టేజ్ మ్యాచ్ కావడంతో రిజర్వ్ డే ఉండదు. మరో రోజు మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉండదు. ఓవర్లు తగ్గించి అయినా ఆడించేందుకు అంపైర్లు ప్రయత్నిస్తారు. సాధ్యంకాకపోతే ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.

**జట్ల అంచనా : భారత జట్టు:** ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూసింగ్/సిరాజ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా

**పాకిస్థాన్ జట్టు:** షాహిబ్జాదా ఫర్హాన్, సయిమ్ అయూబ్, సల్మాన్ ఆఘా(కెప్టెన్), బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్/ఫకర్ జమాన్, మహ్మద్ నవాజ్, ఫహీం అశ్రఫ్, షాహీన్ అఫ్రిది, ఉస్మాన్ తారీక్, అబ్రార్ అహ్మద్




## సూపర్-8కి గట్టెక్కిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో ఇంగండ్ మళ్లీ పుంజుకుంది. వెస్టిండీస్ చేతిలో కంగుతిన్న బ్రూక్ సేన శనివారం జరిగిన ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై విజయంతో సూపర్ 8 రేసులోకి దూసుకొచ్చింది. హిట్టర్లతో నిండిన ఇంగ్లండ్‌ను స్కాట్లాండ్ బౌలర్లు బెంబేలెత్తించి సవాల్ విసిరారు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా టామ్ బ్యాంటన్(63 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. 19వ ఓవర్లో విల్ జాక్స్(16 నాటౌట్) 4, 6 బాదడంతో 5 వికెట్ల తేడాతో గెలిచింది. స్కాట్లాండ్ సైతం రెండుసార్లు ఛాంపియన్ ఇంగ్లండ్‌కు షాకిచ్చేలా కనిపించింది. కానీ, టామ్ బ్యాంటన్(63 నాటౌట్) ఒంటరి సైనికుడులా పోరాడి జట్టుకు ఓటమి తప్పించాడు. 153పరుగుల ఛేదనలో తొలి ఓవర్లోనే మెక్‌ముల్లెన్(123).. డేంజరస్ ఓపెనర్ ఫిల్ సాల్ట్(2)ను ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు. రెండో ఓవర్లో జోస్ బట్లర్(3) సైతం డగౌట్ చేరగా, బ్యాంటన్, జాకబ్ బెథెల్(32) మూడోవికెట్‌కు 66పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లండ్‌ను గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ ద్వయాన్ని డేవిడ్‌సన్ విడదీశాడు. బెథెల్ ఔటయ్యాక హ్యారీ బ్రూక్(4), సామ్ కరన్(28) సాయంతో బ్యాంటన్ పోరాడి స్కాట్లాండ్ ఆశలపై నీళ్లు చల్లాడు. 17 బంతుల్లో 15 పరుగులు అవసరమైన దశలో విల్ జాక్స్(16 నాటౌట్) ధనాధన్ ఓడించడం గ్లండ్ ఓటమిని తప్పించుకుంది. అంతకుముందు ఆదిల్ రషీద్(3/36) స్పిన్ ధాటికి స్కాట్లాండ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. మైఖేల్ జోన్స్(33), రిచీ బెరింగ్టన్(49)ల మెరుపులతో ఆ జట్టు152 పరుగులు చేయగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్(2/24), లియాం డాసన్(2/34)లు రెండేసి వికెట్లతో రాణించారు.

## నిత్య, స్నేహిత్ రికార్డు విజయాలు మానవ్-ఠక్కర్, మనుష్-దియా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కంటెండర్ చెన్నై 2026లో భారత్ ప్లేయర్లు సురవాజ్జుల స్నేహిత్, నిత్య మణి రికార్డు స్థాయిలో భారీ విజయాలు నమోదు చేసి పురుషుల, మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, మానవ్-ఠక్కర్, మనుష్ షా-దియా చితాలే ఓటమితో నిష్క్రమించారు. స్నేహిత్ మొదట 0-2 తేడాతో పోరాడి మ్యాచ్‌ను నిర్ణయాత్మక రౌండ్‌లోకి తీసుకున్నాడు. మూడవ మ్యాచ్ పాయింట్‌ను 52 నిమిషాల్లో 3-2 (9-11, 15-17, 11-4, 11-6, 18-16) తేడాతో గెలుచుకుని టాప్ సీడ్ ఓహ్ జున్‌సంగ్‌తో రౌండ్ ఆఫ్ 16 పోరుకు సిద్ధమయ్యాడు. ప్రపంచ 481వ ర్యాంకర్ నిత్యా, రెండో రౌండ్ పోరులో 14వ సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన జీని 3-2 (10-12, 12-10, 8-11, 11-7, 11-7) తేడాతో ఓడించింది. నాల్గవ సీడ్ చైనీస్ తైపీకి చెందిన చెంగ్ ఐచింగ్‌ను 3-1 (11-9, 11-5, 11-13, 11-5) తేడాతో ఐహికా ముఖర్జీని ఓడించింది. పురుషుల ప్రీక్వార్టర్స్‌కు 10వ సీడ్ జి. సత్యన్, 15వ సీడ్ మనుష్ షా కూడా చేరుకున్నారు. సత్యన్ కొరియా రిపబ్లిక్‌కు చెందిన లిమ్ జోంగ్‌హూన్‌ను 3-1 (11-7, 9-11, 11-9, 13-11) తేడాతో ఓడించగా, మనుష్ మరో కొరియాకు చెందిన పార్క్ గ్యుహ్యోన్‌ను 11-6, 11-7, 11-9 తేడాతో ఓడించాడు. ఇక పయాస్-సింగ్రెలా దాస్ 3-1 తేడాతో మనుష్-దియా చిటాలేలను ఓడించి మిక్స్‌డ్ డబుల్స్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

## ఒమన్‌పై ఐర్లాండ్ ఘనవిజయం

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్‌లో రెండు వరుస ఓటముల తర్వాత ఐర్లాండ్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఒమన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. కొలంబో వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా రాణించి 96 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేశారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్‌కు ఒమన్ బౌలర్లు ఏమాత్రం అడ్డుకట్ట వేయలేకపోయారు. ప్రారంభం నుంచే ఐర్లాండ్ బ్యాటర్లు ధాటిగా ఆడారు. కెప్టెన్ లోర్కాన్ టక్కర్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించాడు. టక్కర్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ (94) నాటౌట్‌గా భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అతనికి తోడు గెరెత్ డెలానీ (56) అద్భుత అర్థ శతకంతో అలరించగా, ఇన్నింగ్స్ చివరలో జార్జ్ డాక్రెల్ విధ్వంసం సృష్టించడంతో ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు చేసింది. ఐర్లాండ్ సాధించిన ఈ స్కోరు వారి టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక స్కోరుగా రికార్డులకు ఎక్కింది. ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ 3 వికెట్లు తీసినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. ఇక 236 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఒమన్‌కు ఆరంభం ఆశాజనకంగా ఉన్నా అది ఎక్కువ సేపు నిలవలేదు. ఓపెనర్ అమీర్ కలీమ్(50), హమ్మద్ మీర్జా(46) పోరాడినప్పటికీ మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేశారు. ఐర్లాండ్ పేసర్ జోషువా లిటిల్ 3 వికెట్లు పడగొట్టి ఒమన్ పతనాన్ని శాసించగా, మాథ్యూ హంఫ్రీస్, బారీ మెకార్తీ చెరో 2 వికెట్లతో రాణించారు.

## టాప్ 40 టెక్ సిఇఒలతో ప్రధాని మోడీ భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కృత్రిమమేధ ప్రభావసదస్సు 2026ను ప్రారంభించనున్న ప్రధానిమోడీ సదస్సులో పాల్గొంటున్న 40 మంది టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్‌లతో భేటీ కానున్నారు. ఈనెల 19వ తేదీ ఈ భేటీ ఉంటుందని అంచనా. మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఎఐ సదస్సుద్వారా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఉంది. మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్ సంస్థలు సమిష్టిగా ఇప్పటికే 67.5 బిలియన్ డాలర్లు ఎఐడేటా సెంటర్ మౌలికవనరులపై పెట్టుబడులు పెడతామని చెపుతున్నారు. మొత్తం 100కిపైగా టాప్ గ్లోబల్ టెక్‌సంస్థలు, 800 మందికిపైగా భాగస్వామ్య కంపెనీలు, ప్రభుత్వ అధికారులు విఐపిలు ఎందరో హాజరుకానున్నారు. వారంతా గతంలో ఇచ్చిన హామీలకు మించి పెట్టుబడుల హామీ ఇస్తారని చెపుతున్నారు. మేజర్‌గ్లోబల్‌కంపెనీలు నెట్‌ఫ్లిక్స్, జూమ్, అమెజాన్ వంటివికూడా ఈ చర్చల్లో పాల్గొంటాయి. కేవలం ఎన్వీడియా సంస్థ సిఇఒ హుంఆగ్‌జెనెసన్‌మాత్రం హాజరుకావడంలేదని ప్రకటించారు. అయితే ఉన్నతస్థాయి ప్రతినిధిని పంపిస్తారని చెపుతున్నారు. ప్రధానమంత్రి సిఇఒలమధ్య జరిగే కీలక చర్చల్లో పెట్టుబడులు, వాణిజ్యం, ఎఐ అమలుద్వారా భారీస్థాయిలో ఉపాధి సృష్టి వంటి వాటిపై ఉంటాయని కేంద్రం చెపుతోంది.




## ఎయిరిండియాకు డిజిసిఎ కోటి జరిమానా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఎయిర్‌వర్దీనెస్ అనుమతులు లేకుండా ఎయిరిండియా ఎయిర్‌బస్ విమానం ఎనిమిదిసార్లు పర్యటించడంతో డిజిసిఎ ఎయిర్‌ఇండియాపై ఒక కోటి రూపాయలు జరిమానా విధించింది. ఇలాంటి లోపాలు సంస్థపట్ల ప్రజల్లో నమ్మకం తగ్గిపోతుందని వెల్లడించింది. ఎయిర్‌బస్ ఎ320 ఎనిమిదిసార్లు ఇలాప్రయాణించి విభిన్నరంగాలకు సేవలందించింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌నగరాలకు గత ఏడాది నవంబరు 24,25 తేదీల్లో ఎలాంటి అనుమతులు క్లియరెన్సులు లేకుండాసేవలు అందించినట్లు డిజిసిఎ గుర్తించింది. ఎయిర్‌వర్దినెస్ రివ్యూ సర్టిఫికేట్ అనేది భద్రత, సెక్యూరిటీలపరంగా విమానాలు నడిపేందుకు ఇచ్చే క్లియరెన్సులుగా భావిస్తారు. అయితే ఎయిరిండియా మాత్రం వెంటనే స్పందించింది. డిజిసిఎ ఉత్తర్వులు అందాయి, 2025లో వెంటనే స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. గుర్తించిన సాంకేతిక లోపాలన్నీ పరిష్కరించామని, డిజిసిఎకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. ఈనెల ఐదవ తేదీతో వచ్చిన ఈ రహస్య జరిమానా ఉత్తర్వులు భారతీయ పౌరవిమానయాన అధికారులు, ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్‌లకు నివేదిక ఇస్తూ ఇలాంటి సంఘటనలవల్ల సంస్థభద్రతపై సందేహాలు పెరుగుతాయని అన్నారు. ఎయిర్‌లైన్స్ 30 రోజుల్లోపు రూ.1 కోటి చెల్లించాలని ఆజాయింట్ డైరెక్టర్ డిజిసిఎ మనీష్‌కుమార్ తెలిపారు.

## వారంలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.14,160 కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 14:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు భారత్‌మార్కెట్లలో ఈ వారాంతానికి రూ.14,159.82 కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఎన్ఎస్‌డిఎల్ డేటాను పరిశీలిస్తే ఒక్క మంగళశారంరోజునే 4069 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. సోమవారం కూడా 3094.88 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గురువారం కూడా 3113.09 కోట్లు రాగా శుక్రవారం, బుధశారాల్లో స్వల్పంగా ఉన్నాయి. 2408.18 కోట్లు, 1473.68 కోట్లుగా ఈ రెండురోజుల్లోని పెట్టుబడులు నిలిచాయి. ఈక్విటీ మార్కెట్లు ఈ పెట్టుబడులతో మరింత దూసుకుపోయాయి. ఎఫ్‌పిఐలు 11,545.81 కోట్లు ఈక్విటీల్లో ఐదురోజుల్లో పెట్టుబడులుపెట్టారు. ఇక డెట్‌మార్కెట్లుకూడా 2896.21కోట్లు పెట్టుబడులు అందుకున్నాయి. ఒక్క శుక్రవారం రోజే 1511.86కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు తేలింది. డెబ్ట్ జనరల్, డెట్ విఆర్ఆర్; డిట్ ఎఫ్ఎఆర్ సెగ్మెంట్లలో ఈ పెట్టుబడులున్నాయి. గురువారం30.58 కోట్లు రాగా బుధవారం 1133.86 కోట్లు, వచ్చాయి. మంగళవారం 435.70 కోట్లు, సోమవారం 448.91 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇక హైబ్రిడ్ స్కీంలలో మాత్రం 1146.75కోట్లు విత్‌డ్రాచేసుకున్నారు. ఒక్క వారం ప్రారంభంలోనే 1012.12కోట్లు విత్‌డ్రా అయ్యాయి అయితే మ్యూచ్వల్‌ఫండ్ స్కీంలలో మాత్రం 199.95 కోట్లు పెట్టుబడులు వచ్చాయి.





## ఇండామర్ టెక్నిక్ కంపెనీ కొనుగోలుచేసిన అదానీ

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఆదానిగ్రూప్ ఇప్పటికే తన ఏరోస్పేస్ కార్యకలాపాలకోసం వివిధ కంపెనీలను కొనుగోలుచేస్తోంది. ఇందామర్ టెక్నిక్స్ కంపెనీని కొనుగోలుచేసి ఎంఆర్ఒ విభాగం, ఎయిర్‌క్రాఫ్ట్ సేవలు అందించేందుకు సిద్ధం అవుతోంది. ఆదాని ఎంటర్‌ప్రైజెస్‌నుంచి అనుబంధంగా ఉన్నహారిజన్ ఏరోసొల్యూషన్స్ కంపెనీ 100శాతం ఐటిపిఎల్ వాటాలను షేర్ పర్చేజ్ ఒప్పందంతో కొనుగోలుచేసింది. వారాంతంలోనే స్టాక్ ఎక్చేంజిలకు కూడా తెలియజేసింది. ఐండామర్ టెక్నిక్స్ విలువలు రూ.330 కోట్లుగా ఉన్నాయి. ఈ డీల్‌ను గత ఏడాది ఆగస్టులోనే వెల్లడించారు. ఐటిపిఎల్‌కంపెనీ ప్రైవేటు ఎంఆర్ఒ కంపెనీల్లో లీడింగ్ సంస్థగా నిలుస్తోంది. అధునాతన 30 ఎకరాల వైశాల్యం ఉన్న మిహాన్‌సెజ్ నాగ్‌పూర్‌లో ప్రత్యేక ఫెసిలిటీని ఏర్పాటుచేసుకుంది. హారిజాన్ ఏరో ప్రైవేటురంగ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ నిర్వహణ సంస్థగా ఉంది. ఈ సంస్థ ఆదాని డిఫెన్స్, ప్రైమ్ ఏరో రెండింటా 50:50వాటాతో నడుస్తున్నది. ప్రజాయ్‌పటేల్ ఇండామర్ టెక్నిక్స్ డైరెక్టర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కంపెనీ కొనుగోలును డిజిసిఎ ఆమోదించింది. ఫెడరల్ ఏవియేషన్ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇతర గ్లోబల్ సివిల్ ఏరో రెగ్యులేటర్లు కూడా తమ సమ్మతి తెలిపాయి. నాగ్‌పూర్ కేంద్రంలో మొత్తం 15 ఎయిర్‌క్రాఫ్ట్ బేలు, పది హ్యాంగార్లమధ్యలోఏర్పాటయ్యాయి. ఆదానిగ్రూప్ ఇండియా ప్రైవేటు ఎయిర్‌ఫోర్టు ఆపరేటర్‌గా నిలిచింది. మొత్తం ఎనిమిది దేశీయ ఎయిర్‌పోర్టులు పర్యవేక్షిస్తోంది. ఇండియా ఎంఆర్ఒ పరిశ్రమ రానున్నరోజుల్లో మరింతగా వృద్ధిలోకి వస్తోంది. మౌలికవనరుల విస్తరణతో మరింతగా భారతీయులు ఎయిర్‌ట్రావెల్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు.



వాణిజ్యం

## స్పెయిన్ స్టార్టప్ ట్రెనెస్‌ను కొనుగోలుచేసిన ఇక్సిగో

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఆన్‌లైన్‌ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో స్పెయిన్‌లోని రెండో అతిపెద్ద ఆన్‌లైన్‌ట్రెన్ బుకింగ్‌యాప్ ట్రెనెస్‌ను కొనుగోలుచేసింది. ఈ సంస్థలో 60శాతం వాటాను ఆన్‌లైన్‌ట్రెవెల్ సొల్యూషన్స్ ఎస్ఎల్‌ను సుమారు రూ.125 కోట్ల వాటాలను దక్కించుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్చేంజికి తెలిపింది. అదనంగా ంపెనీ స్పానిష్ స్టార్టప్ స్క్వాష్‌ను కూడా 45శాతం వాటాలు కొనుగోలుచేసింది. ఈ సంస్థ టెక్నాలజి ఆధారిత పరిష్కారాల సేవలు అందిస్తోంది. ఈ స్టార్టప్‌లో 45శాతం వాటా ఐదు కోట్లుగా ఉంది. గత ఏడాది అక్టోబరులోనే ఇక్సిగో పదిశాతం వాటాల విక్రయంతో రూ.1296 కోట్లు ఆర్జించింది. ప్రొసస్ కంపెనీ కొనుగోలుచేసింది. ఈ కొనుగోలు సింగపూర్ అనుబంధ ఇక్సిగో సంస్థ ద్వారా జరిపింది. మొత్తం డీల్‌మార్చినెలాఖరుకే పూర్తి అవుతుందని వెల్లడించింది. ట్రెనెస్‌లో మిగిలిన వాటా కొనుగోలుకు కూడా ఇక్సిగో హక్కులు కలిగి ఉంది. 2013లో స్థాపించిన ట్రెనెస్ శరవేగంగా వృద్ధితో ఉన్న లాభదాయకత ఫౌండర్ సొంత ఆన్‌లైన్‌ట్రెన్‌టికెట్ ప్లాట్‌ఫామ్‌గా నిలిచింది. స్పెయిన్, దక్షిణ యూరోప్ ప్లాట్‌ఫామ్‌లలో భారీ స్థాయిలోకస్టమర్లను కలిగి ఉంది. అలాగే స్పానిష్, యూరోపియన్‌రైల్ ఆపరేటర్లతో పరస్పర ఒప్పందాలతో నడుస్తోంది. సుమారు 5.5 మిలియన్ యూరోలు అంటే 60 కోట్లు రాబడులు రూ.15 కోట్ల నికరలాభం ఆర్జించింది.

## ఆర్ఎంజడ్‌తో సిగ్నేచర్ గ్లోబల్ జాయింట్ వెంచర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** న్యూఢిల్లీ కేంద్రంగాపనిచేస్తున్న రియల్ ఎస్టేట్‌సంస్థ సిగ్నేచర్‌గ్లోబల్ బెంగళూరు ఆర్ఎంజడ్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకువచ్చింది. ఇందుకోసం 50శాతం జాయింట్‌వెంచర్ నడుపుతోంది. ఆర్ఎంజడ్‌తో కలిసి పనిచేయడంతోపాటు సిగ్నేచర్‌గ్లోబల్ రూ.1283 కోట్లు పెట్టుబడులకు కూడా ముందుకువచ్చిది. సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్‌ప్రదీప్ అగర్వాల్‌మాట్లాడుతూ ఆర్ఎంజడ్‌తో సంపూర్ణ భాగస్వామ్యంతో 55 లక్షల చదరపు అడుగుల వైశాల్యంలో మిశ్రమ వినియోగ వాణిజ్య ఆస్తులు రూపొందిస్తామని ప్రకటించింది. ఈ అప్రాజెక్టు ఒక్కటే రూ.7500 కోట్లు ప్రణాళికతో ఉంది. మొత్తం మూలధన విలువలు ప్రాజెక్టుపూర్తయేనాటికి సుమారు 14 నుంచి 16 వేలకోట్లవరకూ ఉంటుందని అంచనా. వీటితోపాటే సిగ్నేచర్ బ్రాండెడ్ నివాసిత యూనిట్లను వాణిజ్య కాంప్లెక్స్‌లకు చేరువలోనే నిర్మిస్తోంది. ఈలావాదేవీతోపాటు కంపెనీ గురుగ్రామ్ కామర్సిటీ, మిల్లీనియా రియాల్టర్స్ రెండూ కూడా ఎస్ఎస్‌పిఎ ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం కింద ఆర్ఎంజడ్ 50శాతం వాటాను జిసిఎల్‌లో కొనుగోలుచేస్తుంది. వాటాలకొనుగోళ్లు, లావాదేవీలతో సుమారు 1283 కోట్లమేర నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందంతో వచ్చే మొత్తాల ద్వారా సిగ్నేచర్‌గ్లోబల్ రుణభారం లేని కంపెనీగా మారుతుందని ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.